# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 15 Issue 9 సెప్టెంబర్ 2025

యథార్థముగా ప్రవర్తించువారికి ఆయన యే మేలును చేయక మానడు. కీర్తన *84:11*




## యథార్థతలో మరింతగా ఎదుగుదాం





# ప్రథమ పంక్తి

## నిష్కాపట్యం - విశ్వాసానికి నిజ పరీక్ష

ఒక ఆదివారం నాడు పాస్టర్ గారు తన సంఘంలో నిష్కాపట్యం గురించి ఎంతో శక్తివంతమైన వర్తమానాన్ని అందించారు. మరునాడు ఆయన ఒక బస్సులో ప్రయాణిస్తూ ఉండగా, ఆ బస్సు కండక్టరు ఆయనకు రావలసిన దానికంటే ఎక్కువ చిల్లర ఇచ్చి వెళ్లిపోయాడు. మొదట్లో ఆ పాస్టర్ గారు "దేవుడు నాకు ఈ వారం ఖర్చులో కొంత డబ్బులు అందించారు" అని అనుకున్నాడు. అయితే, పరిశుద్ధాత్మ దేవుడు అతనితో మాట్లాడడంతో అతను బస్సు దిగే సమయంలో ఆ విషయాన్ని కండక్టర్ వద్ద ప్రస్తావిస్తూ ఎక్కువగా వచ్చిన చిల్లరను అతనికి ఇచ్చేశాడు. అప్పుడు ఆ కండక్టర్ చిరునవ్వుతో, "నిన్న నేను మీ సంఘానికి వచ్చి మీ నిష్కాపట్య వర్తమానాన్ని విన్నాను. నేను మీ నిష్కాపట్యాన్ని పరీక్షించదలిచాను. మీరు ఆ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు" అని అన్నాడు.

ఈ కథ, ప్రపంచం మన జీవితాల్ని ఎంతో దగ్గరగా పరిశీలిస్తూ ఉంటుందనే విషయాన్ని జ్ఞాపకం చేస్తుంది. నిష్కాపట్యం– మాటలోను, క్రియల్లోనూ పారదర్శకత, నిజాయితీ గల జీవితాన్ని కలిగి ఉండాలి అనే 7వ నియమావళిని ఎఫ్ఎంపిబి కలిగి ఉంది. "యెహోవా కృపయు ఘనతయు అనుగ్రహించును; యథార్థముగా ప్రవర్తించువారికి ఆయన యే మేలును చేయక మానడు." (కీర్తన 84:11).

నిష్కాపట్యం, క్రైస్తవ జీవితానికి పునాదిదాయక సూత్రమని బైబిల్ ఎంతో స్పష్టంగా నొక్కి వక్కాణిస్తుంది. "గృహనిర్వాహకులలో ప్రతివాడును నమ్మకమైనవాడైయుండుట అవశ్యము." (1 కొరింథీ 4:2).

"ఎందుకనగా అధ్యక్షుడు దేవుని గృహనిర్వాహకునివలె నిందారహితుడై యుండవలెను. అతడు దుర్లాభము అపేక్షించువాడు కాకూడదు" (తీతుకు 1:7). కాబట్టి, క్రీస్తు అనుయాయులమైన మనం దేవుని ప్రజలకు మాత్రమేకాక పరలోక యజమానియైన యేసుకూ జవాబుదారులమైయున్నాం. మనం– మన సమయానికి, ధనానికి, పరిచర్యకు, కుటుంబానికి, మనకివ్వబడిన అవకాశాలకూ లెక్క అప్పచెప్ప తీరవలసి ఉంది. కాబట్టి మనం ప్రతీ విషయం– అంశంలోనూ, మరి ముఖ్యంగా ధన సంబంధిత వ్యవహారాలలో, నివేదికలు, ప్రణాళికలు, సంస్థాగత జమా ఖర్చుల విషయంలోనూ మరియు పరిచర్యా ఫలితాల విషయంలోనూ నిందారహితులుగా ఉండాలి. అలాగే, పరిచారకుని జీవితంలో ఒకటిని పదింతలు చేసి చెప్పే పరిచర్యా సంబంధిత– వ్యక్తిగత అతిశయోక్తులు, అవిధేయత లేక అవకతవకలకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానముండరాదు.

నిష్కాపట్యంతో జీవించే వారికి గొప్ప ఆశీర్వాదాలు ఉంటాయని లేఖనాలు వాగ్దానం చేస్తున్నాయి. వారు నిర్భయులై ఉంటారు (సామెతలు 10:9), వారు నడిపించబడతారు (సామెతలు 11:3), వారు రక్షింపబడతారు (సామెతలు 28:18).

"ఏలయనగా ప్రభువు దృష్టియందు మాత్రమే గాక మనుష్యుల దృష్టియందును యోగ్యమైన వాటిని గూర్చి శ్రద్ధగా ఆలోచించుకొనుచున్నాము" (2 కొరింథీ 8:21). కాబట్టి మనం చిన్న విషయాల్లో నమ్మకంగా ఉంటే, దేవుడు మనకు గొప్ప బాధ్యతలను అనుగ్రహిస్తారు. చిన్న విషయాల్లో మనం చూపే నిజాయితీ – మనకు భద్రతను కలిగిస్తుంది, నడిపింపు నిస్తుంది, రక్షణ – ఆశీర్వాదాలను అనుగ్రహిస్తుంది.

మరో విధంగా చెప్పాలంటే, కపటత్వం లేక ద్రోహం ఎంతో నష్టదాయకమని లేఖనాలు హెచ్చరిస్తున్నాయి (లూకా 16:11; సామె11:3, 12:22). కపటత్వం నాశనానికి దారితీస్తుంది, నమ్మకత్వాన్ని దెబ్బ తీస్తుంది, చివరికి దేవుని వద్ద నిరాకరణకు గురి చేస్తుంది.

నిష్కాపట్యంతో మనం జీవించినప్పుడు– ధైర్యం కలిగి ఉంటాం, గౌరవాన్ని పొందుతాం, నమ్మబడతాం, బాధ్యతలు పొందేందుకు అర్హులమవుతాం. మరి ముఖ్యంగా దేవుడు నుండి ఆశీర్వాదాలు పొందుతాం. భారతీయులందరినీ క్రీస్తు వద్దకు నడిపించే మిషన్‌లో కొనసాగుతున్న మనం, దైవ వాక్కు వెలుగులో మనల్ని మనం పరిశీలించుకుందాం. మన వ్యక్తిగత, బహిరంగ జీవితాల్లోనూ – సత్యం, సంపూర్ణ విశ్వాస్యత, పారదర్శకత కలిగిన జీవితాలను కలిగి ఉందాం.

– **మెర్సీ సెల్విన్,** సమాచార విభాగం.

నీకొరకు నేను కనిపెట్టుచున్నాను. యథార్థతయు నిర్దోషత్వమును నన్ను సంరక్షించును గాక. కీర్తన 25:21

నిష్కాపట్యం అంటే, మన వ్యక్తిగత జీవితం హఠాత్తుగా బహిరంగపరచబడినా, అందునుబట్టి సిగ్గు లేక ఇబ్బంది పడనవసరంలేని స్థితి. నిష్కాపట్యం అంటే, మన బహిరంగ జీవితం అంతరంగ పాప పశ్చాత్తాపానికి అనుగుణంగా ఉండడం.
- బిల్లీగ్రహం

మీ హృదయములయందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్ఠించుడి. అప్పుడు మీరు దేని విషయమై దుర్మార్గులని దూషింపబడుదురో దాని విషయమై క్రీస్తునందున్న మీ సత్‌ప్రవర్తన మీద అపనిందవేయువారు సిగ్గుపడుదురు.
1 పేతురు 3:16

నిష్కాపట్యం అంటే, మనం నమ్మదగిన మరియు ఆధారపడగలిగిన వ్యక్తిగా ఉంటూ, అనింద్యమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉండడం. - బిల్లీగ్రహం

నేనును దేవునియెడలను మనుష్యుల యెడలను ఎల్లప్పుడు నా మనస్సాక్షి నిర్దోషమైనదిగా ఉండునట్లు అభ్యాసము చేసికొనుచున్నాను. అ.కా. 24:16

## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



*''అతనికి పూర్వమున్న రాజులలో అతనివలె పూర్ణహృదయముతోను పూర్ణాత్మతోను పూర్ణబల ముతోను యెహోవావైపు తిరిగి మోషే నియమించిన ధర్మశాస్త్రముచొప్పున చేసినవాడు ఒకడును లేడు. అతని తరువాతనైనను అతనివంటివాడు ఒకడును లేడు." (2 రాజులు 23:25)*

క్రీస్తులో ప్రియులారా,

దేవుడు, చరిత్రలో కొంతమంది వ్యక్తులను, కొన్ని ఉద్యమాలను లేక ఒక తరాన్ని లేవనెత్తుతూ ఉంటారు. అది కేవలం ఉన్నదాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం మాత్రమేకాక, కోల్పోయిన దాన్ని సంస్కరించడానికి కూడా ఇలా చేస్తూ ఉంటారు. యోషీయా ది అట్టి గాథే. యోషీయా తీసుకువచ్చిన సంస్కరణలు, రాజకీయమైనవో లేక మతపరమైనవో కాదు, అవి లోతైన ఆధ్యాత్మికత, జాతీయత మరియు మిషన్‌కు సంబంధించినవి. అవి, దైవవాక్కుకైన కేంద్రీకృతానికీ, దేవుని ప్రత్యేకతకు, దైవ ఆరాధన, దేవుని నిబద్ధత, దేవుడి మిషన్ వైపుకు తక్షణమే వెనక్కు తీసుకువచ్చిన సంస్కరణలు.

యోషీయా 8 సంవత్సరాల వయస్సులోనే యూదాకు రాజుయ్యాడు, 16 సంవత్సరాల వయస్సులో దేవుణ్ణి వెతకడం ప్రారంభించాడు, 20 సంవత్సరాల వయస్సులోనే విగ్రహారాధనను ప్రక్షాళన చేయుటం ప్రారంభించాడు. 26 సంవత్సరాల వయస్సు వచ్చేటప్పటికి అతను ధర్మశాస్త్రాన్ని తిరిగి పొంది, దేశంలో సంస్కరణోద్యమానికి తెరతీశాడు. ఎక్కడైతే అతను ధర్మశాస్త్రాన్ని తిరిగి కనుగొన్నాడో, ఆ దేవుని ఇంటిలోనే దేవుని వాక్కు ఉపేక్షకు గురైంది. ఎంతో బాధాకరమైన ఈ విషయం, నేటి మన కాలమాన పరిస్థితులనూ ప్రతిబింబిస్తూ ఉంది.

నేటి కాలమాన పరిస్థితుల్లో మిషన్ ఎంతో తేలికగా, నిర్వాహక యాజమాన్యం అయిపోతూ ఉంది. విధేయతను వ్యూహాలు భర్తీ చేస్తున్నాయి. దైవ పిలుపుకు సంబంధించిన విధేయతలు, రోజువారీ వృత్తి సంబంధ విషయాలుగా మారిపోతున్నాయి. యోషీయా పొందిన పిలుపు, "మరింత చేయి" అనే పిలుపు కాదు, అది " నీ హృదయాన్ని దేవుని వద్దకు తిరిగి తీసుకురా" అనే పిలుపు.

**1. దిద్దుబాటు, మృదువైన హృదయంతో ప్రారంభ మవుతుంది.**

"ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చున దేమనగా- మెత్తని మనస్సు కలిగి యెహోవా సన్నిధిని దీనత్వము ధరించి, నా సన్నిధిని కన్నీళ్లు రాల్చితివి గనుక నీవు చేయు మనవిని నేను అంగీ కరించియున్నాను" (2 రాజులు 22:19).

ఎప్పుడైతే యోషీయా ధర్మశాస్త్రన్ని విన్నాడో, అప్పుడు అతను తన బట్టలు చింపుకున్నాడు. అతను గతంలో జరిగిన వాటిని గురించి అనుకూల ప్రతివాదననైనను లేక సమర్థనైనను చేయలేదు, అతను తన్నుతాను తగ్గించుకున్నాడు. నేడు జరుగుతున్న మిషన్ పరిచర్యలో మనందరికీ ఇటువంటి మెత్తని హృదయం కలిగిన నాయకులు, మిషనరీల అవసరత ఎంతో ఉంది. వారందరూ దేవుని సన్నిధిలో వణుకుతూ, పాపాన్ని బట్టి విలపిస్తూ, నశిస్తున్న ఆత్మలు- పరిస్థితులను బట్టి పగలిన హృదయం గలవారై ఉండాలి. సంస్కరణ లేక దిద్దుబాటు ఎప్పుడూ వ్యూహాలతో ప్రారంభం కాదు! అది గోనెపట్టా, బూడిదలతో ప్రారంభం అవుతుంది.

మనం మన మొట్టమొదటి జ్వాలా సహిత పిలుపును కోల్పోయామా? మనం కన్నీటిని వదిలి అంకెల వైపు పరిగెడుతున్నామా? పగిలిన హృదయంతో కాక ఖర్చుల నిధి తో కూర్చుంటున్నామా లేక మహిమలేని కూడికలు నిర్వహిస్తున్నామా? అని మనమందరం తరచి తరచి పరీక్షించుకోవాలి. దేవుడు, క్రియలకు కాక హృదయానికి స్పందిస్తారు అని యోషీయా మనకు జ్ఞాపకం చేస్తున్నాడు.

## 2. మరొకసారి వాక్యమే ఆధార కేంద్రమవ్వాలి

"అంతట ప్రధానయాజకుడైన హిల్కీయా యెహోవా మందిరమందు ధర్మశాస్త్ర గ్రంథము నాకు దొరికెనని చెప్పెను" (2 రాజులు 22:8)

ధర్మశాస్త్ర గ్రంథమైన దేవుని వాక్యం, దేవుని మందిరంలోనే పాతిబెట్టపడింది, ఎంత ఘోరం! దేవుని బిడ్డలు, దేవుని కొరకు భవనాలను నిర్మించారు- దేవుడు చెప్పిన సంప్రదాయాలను పాటిస్తున్నారు- ఆధ్యాత్మిక క్రియలు- కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. అయితే... అక్కడ దేవుని వాక్యమే లేదు!!

వాక్యంలో వేళ్ళనుకోని మిషన్ కాలానుగుణంగా ఎండిపోతుంది. యోషీయా చేసిన ఈ దిద్దుబాటు లేక సంస్కరణోద్యమం ఒక ప్రచార కార్యకలాపంలా ప్రారంభమవ్వలేదు. అది, ధర్మశాస్త్రాన్ని లేక వాక్యాన్ని తిరిగి కనుగొనడంతో ప్రారంభమైంది. మనం కూడా వాక్యం వైపుకు, ప్రార్థనాపూర్వక ధ్యానాల వైపుకు, విధేయతాపూర్వక క్రమశిక్షణ వైపుకు తిరిగి వెళ్ళాలి. కేవలం సిద్ధాంతాల వైపుకు మరలితే సరిపోదు! ఆ తిరిగి వెళ్ళటం కూడా ప్రాణదాయక రక్తం అవసరమైట్లుగా తిరిగి వెళ్ళాలి.

## 3. విగ్రహాల తీసివేతయనే నిర్వహణను చేయక, ప్రక్షాళన చేయాలి.

"అతడు చూచుచుండగా జనులు బయలుదేవతల బలిపీఠములను పడగొట్టి, పోత విగ్రహములను తుత్తునియలుగా కొట్టి చూర్ణము చేసి..." (2 దిన 34:4).

యోషీయా, విగ్రహారాధన కేవలం ఆపివేయించడం లేదు. అతను ఆ వ్యవస్థను నాశనం చేశాడు. అతను విగ్రహారాధనతో సర్దుకుపోక, వాటిని నిర్మూలించాడు. దిద్దుబాటు అంటే, మన వ్యక్తిగత జీవితం మరియు మన ఉద్యమాలలో పాపంతో రాజీపడటం కాదు, తీవ్రమైన చర్యలు తీసుకోవడం!

నేటి మన మిషన్‌లో ఎటువంటి విగ్రహాలు ఉన్నాయి?

- సఫలత అనే విగ్రహాన్ని, విశ్వాసంతో కాక సంఖ్యతో కొలుస్తున్నాం.
- గుర్తింపు అనే విగ్రహానికి, విధేయత కాక వేదిక ఆధారమవుతోంది.
- సౌఖ్యమనే (కంఫర్ట్) విగ్రహం, త్యాగాన్ని త్రోసి వేస్తోంది.

విగ్రహాలు కేవలం విగ్రహారాధన జరిగే ప్రదేశాల్లో మాత్రమేకాక మన కార్యాలయులలోకి మన బడ్జెట్లలోకి, మన ప్రార్థనాలేమి, స్వీయాభివృద్ధిలలోకి చొచ్చుకు వచ్చాయి.

## 4. యోషీయా చిన్న చిన్న సర్దుబాట్లకై కాక, తక్షణ – తీవ్ర పరిశుద్ధీకరణకై పిలుపునిచ్చాడు.

"రాజు ఒక స్తంభము దగ్గర నిలిచి యెహోవా మార్గముల యందు నడచి, ఆయన ఆజ్ఞలను కట్టడలను శాసనములను గైకొనెదమని యెహోవా సన్నిధిని నిబంధనచేయగా జనులందరు ఆ నిబంధనకు సమ్మతించిరి" (2 రాజులు 23:3).

యోషీయా తన ప్రజలందరినీ అనగా నాయకుల నుండి పామరుల వరకూ అందర్నీ ఒకచోటకు చేర్చి నిబంధనను నవీకరించాడు. అతను కేవలం విధివిధానాలను మాత్రమే మార్చుకోవాలి అనుకోలేదు, అతడు ప్రజలందరి హృదయాలను మార్చాలి అనుకున్నాడు. మిషన్ కూడా వ్యక్తిగత సమర్పణతో ప్రారంభమై సంస్థాగత పునర్నవీకరణ దిశగా నడవాలి.

మిషన్ ఉద్యమమైన మనం- పశ్చాత్తాపం చెందుటకు, విలపించుటకు, పునర్నిబద్ధీకరణకూ అందర్నీ సమకూర్చాలి. ప్రతీ కార్యక్రమం కేవలం ఒక కార్యక్రమంలా కాక అది ఆయన సన్నిధి అన్నట్లుగా సమకూర్చాలి. మిషన్ గురించి మాట్లాడటం కోసం మాత్రమేకాక, మిషన్‌ల యజమానిని కలవడానికి అన్నట్లు మన కార్యక్రమాలు ఉండాలి. కేవలం సువార్తను ప్రకటించడమే మన పిలుపు కాదు. దాని కొరకు అవిచ్ఛిన్న హృదయంతో జీవించడానికై పిలవబడ్డాం. నాయకత్వ ఉజ్జీవంతో మొదలైన ఈ మార్పు, తన దేశమంతటా ప్రవహించాలని యోషీయా మనకు తెలియజేస్తున్నాడు.

## ఈ తరానికి పిలుపు

ఈ గొప్ప దిద్దుబాటు లేక సంస్కరణలు సాధించిన యోషీయాకు అప్పుడు కేవలం 26 సంవత్సరాల వయస్సు మాత్రమే. వారసత్వ ఆచారాలు లేక లోతులేని ఆధ్యాత్మికతల వద్ద స్థిరపడే వారి కోసం కాక, పరిశుద్ధ అగ్ని, పరిశుద్ధ భయభక్తులతో తమ తరాన్ని వాక్యం, సిలువ వద్దకు, విస్తారంగా ఉన్న పంట వద్దకు నడిపించే యోషియా వంటి యవ్వనస్థులైన యువతీ యువకుల కోసం దేవుడు చూస్తున్నాడు.

సువార్త పరిచర్యలో భాగస్వామ్య ప్రియులారా! సమయం ఏమాత్రం లేదు, పిలుపు ఎంతో స్పష్టంగా ఉంది. మనం

మన దర్శనాన్ని నవీనీకరించుకోవాలి. ఎండిపోయిన బావులలోని పూడిక తీయాలి, మన నిబద్ధతా నిబంధనలను నవీనీకరించుకోవాలి. మిషన్ వివిధ రకాల ధోరణిల నుండి సత్యం వైపుకు ప్రవహించాలి మరియు వేగవంతమైన గతిలేని ఒరవడి కంటే, ఎప్పటికప్పుడు దేవున్ని సరికొత్తగా కలవడమే ముఖ్యమని గ్రహించాలి.

యోషీయా కాలంలో, దేవుని వాక్యం దేశమంతటినీ కదిలించి వేసినట్లు, మన మిషన్ ఉద్యమంలో వ్యూహరచన, అనుచరణలకంటే ఆత్మీయ నవీనీకరణ, దైవక వాక్కు - పిలుపులే మిషన్లను మరింత రాజేస్తాయని మనం తప్పక నమ్మాలి.

యోషీయా దిద్దుబాటు చర్యల పాఠాలు:

- దైవ భీతి లేని మిషన్, కేవలం క్రియాసహితం.
- దైవ వాక్యం లేని మిషన్ దిశారహితం.
- లోతైన హృదయ సమర్పణ లేని మిషన్ శక్తిహీనం.

ఈ సెప్టెంబర్ నెలలో, యోషీయా తన బట్టలు చింపుకొని తీసుకువచ్చిన పరిశుద్ధీకరణ, దైవ వాక్య పఠనం, విగ్రహ ప్రక్షాళన, బలిపీఠం వద్ద నిలబడిన సమయాలను-వ్యక్తిగతంగాను సామూహికంగానూ ఆచరిస్తూ:

"నేనునూ నా ఇంటి వారును - నేనునూ ఈ మిషన్ ఉద్యమవారునూ- ప్రభువైన యెహోవాను సేవిస్తాం" అని పలుకుదాం ( యెహోషువ 24:15 ఆధారంగా)

## దక్షిణ జోను: ధైర్య విశ్వాసాలతో కూడిక

నూతనీకరించబడిన ఈ ఆత్మ నాకు కోలార్ - చిత్తూరు ప్రాంతాలను దర్శించినప్పుడు ఇక్కడి మిషనరీలు ఐక్యతతో చేరినప్పుడు వాస్తవ రూపంలో కనపడింది. ఘన విజయాలు సాధించడానికి వారు అనుభవించిన శ్రమల ను విన్నప్పుడు మాకు ఎంతో ప్రోత్సాహం కలిగింది మరి యు అక్కడి సవాళ్లూ మాకు తెలిసాయి. కఠినమైన నేల యైన ఈ కోలార్, గట్టి విగ్రహారాధనతో నిండిన ఈ నేలలో యోషీయా తీసుకొచ్చిన మార్పులను తీసుకురావడానికి వీరు ప్రయత్నించారు. ఉజ్జీవం తరచుగా, ప్రయత్నాలను విరమించని శేషించిన వారి నుండే వస్తుందని నాకు మరొకసారి గుర్తుకు వచ్చింది.

2025 జులై 27వ తారీఖున, రాణీపేటలోని ఇమ్మానుయేలు బిహెచ్ఇఎల్ చర్చి నందు నిర్వహించబడిన మిషనరీ ప్రతిష్టాపనా కూడిక ప్రత్యేక ఆకర్షణగా గా నిలిచింది. ఈ ప్రతిష్టాపన కూడికలో 17 మంది మిషనరీలను రెవ బిన్నీ మైఖేల్ గారు సీఎస్ఐ పాస్టర్ల సమక్షంలో దైవ మహిమార్థం ప్రతిష్టించారు. విస్తారమైన కోతను దేవునికై సమకూర్చడానికి ప్రతిష్టించబడిన ఈ దైవ సేవకులను బట్టి సంఘమంతా పొంగిపొర్లి సంతోషించింది, ప్రార్థించింది, మిషన్ ఉత్సాహం పొర్లి పారింది. దేశమంతటిని దైవ నిబద్ధతతో నవీకరించినట్లు (2 రాజులు 23:3), ఈ కూడిక కూడా పునర్నవీకరణా సంఘటనగా నిలిచిపోయింది.

## స్పార్క్ 2025: ఉద్యోగ, అధికారుల మధ్య జ్వాలను రగిలిస్తున్నాం.

చెన్నైలోని ఐస్కా నందు క్రైస్తవ ఐటి ఉద్యోగుల నిమిత్తం నిర్వహించబడిన స్పార్క్ 2025, మరొక గమనార్హమైన కూడిక. దేవుని గొప్ప ఆజ్ఞ నెరవేర్పులో తమ వృత్తి -అనుభవాలు ఏవిధంగా వినియోగించగలమో అనే ఉద్దేశ్య మనోభావాలతో వీరందరూ ఈ కూడికలో పాల్గొన్నారు. యోషీయా ఏవిధంగానైతే మందిరాన్ని, తన రాజప్రసాదాల ను పరిశుద్ధీకరిస్తూ సరిదిద్దాడో, ఈ ఉద్యోగులు - అధికారులు కూడా, ఆయా కార్యాలయాలను తమ వృత్తి ప్రదేశాలను సరిదిద్దుతూ వాటిని దేవునికి సాక్ష్యార్థంగా నిలుపుతున్నారు.

## ఈశాన్య జోను: సంతాలుల కై దర్శనంతో

ఈశాన్య జోనులో, మన ప్రయాణం దేవుని విలక్షణమైన ఉనికితో కొనసాగుతూ ఉంది. స్నేహాలయ హెల్త్ సెంటర్ ప్రాంగణంలో సిబ్బంది వసతి గృహాలను దైవ మహిమార్థం ప్రతిష్టించడానికి సాక్షిగా నిలబడటం ఎంతో మధురమైన, ముఖ్యమైన సంఘటనగా నిలిచిపోయింది. ఇది ఒక భవంతి మాత్రమే కాదు, ఆయన కొరకు రేయిబవళ్ళు కష్టించి పని చేసే వారికి దేవుని సమృద్ధి, ఆయన అనుగ్రహించే ఆశ్రయం. దీని ద్వారా క్రీస్తు నామం పట్ల నిరీక్షణ, రోగులకు స్వస్థతలు అనుగ్రహించబడతాయని ఆశిస్తున్నాను.

"సువార్త ప్రకటించుచు సమాధానము చాటించుచు సువర్తమానము ప్రకటించుచు రక్షణ సమాచారము ప్రచురించువాని పాదములు ఎంతో సుందరములై యున్నవి" (యెషయా 52:7)- ఇక్కడ స్వస్థతను అందించే హస్తాలు అని కూడా తీసుకోవచ్చునేమో.

తీవ్రమైన వైద్య కొరత, శారీరక మానసిక దౌర్బల్యాలు అత్యధికంగా ఉండే ఈ ప్రాంతంలో స్నేహాలయ హెల్త్ సెంటర్ కృపాదీపికగా నిలబడుతూ ఉంది. ఇక్కడి

సిబ్బందికి క్వార్టర్స్ ను దైవ మహిమార్థం ప్రతిష్టించటం, మిషన్ నిర్వహణీయతకు పాలిభాగస్వామ్యంగా నిల ఎస్తుంది. అంతమాత్రమే కాదు ఇది మిషన్ పరిచర్య అంటే నశించిపోతున్న ఆత్మలకు పరిచర్య మాత్రమే కాదు, మన సౌఖ్యాలను విడుస్తూ, అక్కడి ప్రజల సాధకబాధకాలలో పాలుపంపులు పొందాలనే విషయాన్ని జ్ఞాపకం చేస్తుంది. ఇక్కడ మిషనరీలతో నేను వెచ్చించిన సమయం, వారి ప్రార్థనల్లో, వారి ప్రణాళికలో పాల్గొన్న సమయం, ఇంకా ఒక కోటి మంది సంతాళ్లను దేవుని కోసం గెలవాలనే విషయాన్ని తెలియజేసింది, మనస్సును కలచివేసింది. యోషీయా తీసుకొచ్చిన దిద్దుబాటు యూదయా అంతటినీ స్పృశించినట్లు, ఇక్కడి పరిచర్య చేస్తున్న వారి నిబద్ధత, సువార్త ఈ ప్రాంత వాసులందర్నీ చేరుకుంటుందని విశ్వసిస్తున్నాను. దేవుని మిషన్ లోతైనదిగాను వెడల్పైనదిగానూ ఉండాలని, తద్వారా మరిచిపోయిన, మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న వారి హృదయాలు, జీవితాలు సైతం స్పృశించబడాలి.

### తూర్పు జోను: భవిష్యత్తు కొరకు నాటడం, నిర్మించడం

తూర్పు జోన్ ప్రాంతంలో క్రొత్త బద్ది ఆర్‌సిపిఎస్ ను దైవమహిమార్థం ప్రతిష్టించడమే కాకుండా దాన్ని సెయింట్ థామస్ స్కూల్ ట్రస్ట్ పై సబ్ రిజిస్ట్రార్ వద్ద చేయించి అధికారికంగా ఆదీకృతం చేశాం. ఇవి ప్రవచనాత్మకమైన కార్యాలు మాత్రమేకాక, చట్టభరితమైన మైలురాయిగానూ నిలుస్తున్నాయి. తద్వారా ఇవి సుదీర్ఘ కాలంగా తరతరాలకు వనరులుగా నిలవబోతున్నాయి. ఈ ప్రాంతంలోని మిషనరీలతో సమయం గడిపినప్పుడు, వారి రోజువారి దినసరి కార్యక్రమాలలో తెగువను - సృజనాత్మకతను జోడిస్తూ జీవిస్తున్న వాళ్ల జీవితాలు సాక్షిభూతంగా నా గమనానికి వచ్చాయి.

### ప్రార్థనలో నిలబడిన దేశం: ఉపవశించాం, కన్నీరు కార్చాం, ఖాళీలో నిల్చున్నాం.

మన దేశంలోని వివిధ ప్రాంతాల్లో, జాతీయ మిషన్ల కొరకైన జాతీయ ఉపవాన ప్రార్థనా కూడికలు నిర్వహించబడ్డాయి. మరి ముఖ్యంగా తమిళనాడు-పాండి మొబిలైజేషన్ ప్రార్థనా బృందం వారు తిరుపత్తూరులో నిర్వహించిన కూడిక, పునర్ జీవనోద్యమానికి నాంది పలికినట్లయ్యింది. ఇక్కడ కూడుకున్న నాయకులందరూ ఎంతో నిరీక్షణ, ఆపేక్షలతో ప్రార్థించారు. ఈ కూడికకూ స్పందన అత్యద్భుతమైనది మరియు దీన్ని ప్రతీ సంవత్సరం నిర్వహించాలనే అభ్యర్థనల వెల్లువ వచ్చింది. నాటివలె దైవ వాక్య పఠనం, ఉపవసించడం, వేడుకోడం, పురంకితానికి నడిపించింది (2 దిన 34:27-31)

### ఆంధ్రప్రదేశ్: నూతనీకరణ సమావేశం

2025 ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంతీయ మిషన్ కాన్ఫరెన్స్, ఆగస్టు 15, 16 తారీకులలో సిఎస్ఐ వెల్లూరు డయాసిస్ కు చెందిన చిత్తూరు- బెట్టి మెమోరియల్ చర్చి నందు నిర్వహించబడింది. ఇక్కడ, రెవ శామ్యూల్ ఆర్థర్ గారి ద్వారా 6 గురు మిషనరీలను దైవ పరిచర్యకై సమర్పించడం, శిఖరమాన ప్రదేశంలో దేవుణ్ని కల ఎసుకున్న మరొక నియామక సమయంగా తోచింది. ఈ కూడికలో- దర్శనం, సహవాసం సమయాలు నూతనీకరించబడ్డాయి. సువార్త చేరని ప్రాంతాల కోసం వేడుకోలు, ప్రార్థనలు నిర్వహించబడ్డాయి. దైవ ఉద్దేశాల నెరవేర్పుకై దేశమంతటా ప్రతిధ్వనించిన యోషియా కోరిక ఇక్కడ కూడా కనబడింది.

ఈ కార్యక్రమాలన్నిటిలో ఒక్క శీర్షిక విలక్షణంగా నిలబడుతుంది: అదే దేవుడు పునర్నవీకరణకై ఇస్తున్న పిలుపు. కేవలం మిషన్ సువార్తనే చేయక, వాక్యంతో రూపొందించబడే వ్యక్తులుగా ఆత్మతో నింపబడుతూ, దైవ నిబంధనకు నిబద్ధులై ఉందాం.

యోషీయా, కేవలం భవనాలను బాగు చేయలేదు, ఆయన దేవుని కొరకు హృదయాలను బాగు చేశాడు. ప్రస్తుతం అత్యవసరమైన విషయం ఇదే. ఈ సెప్టెంబర్ నెల, మరొక నెల వలే కాక, విగ్రహాలను ధ్వంసం చేసేదిగా, వాక్యాన్ని సరికొత్తగా కనుగొనేదిగా, మన వాగ్దానాలను నవీకరించుకునేలా మిషన్ ను సరికొత్త రీతిలో చూసేదిగా ఉండాలని ప్రార్థిస్తున్నాను.


మనం ఇలా ప్రార్థిద్దామా:

*"యెహోవా, మా పూర్వస్థితి మరల మాకు కలుగజేయుము"*
*(విలాప 5:21)*

ప్రభువు పరిచర్యలో



**రెవ. విజయ్ ప్రసన్న ఐజక్**



## వాగ్దాన దేశాన్ని స్వతంత్రించుకున్న నిష్కాపట్యం

# కాలేబు

## నిష్కాపట్యత గూర్చి ధ్యానం

**"నా సేవకుడైన కాలేబు మంచిమనస్సు కలిగి పూర్ణ మనస్సుతో (నిష్కాపట్యంతో) నన్ను అనుసరించిన హేతువుచేత అతడు పోయిన దేశములో అతని ప్రవేశపెట్టెదను" (సంఖ్యా 14:24)**

ఐగుప్తులో నుండి మోషే నడిపిస్తున్న 20 లక్షల మంది ఇశ్రాయేలీయుల మనస్సు కంటే వేరైనా ఆత్మను తన సేవకుడైన కాలేబు కలిగి ఉన్నాడని దేవుడు సాక్ష్యమిస్తున్నారు. కాలేబు నిష్కాపట్యాన్ని మనం- సంఖ్యా 14:24; యెహోషువ 14:8-15; న్యాయాధిపతులు 1: 14-15; 1 దిన 4: 5 వచనాల్లో చూడగలం.

### వాగ్దాన దేశాన్ని స్వతంత్రించుకున్న కాలేబు నిష్కాపట్యం.

### 1 అధిక సంఖ్యాకులను అనుసరించ లేదు (సంఖ్యా 13:26-33):

కాలేబు ఎన్నడూ అధిక సంఖ్యాకుల అభిప్రాయాలు, ప్రవర్తనా తీరులలో కొట్టుకొనిపోలేదు. ఆత్మీయ జీవితం జీవించే విశ్వాసులు - 1) నేను (అహం), నాకు అనే స్వార్థం 2) లైంగిక అంశాలలో 3) సత్యాన్ని కాక అధిక సంఖ్యాకులను అనుసరించడం అనే 3 అంశాలలో తప్పక చురుకుగా ప్రవర్తించాలని రెవ డా. సామ్ కమలేశన్ గారు చెప్తుండేవారు. తనతో పాటు వేగు చూచిన వారి మాటలు విని, భయంతో దేవుడు వాగ్దానం చేసిన వాగ్దాన భూమికి వెళ్లడానికి 20 లక్షల మంది తటపటాయిస్తూ ఉన్నప్పటికీ కాలేబు ఆ అధిక సంఖ్యకుల ప్రవాహంలో కొట్టుకొని పోలేదు. దేవుడు, సమూహమంతా కాకపోయినా, ఒక్క వ్యక్తియైనా నిష్కాపట్యంతో తనను అనుసరిస్తూ తాను వాగ్దానం చేసిన వాగ్దాన భూమిని స్వతంత్రించుకోవాలని కోరుకుంటున్నారు.

### 2 సణుగు కొనక (సంఖ్యా 14:2, నిర్గమ 15,16,17):

ఇశ్రాయేలీయులు దేవునిపై, మోషేపై పదిసార్లు సణుగుకున్నారు. అలాగే వారు, వాగ్దాన దేశం గురించి యెహోషువ కాలేబులు అందించిన నివేదికకు కూడా వ్యతిరేకంగా సణుగుకున్నారు. వారు దేవుడు పరలోకం నుండి పంపించిన దేవదూతలు ఆహారమైన మన్నా పట్ల కూడా సణిగారు. "కాగా ప్రజలు దేవునికిని మోషేకును విరోధముగా మాటలాడి, ఈ అరణ్యములో చచ్చుటకు ఐగుప్తులో నుండి మీరు మమ్ము నెందుకు రప్పించితిరి? ఇక్కడ ఆహారము లేదు, నీళ్లు లేవు, చవిసారములు లేని యీ అన్నము మాకు అసహ్యమైనదనిరి" (సంఖ్యా 21:5). మోషేకు వ్యతిరేకంగా సణుగుకుంటున్న ఈ ప్రజలకు పరలోక మన్నా కూడా విలువ లేనిదిగా కనిపించింది. వీరి సణుగుళ్ళవల్లనే అనేకమంది అరణ్యంలో చనిపోయారు. "మీరు సణుగకుడి, వారిలో కొందరు సణిగి సంహారకునిచేత నశించిరి" (1 కొరింథీ 10:10). కాలేబైతే సణగ లేదు, పైగా నిష్కపట హృదయం, విశ్వాసంతో ప్రభువుని అనుసరించాడు.

### 3 విశ్వాసభరిత హృదయం (సంఖ్యా 14:24):

ఇతరులతో పోల్చినప్పుడు కాలేబుకు భిన్నమైన ఆత్మ ఉంది. అంటే, విశ్వాసభరిత ఆత్మ ఉందని దేవుడు సాక్ష్యమిస్తున్నారు. మనలో కూడా అదే విశ్వాసమైన

ఆత్మ ఉన్నది కాబట్టి 2 కొరింథీ 4:13లో వ్రాయబడిన "విశ్వసించితిని గనుక మాటలాడితిని అని వ్రాయబడిన ప్రకారము", మనం కూడా విశ్వాసముంచి మాట్లాడాలి. కాలేబుకు, అపోస్తలుడైన పౌలుకూ ఇటువంటి విశ్వాసభరిత ఆత్మ ఉన్నట్లు మనం గమనించగలం. సుమారు 20 లక్షల మంది వాగ్దాన దేశం గూర్చిన దేవుని మాటని, ఆయన వాగ్దానాన్ని నమ్మలేదు. దేవుని మాటపై, వాగ్దానంపై విశ్వాసభరిత ఆత్మతో నమ్మికయుంచిన వారే వాగ్దాన దేశాన్ని స్వతంత్రించుకోగలిగారు.

అయితే, "నీవు మొఱ్ఱపెట్టునప్పుడు నీ విగ్రహముల గుంపు నిన్ను తప్పించునేమో గాలి వాటినన్నిటిని ఎగరగొట్టును గదా? ఒకడు ఊపిరి విడిచినమాత్రమున అవియన్నియు కొట్టుకొనిపోవును. నన్ను నమ్ముకొనువారు దేశమును స్వతంత్రించుకొందురు. నా పరిశుద్ధ పర్వతమును స్వాధీనపరచుకొందురు" (యెషయా 57:13) అనే వాగ్దానం మనకుందని మనం జ్ఞాపకముంచుకోవాలి.

ప్రతి జాతీ, సమాజం విగ్రహాలతో నిండి ఉన్న నేటి తరుణంలో, దేవుడు తన వాగ్దానం ప్రకారం వాటిని తీసివేసి ఈ దేశాన్ని మనం స్వతంత్రించుకోగలుగునట్లు చేయగలరు. "ఆ దినమున యెహోవా మాత్రమే ఘనత వహించును. విగ్రహములు బొత్తిగా నశించిపోవును" (యెషయా 2:17-18). కాబట్టి వాగ్దాన దేశాన్ని స్వతంత్రించుకున్న కాలేబుకు ఉన్నటువంటి విశ్వాసభరిత ఆత్మ, నిష్కపట హృదయమును మనం కూడా కలిగి ఉందాం.

## 4 సంపూర్ణ హృదయంతో (సంఖ్యా 14:24):

కాలేబు సంపూర్ణ హృదయంతో దేవుని అనుసరించాడు. అతను యెహోషువా కంటే పెద్దవాడైనప్పటికీ తనకంటే చిన్నవాడైన యెహోషువాకు నాయకత్వాన్ని అప్పగించినప్పుడు అతను తన స్థానం కోసం కాక, సంపూర్ణ హృదయంతో దేవుణ్ణి అనుసరించడానికి ఇష్టపడ్డాడు. అతడు పదోన్నతిని, లాభాన్ని, ప్రపంచ గుర్తింపును కాంక్షించలేదు. అతను ఈ లోక ఆశీర్వాదాలను కాక, దేవుని వాగ్దానాలను నమ్మి, నిష్కపటంగా క్రీస్తుని అనుసరిస్తూ ఆయన వాక్యాన్ని అనుసరించాడు. పైగా అతను పేరు, ఖ్యాతి, ప్రఖ్యాతలు కేవలం క్రీనీడలు మాత్రమేనని, గుణలక్షణాలు లేక వ్యక్తిత్వమే శాశ్వతమని నమ్మాడు. కాలేబు, ప్రపంచ గుర్తింపు కోసం కాక, దేవుని గుర్తింపు కోసం ప్రాకులాడాడు. దేవుని రాజ్యంలో- ఆస్తిపాస్తులు, అధికారాలు, సంకుచితాలకు స్థానం ఉండదనీ, అవి దైవరాజ్య విరుద్ధ విలువలని చెప్తూ ఉండేవారు డా. సామ్ కమలేశన్ గారు. కాలేబు హృదయంలో దైవరాజ్య విలువలకు సంబంధించిన నిష్కాపట్యం ఉంది కాబట్టే, అతను వాగ్దాన దేశాన్ని స్వతంత్రించుకోగలిగాడు.

## 5 వృద్ధాప్యంలో సైతం పోరాడాడు (యెహోషువ 14:10,11):

"యెహోవా చెప్పినట్లు యెహోవా మోషేకు ఆ మాట సెలవిచ్చినప్పటి నుండి ఇశ్రాయేలీయులు అరణ్యములో నడచిన యీ నలువది ఐదు ఏండ్లు ఆయన నన్ను సజీవునిగా కాపాడియున్నాడు. ఇదిగో నేనిప్పుడు ఎనబదియయిదేండ్ల వాడను. మోషే నన్ను పంపిననాడు నాకెంత బలమో నేటివరకు నాకంత బలము. యుద్ధము చేయుటకుగాని వచ్చుచు పోవుచునుండుటకు గాని నాకెప్పటియట్లు బలమున్నది" (యెహోషువ 14:10-11). 85 ఏళ్ల వయస్సులో సైతం అతను యుద్ధంలో పోరాడగలిగే సామర్థ్యాన్ని, బలాన్ని కలిగి ఉండి పర్వతాలు సైతం పెకలించగలననే మనోసంకల్పాన్ని కలిగి ఉన్నాడు. అతను పర్వత ప్రాంతంలో యుద్ధం చేయలనే ఆసక్తిని యెహోషువ వద్ద వెలిబుచ్చాడు కాబట్టి, మనం ఇలా చెప్పగలం. "యెహోవా సెలవిచ్చిన యీ కొండ ప్రదేశమును నాకు దయచేయుము; అనాకీయులును ప్రాకారముగల గొప్ప పట్టణములును అక్కడ ఉన్న సంగతి ఆ దినమున నీకు వినబడెను. యెహోవా నాకు తోడైయుండిన యెడల యెహోవా సెలవిచ్చినట్లు వారి దేశమును స్వాధీనపరచుకొందును" (యెహోషువ 14:12). వృద్ధులమవ్వడం తథ్యం. అయితే ఎదగడం అనేది మన ఎంపిక అని తరచుగా మన మాజీ ఎఫ్ఎంపిబి ప్రధాన కార్యదర్శి శ్రీ ప్యాట్రిక్ జాషువా గారు అంటూ ఉండేవారు. దేవుని కొరకు, దేవుని వాగ్దానం పట్ల నిష్కాపట్యంతో ఆశపెట్టుకొని ఎదురుచూసేవారు కాలేబు వలె సరికొత్త బలాన్ని పొందుతూ వాగ్దాన దేశాన్ని స్వతంత్రించుకుంటారు.

## 6 నిష్కపట హృదయంతో నడిచాడు (యెహోషువ 14:8):

కాలేబు తన పూర్ణ, నిష్కపట హృదయంతో దేవుని వెంబడించాడు. అతని నిష్కాపట్య హృదయ సాక్ష్యాలు నాలుగింటిని చూద్దాం.

**1. మనసాక్షి సాక్ష్యం:** యెహోషువ 14:8 – "నాతో కూడ బయలుదేరి వచ్చిన నా సహోదరులు జనుల హృదయములను కరుగచేయగా నేను నా దేవుడైన యెహోవాను నిండు మనస్సుతో అనుసరించితిని.

**2. అతని నాయకుడైన మోషే సాక్ష్యం:** యెహోషువ 14:9– "ఆ దినమున మోషే ప్రమాణము చేసి – నీవు నా దేవుడైన యెహోవాను నిండుమనస్సుతో అనుసరించితివి గనుక నీవు అడుగుపెట్టిన భూమి నిశ్చయముగా నీకును నీ సంతానమునకును ఎల్లప్పుడును స్వాస్థ్యముగా ఉండుననెను".

**3. అతని సహచరుడైన యెహోషువ సాక్ష్యం:** యెహోషువ 14:13–14–"యెఫున్నె కుమారుడైన కాలేబు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాను నిండు మనస్సుతో అనుసరించువాడు గనుక యెహోషువ అతని దీవించి అతనికి హెబ్రోనును స్వాస్థ్యముగా ఇచ్చెను. కాబట్టి హెబ్రోను యెఫున్నె అను కెనెజీయుని కుమారుడైన కాలేబునకు నేటివరకు స్వాస్థ్యముగా నున్నది".

**4. దేవుని సాక్ష్యం:** సంఖ్యా 14:24 – "నా సేవకుడైన కాలేబు మంచిమనస్సు కలిగి పూర్ణమనస్సుతో నన్ను అనుసరించిన హేతువుచేత అతడు పోయిన దేశములో అతని ప్రవేశపెట్టెదను".

మనం కూడా మన సంపూర్ణ హృదయంతో, నిష్కపట హృదయంతో సంపూర్ణ విశ్వాసంతో ఆయనను అనుసరిస్తూ, ఆయన వాగ్దానం చేసిన ఆ వాగ్దాన దేశాన్ని స్వతంత్రించుకోవాలని దేవుడు మనల్ని కూడా ఆశిస్తున్నారు. దేవుడు మంచి విశ్వాసత గల సేవకుల కొరకు ఎదురుచూస్తున్నారు కానీ ఘనమైన పేరు కలిగిన సేవకుల కోసం ఎదురుచూడడం లేదు. మత్తయి 25: 21.

## 7 వాగ్దాన దేశాన్ని స్వతంత్రించుకొనుట (సంఖ్యా 14:24):

కాలేబు తన పూర్ణ మనసుతో, పూర్ణ ఆత్మతో, పూర్ణ విశ్వాసంతో నిష్కపటంగా దేవుడిపై నమ్మకం ఉంచి అనుసరించాడు కాబట్టే, అతను– అతని పిల్లల పిల్లలూ వాగ్దాన దేశాన్ని స్వతంత్రించుకున్నారు.

కాబట్టి మనం కూడా కాలేబు కలిగిన ఇటువంటి నిష్కపట హృదయాన్నే కలిగి ఉండి, నిబద్ధతతో దేవుని అనుసరిద్దాం. తద్వారా మన కాలంలోనే దేవుడు వాగ్దానం చేసిన వాగ్దానదేశాన్ని (ఈ భారతదేశాన్ని) క్రీస్తు మహిమార్థం స్వతంత్రించుకుందాం.

**– రెవ. ఎం. రాజ్** (నేషనల్ ప్రేయర్ నెట్‌వర్క్)
ఎఫ్ఎంపిబి మిషనరీ (రిటైర్డ్)

# పరలోక ద్వారాల్ని తెరిచే దేవుడు

మహారాష్ట్రలోని పెయింత్ మిషన్ ఫీల్డ్‌లోని ఒక చిన్న గ్రామమైన కరంజిబాణా లో వర్షలేమితో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఈ వర్షాకాలంలో సైతం ఆ గ్రామ ప్రాంతంలో తప్ప, చుట్టుపక్కల ప్రాంతాలన్నీ విస్తారమైన వర్షాలు కురిశాయి. గ్రామస్థులు బోరుబావుల సాయంతో ఎండిపోతున్న మొక్కలకు నీళ్లు పెట్టుకుంటూ, నిరాశ నిస్పృహలతో జీవిస్తూ ఉన్నారు. ఆ సమయంలో కరంజిబాణ గ్రామ విశ్వాసులు ఉపవాసం ఉండి, వర్షాలకై ఎడతెగని ప్రార్థనలు చేస్తూ, ఆకాశం తట్టు ఆశతో చూస్తూ ఉన్నారు. ప్రార్థన ముగింపు సమయానికి వచ్చేటప్పటికి, దేవుడు వారి ప్రార్థనకు విస్తారమైన వర్షంతో సమాధానమిచ్చారు. ఆ గ్రామమంతా దేవుని నామం మహిమపరచబడింది. హల్లెలూయ!

# కోలార్ సమాజంలో రూపాంతరీకరణ

## అధ్యక్షుల వారి కోలార్ మిషను ఫీల్డ్ సందర్శన






కోలార్, బంగారు గనులకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం. ఇప్పుడు ఎఫ్ఎంపిబి వారి ప్రయాసలకు ఫలితంగా రూపాంతరీకరణ చెందిన ప్రాంతంగానూ ప్రసిద్ధి చెందింది. కోలార్ మిషన్ ఫీల్డ్ 1996లో దైవ పరిచర్యకై తెరవబడటంతో ఈ ప్రాంతం సమాజపరంగా ఎంతగానో రూపాంతరం చెందింది. ఈ 30 సంవత్సరాలలో ఎంతో సంతోషభరిత, ఆశీర్వాదభరిత, అభివృద్ధిసహిత మిషన్ ఫీల్డ్‌గా కోలార్ విస్తరించింది. ఈ ప్రాంతంలో ఇప్పుడు, 7 మిషన్ ఫీల్డ్‌లు, 10 చర్చిలు, 27 సంఘాలు ఉండగా, 15000 విశ్వాసులు ఉన్నారు.

తమ జీవితాల్లో దేవుడు అనుగ్రహించిన అనేక మేళ్లను బట్టి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించడానికి వచ్చిన కోలార్ మిషన్ ఫీల్డ్ విశ్వాసులతో పొంగిపొర్లుతున్న వేమగల్ చర్చిని నేను 2025, జూలై 31న సందర్శించడం నాకు ఎంతో ఆశీర్వాదకరమయ్యింది. ఎంతో సాధారణమైన ప్రజలైన వీరు- దేవుని పిలుపుతో ప్రత్యేక ప్రజలయ్యారు, నిరక్షరాస్యులు- పామరులైన ఈ ప్రజలు  నేడు కళాశాలలు, విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేస్తున్నారు. సమాజంలో ఏమాత్రం గౌరవం లేని వీరు, నేడు అడ్వకేట్లుగా, డెంటిస్టులుగా, గ్రాడ్యుయేట్లుగా సమాజంలో కీలక పాత్రను, గౌరవాన్ని కలిగి ఉన్నారు. వీరిలో అధిక శాతం మంది వృద్ధులు- యవ్వనస్తులు దేవుని ఆశీర్వాదాలు పొందాలనే ఆకలితో ఇక్కడకు చేరి దేవుని స్తుతిస్తున్నారు, ప్రార్థిస్తున్నారు, సహవాసం కలిగి ఉంటున్నారు. అసాధ్యాలను సుసాధ్యం చేయగల దేవుని గురించి నేను వీరితో మాట్లాడుతూ ఉన్నప్పుడు, అక్కడ కుండపోతగా కురుస్తున్న పరిశుద్ధాత్మ దేవుని ఉనికిని గ్రహించగలిగాను.

ఆరోజు, అక్కడి ఆరాధనను నడిపిస్తూ ఆధ్యాత్మిక నాయకత్వాన్ని అందించిన అడ్వకేట్ జేమ్స్ మరియు ఇతర  స్థానిక నాయకులను నిలబెట్టుకున్న దేవుని ఎంతగానో స్తుతించాను. స్థానిక నాయకులు, సంఘ అధికారం కింద తగిన ఆధ్యాత్మిక నాయకత్వాన్ని కలిగి ఉన్నారు. ఆ రోజు జరిగిన ఆధ్యాత్మిక, ప్రార్థనా కూడికలకు ప్రాంతీయ కార్యదర్శి గారైన శ్రీ తిమ్మేష్ గారు, ప్రాదేశిక కార్యదర్శి గారైన శ్రీ సునీల్ దాటాకారా గారు మరియు ఇతర మిషనరీలు, సువార్తికులు తమ కుటుంబాలతో కలిసి హాజరయ్యారు. వీరందరూ ఈ ఫీల్డ్‌లో తమ పరిచర్యను కొనసాగిస్తూ పొందుతున్న

సంతోష ఆనందాలను, నిరీక్షణను వారి ముఖాల్లో ప్రస్ఫుటంగా చూడగలిగాను. సువార్త యుద్ధరంగంలో ముందు వరుసలో ఉంటూ అవిశ్రాంతికరంగా దైవ పరిచర్య చేస్తున్న ఈ మిషనరీలు, సువార్తీకులను నేను అభినందించకుండా ఉండలేకపోయాను.

పూర్వకాలంలో మరసునాడు అనే పిలవబడే ఈ కోలార్ ప్రాంతంలో, కన్నడ - తెలుగు - తమిళ భాషలకు చెందిన మిశ్రమ సంస్కృతుల వారు నివసిస్తూ ఉండేవారు. కర్ణాటక ప్రాంతంలో విస్తృత సంఖ్యలో ఎఫ్ఎంపిబి విశ్వాసులు ఉంటున్నప్పటికీ, ఇప్పటికీ వారికి కన్నడ భాషా మిషన్ ప్రతి అందుబాటులో లేదు. కన్నడ భాష ఆరైకూవల్ ను కర్ణాటక రాష్ట్ర విశ్వాసుల సంక్షేమార్థం త్వరలో వెలువరించే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

ప్రస్తుతం, కేవలం ఐదుగురు సువార్తికులు ఈ మిషన్ ఫీల్డ్‌లలో పనిచేస్తూ ఉండగా, పరిచర్యా విస్తరణ కోసం మరొక ఐదుగురు సువార్తికులను నిలబెట్టేందుకు ఇక్కడి ప్రజలు ప్రతిన బూని ఉన్నారు. రానున్న 5 సంవత్సరాలలో ప్రార్థనాపూర్వకంగా మరొక 10 చర్చిలను సైతం స్థాపించాల నే దర్శనాన్ని వీరు కలిగి ఉన్నారు. స్థానిక ప్రజలు పరిచర్యను స్వతంత్రీకరించుకున్నప్పుడు మిషన్ మరింతగా విస్తరి స్తుంది, దీన్నే మేమూ కోరుకుంటున్నాం. ఇక్కడ ఇప్పటికే ఒక సిడిసి ని నిర్వహించేందుకు ఆమోదం లభించినప్పటికీ, అది ఇంకా ప్రారంభం కాలేదు. కోలార్ మిషన్ ఫీల్డ్‌లో మరి న్ని సిడిసిలు కావాలని స్థానిక సంఘస్థులు అభ్యర్థిస్తున్నారు. ప్రాంతీయ, ప్రాదేశిక కార్యదర్శులు దీని గురించి తగిన అధ్యయనం చేసి మిషన్ విస్తరణకై తగిన విధానాల రూపకల్పనను సిద్ధం చేయగలరని ఆశిస్తున్నాను. మల్లూర్ చర్చి కొంతవరకు దెబ్బతిని ఉండటాన్ని నేను గమనించాను, తగిన మరమ్మత్తులకై ద్రవ్య వినిమయ కమిటీ వారికి సిఫారసు చేస్తున్నాను.

మిషన్ ఫీల్డ్‌లో నివసిస్తున్న స్థానికుల జీవనోపాధి నిమిత్తం టైలరింగ్ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా స్థానిక సంఘం వారే ఒక కుట్టు మిషన్ ను సొంతంగా కొనుక్కున్నారు. ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం కుట్టు మిషను కు సంబంధించిన నైపుణ్యాలు కలిగిన ఒక సువార్తికుడు ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. అయితే, మరొక 9 కుట్టుమిషన్లు కొని, ఆయా చర్చల వారికి అందించవలసి ఉంది, అందుకై 50 వేల రూపాయల అవసరత ఉంది. ఈ స్థానిక కుట్టుమిషన్ పథకానికి అవసరమైన 9 కుట్టు మిషన్లకు దాతృత్వం వహించే కుటుంబాలను త్వరగా అనుగ్రహించునట్లు దేవుని ప్రార్థిద్దాం.

గత 30 సంవత్సరాల ఎఫ్ఎంపిబి- కోలార్ పరిచర్యలో విస్తారమైన ఫలాలను మనం చూడగలుగుతున్నాం. దేవుడు చేసే అత్యద్భుత కార్యం కంటే ఇది తక్కువేమీ కాదు. కర్ణాటక రాష్ట్రం అంతటా మరింతగా మన మిషన్ విస్తరించి అనేక రెట్లుగా ప్రజలు ఆశీర్వదించబడునట్లు మనమందరం చేతులు జోడించి దేవుని ప్రార్థిద్దాం.

**శ్రీ జాన్ సామ్యూల్**
అధ్యక్షులు- ఎఫ్ఎంపిబి

# దైవ కాపుదల

మధ్యప్రదేశ్ రాష్ట్ర భిండ్ ఫీల్డ్‌లో నివసించే కన్వర్ అనే విశ్వాసి కుటుంబం చెత్తను సమీకరించి, వాటిని అమ్మి జీవించే జీవనోపాధిని కలిగి ఉండేవారు. ఒకరోజు వారు రిక్షాపై ప్రయాణిస్తూ వెళ్తుండగా ఒక ఘోర దుర్ఘటన సంభవించింది. వారి రిక్షా, ఎదురుగా వస్తున్న ఎల్పిజి ట్యాంకర్ ను గుద్దుకొని తిరగబడిపోయింది. కన్వర్ భార్య ట్యాంకర్ కింద చిక్కుకుపోయింది. ట్యాంకర్‌లోని మరొక వ్యక్తి క్రింద పడి తీవ్రమైన గాయాలు పాల్పడ్డాడు. ఈ దుర్ఘటనలో ట్యాంకర్ డ్రైవరు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. అయితే, దేవుని అద్భుత కృప వలన కన్వర్‌కు, అతని భార్యకు ఒక చిన్న గాయం కూడా అవ్వకుండా ఆ ప్రమాదం నుంచి బయటపయబడ్డారు. దేవుని అద్భుత కాపుదలను బట్టి ఆ నిజ దేవునికే మహిమ, ఘనత, ప్రభావములు కలుగును గాక!

# హృదయ పూర్వక శుభాభినందనలు



## ఎఫ్ఎంపిబి కుటుంబం

దక్షిణ భారతదేశ ఐదు రాష్ట్రాలలో ఉన్న ఆంగ్లికన్, మెథడిస్టు, కాంగ్రిగేషనలిస్టు, లూథరన్ మరియు ప్రెస్బిటేరియన్ సంఘాల మేలు కలయికతో 1947 లో స్థాపించబడిన చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియాను బట్టి దేవుని ఎంతో స్తుతిస్తున్నాం. ప్రొటెస్టెంటు సంఘాలన్నిటినీ ఐక్యపరచిన ఈ సార్వజనీక ఉద్యమం, క్రైస్తవ చరిత్రలో మైలురాయి గా నిలుస్తుంది.

సిఎస్ఐ నూతన మోడరేటర్‌గా నియోగించబడిన ఘన రెవ. ప్రా. డా. కె. రూబెన్ మార్క్ గారిని బట్టి, ఇతర బిషప్పులను బట్టి దేవునికి వందనాలు తెలియజేస్తున్నాం. దేవుడు అనుగ్రహించిన గురుతర బాధ్యతలన్నిటిలో, దేవుడే వీరికి సంపూర్ణ దైవిక జ్ఞానం, శక్తి, సూక్ష్మ పరిశీలనాత్మకతనూ అనుగ్రహించి, వీరందరూ దయ, చిత్తశుద్ధిలతో పరిచర్య చేయగలుగుటకు మరియు వీరందరి నాయకత్వంలో సంఘం - విశ్వాసంలో మరింత లోతుగా వేళ్ళూనుటకు, భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించుటకు, మన ప్రభువు రక్షకుడైన యేసుక్రీస్తు వారి మిషన్‌లో నిబద్ధతతో కూడిన మార్పును తీసుకురాగలుటకై దేవుని ప్రార్థిస్తున్నాం.




ఘన రెవ. ప్రా. డా. కె. రూబెన్ మార్క్ గారు సిఎస్ఐ కరీంనగర్ డయాసిస్‌కు చెందిన బిషప్. వీరు 2020లో ఉప మోడరేటర్ గా వ్యవహరించారు. ఈ జూలై 21 నుండి సిఎస్ఐ మోడరేటర్ గా నియుతులయ్యారు. వీరు అధునాతన ఉన్నత ప్రసంగశాస్త్ర (హోమిలిటిక్స్) విద్యను భారత్, డెన్మార్కులలో అభ్యసించారు. 2015 వ సంవత్సరంలో కరీంనగర్ డయోసెస్ బిషప్ గా నియుతులు కాక ముందటి 20 సంవత్సరాలు, ఈక్యూమెనికల్ ప్రొటెస్టెంట్ ఆంధ్ర థియొలాజికల్ కళాశాల యందు హోమిలెటిక్స్ ప్రొఫెసర్‌గా విశేష సేవలు అందించారు.



ఘన రెవ పాల్ ఫ్రాన్సిస్ రవి చంద్రన్ గారు దేవునిచే ఏర్పరచబడి 2025 ఆగస్టు 3వ తారీఖున మద్రాస్ డయోసెస్ కు 14వ బిషప్ గా నియూతులయ్యారు. వీరు అన్నామలై- క్రిస్టియన్ యూనియన్ చర్చి, వజీదాబాద్- క్రైస్ట్ చర్చి, తాంబరం- సెయింట్ మ్యాథ్యూస్ చర్చి, ఛూలై- సెయింట్ పాల్స్ చర్చి, సెలయ్యూర్- సెయింట్ మార్క్స్ చర్చి, కొడంబాక్కం- చర్చ్ ఆఫ్ రైజన్ రిడీమర్, అవధి- హోలీ క్రాస్ చర్చి, కడలూరు జిల్లా, కట్టుమన్నార్ కోయిల్- సిఎస్ఐ సెయింట్ పీటర్స్ చర్చి, అశోక్ నగర్- విక్టోరియాస్ క్రాస్ లనే డయాసిస్‌లోని అన్ని చర్చిలలో దైవ పరిచర్య చేశారు. అలాగే వీరు - న్యూ జెరూసలేం గార్డెన్ రిట్రీట్ సెంటర్ కోఆర్డినేటర్‌గా, డైరెక్టర్ ఆఫ్ సైనయిడ్ యూత్ డిపార్ట్మెంట్ డైరక్టర్‌గా, బిషప్ చాప్లిన్ గా వివిధ నాయకత్వ బాధ్యతలను కూడా నిర్వహించారు. అంతేకాక వీరు- వివిధ డయోసెస్‌ల కార్యనిర్వాహక, నిర్వాహక కమిటీలలోను, ప్రాంతీయ, ముఖ్య సైనాయిడ్ కౌన్సిళ్లలో కూడా వివిధ పాత్రలను పోషించారు.

ఘన రెవ డాక్టర్ విన్సెంట్ వినోద్ కుమార్ గారు దేవునిచే ఏర్పరచబడి 2025 ఆగస్టు 4వ తారీఖున సిఎస్ఐ కర్ణాటక సెంట్రల్ డయోసిస్ 5వ బిషప్ గా నియుతులయ్యారు. వీరు హడ్సన్ మెమోరియల్ చర్చి, షాఫర్ మెమోరియల్ చర్చి, సిఎస్ఐ తోం లిన్సన్ చర్చి, స్టియాన్ మెమోరియల్ చర్చి, సాడే మెమోరియల్ చర్చి, విలియం ఆర్థర్ మెమోరియల్ చర్చి, కునిగల్ సిఎస్ఐ చర్చి, తుమ్కూర్ వెస్లీ చర్చి, సెయింట్ మార్క్స్ కేథడ్రల్ లలో దైవ పరిచర్య చేశారు. పరిస్థితులకు అనుగుణ్యమైన పరిచర్య చేసిన వీరి అనుభవాలు, వీరికి పరిచర్య పట్ల లోతైన అనుభవాన్ని కలిగించాయి. వీటితోపాటు వీరు తుమ్కూర్ ఏరియా కౌన్సిల్ కు ఛైర్మన్ గాను, మినిస్టీయల్ కమిటీ కన్వీనర్‌గాను, డయోసెస్ ఉప కార్యదర్శి మరియు ప్రధాన కార్యదర్శిగాను అనేక



నాయక విభాగాలలోనూ పరిచర్య చేశారు. వీటితో పాటు- మిషన్‌లు, విద్య, ఆరోగ్య భద్రతా వంటి పరిచర్యా సంబంధిత అంశాల్లో విశేషమైన నిబద్ధతను కనపరిచారు మరియు ఇండియన్ ఇవాంజికల్ మిషన్‌లో కొంతకాలం పాటు మిషనరీగా పరిచర్య చేసిన అనుభవం కూడా వీరికి ఉంది.

ఘన రెవ కొమ్మనూరి సంతోష్ ప్రసన్న రావు గారు దేవునిచేత ఎన్నుకోబడి వివిధ స్థాయిల్లో పరిచర్య చేస్తూ 2025 ఆగస్టు 5వ తారీఖున సిఎస్ఐ నంద్యాల డయోసెస్ 6వ బిషప్‌గా నియమితులయ్యారు. వీరు కలశపాడు, ఆలంపూర్, కర్నూలు, నంద్యాల,




గుంతకల్లు, ప్రొద్దుటూరు చాగలమర్రిలలో పరిచర్యచేశారు, అలాగే బిషప్ ఛాప్లిన్‌గా కూడా దైవ పరిచర్యలో పాల్గొన్నారు. తన పరిచర్యా సమయంలో వీరు - తండా గ్రామాల పరిచర్య, ఔట్రీచ్ పరిచర్యలను ప్రోత్సహిస్తూ వైఎస్సార్ నగర్ లో కొత్త చర్చిని నిర్మింప చేశారు. అలాగే, అనేక సంఘాలలో గృహ దర్శన, ఉపవాస కూడికలను ప్రారంభించారు. ద్రవ్య వినిమయం, ఆర్థిక, విద్యా విభాగ కమిటీలలో సభ్యులుగా పరిచర్య చేస్తున్నప్పుడు వీరు, వివిధ సంఘాల అభివృద్ధి, పరిపాలనలలో ఎంతో చొరవతో పెనుమార్పులు తీసుకువచ్చారు. ఆ విధంగా వీరు బలమైన వేదాంతపర పునాదితో పాటు విశేష పరిచర్య అనుభవం, పరిచర్య పట్ల నిబద్ధత, పరిచర్య అభివృద్ధి, కాపరత్వాలలో శ్రద్ధ కలిగిన అనుభవజ్ఞులు.

ఘన రెవ జోష్ జార్జ్ గారు దేవునితో చేత ఎన్నుకోబడి వివిధ సంఘాలలో పరిచర్యలో వినియోగించబడుతూ 2025 ఆగస్టు



6వ తారీఖున సిఎస్ఐ కొల్లం-కొత్తరక్కార డయోసెస్‌లకు బిషప్‌గా నియమితులయ్యారు. వీరు కాపరత్వం పట్ల ఎంతో నిబద్ధతను, లోతైన కార్యనిర్వాహకతను, సామాజిక బాధ్యతలు కలిగి కొల్లం, తేవన్నూర్, కరవల్లూర్, మిత్రమాల, పవిత్రేస్వరం, ముఖతాలి, పశ్చిమ కుందర, పత్తాళి, తూర్పు కుందర, అత్తింగళ్, మయ్యినాడు సంఘాలలో బిషప్‌గా పరిచర్య చేస్తూ, ఎల్ఎంఎస్ బిబి హాస్పిటల్ ఛాప్లిన్‌గా కూడా వ్యవహరించారు. కుందర, అత్తింగల్, సీనియర్ ఎలిజిబెత్ జోయల్ స్కూల్ లకు బర్సార్ గాను, యవ్వనస్థుల పరిచర్య కోఆర్డినేటర్ గాను పరిచర్య చేశారు. అనేక విభాగాల్లో చురుకుగా పరిచర్య చేసిన వీరు, కాపరత్వ బాధ్యత, యవ్వనస్థుల పరిచర్యలో చొరవ మరియు సంఘాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. సిఎస్ఐ సైనాయిడ్ లో ఆస్తి-ద్రవ్య వినిమయ బోర్డు మేనేజర్ గాను, ఛారిటబుల్ సొసైటీ మేనేజర్ గానూ పరిచర్య చేశారు.




ఘన రెవ కురియన్ పీటర్ గారు దేవునితో ఎన్నుకోబడి, వివిధ పరిచర్యలలో విశేషంగా వాడబడుతూ 2025 ఆగస్టు 15వ తారీఖున సిఎస్ఐ కొచ్చిన్ డయోసెస్‌కు 2వ బిషప్ గా నియూతులయ్యారు. వీరు- నీలంబూరు, మేప్పాడి, షోరనూర్, అలువా, ఎర్నాకులం, వల్లియోతోడే, అడిమాలి, వాయనాడ్, మెల్బోర్న్, ఫోర్ట్ కొచ్చి లలో దైవ పరిచర్య చేశారు. వీటితోపాటు క్రిస్టియన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ గానూ వ్యవహరించారు. అంతేకాక మలబార్ మహాఈదవక వారి సండే స్కూల్ పాఠ్యాంశ విభాగాల్లో, ఆచరించదగిన క్రియాపూర్వక పాఠ్యాంశాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. అప్పుడు వారు సండే స్కూల్ పరిచర్యల ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తూ ఉండేవారు.



ఘన రెవ డాక్టర్ ఏ జాకబ్ లివింగ్‌స్టన్ గారు దేవునిచే ఏర్పరచబడి వివిధ పరిచర్యా విభాగాల్లో వినియోగించబడుతూ 2025 ఆగస్టు 16వ తారీఖున సిఎస్ఐ ఈరోడ్-సేలం మొట్టమొదటి బిషప్‌గా నియమితులయ్యారు. వీరు- గోబీ, సేలం, ఈరోడ్, శివగిరి, భవాని సంఘాలలో వ్యూహాత్మక-సునిశితమైన దృష్టితో చేసిన పరిచర్యను బట్టి దేవుని ఎంతో స్తుతిస్తున్నాం. 2016 -2022 ల మధ్య వీరి పరిచర్య సమయంలో అతిసామాన్యులైన 750 మందికి పైగా విశ్వాసులకు బోధకులుగా శిక్షణ ఇచ్చారు. ఆ సమయంలో వీరు లే ప్రీచర్ డిపార్ట్మెంట్ విభాగ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తూ ఉండేవారు. దేవుడు వీరిని తన పరిచర్యలో చురుకుగా పాల్గొంటూ దైవ వాక్యంలో వేళ్ళూనుకున్న ఉన్న వారందరినీ బలపరిచేందుకై వినియోగించుకోవాలని ప్రార్థిస్తున్నాము.

**సంకలనం: రెవ ఏ.ఎస్ ఫ్రాంక్లిన్ ఎం వై పాదం,** సమాచార విభాగం

# ఉపాధ్యాయుడు ఉపకారి మన సమాజానికి



క్రైస్తవ అధ్యాపకులు, విద్యాపరంగా భారతదేశ రూపురేఖలను మార్చివేయడంలో విశేషమైన కృషి చేశారు. 18, 19 శతాబ్దాలలో మన దేశానికి వచ్చిన మిషనరీలు ఇక్కడి ప్రజల అభ్యున్నతి, మరి ముఖ్యంగా స్త్రీల అభ్యున్నతికై మొదటిగా పాఠశాలలు ప్రారంభించారు.

విభిన్న నేపథ్యాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించడంలో క్రైస్తవ పాఠశాలలు కీలక సాధనాలయ్యాయి. నేడు భారతదేశమంతటిలో 55 వేలకు పైగా క్రైస్తవ పాఠశాలలు నిర్వహించబడుతూ, వివిధ విశ్వాసాల సాంప్రదాయక నేపథ్యాలకు చెందిన 25 లక్షలకు పైగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నాయి.

## భారత సమాజం

భారతదేశం వివిధ ప్రభావాలకు లోనవుతూ తనదైన సంక్లిష్ట బహువిధ బహుముఖ సంస్కృతీ సంప్రదాయాలు కలిగిన దేశం. ఇక్కడ, సామాజిక సాంస్కృతిక ఆర్థిక అంశాలతో కూడిన అధికార సోపాన క్రమం నెలకొని ఉంటుంది. మిషనరీల ప్రవేశానికి ముందు, భారత సమాజంలో మిశ్రమ సాంప్రదాయ రీతిరివాజులు, సామాజిక సాంస్కృతిక ప్రభావాలతో కూడిన అధికార సోపాన క్రమాలు ఉండేవి.

**తరగతి నాలుగు గోడలకు మించిన సామాజిక అభివృద్ధిని అందించడంలో అధ్యాపకుల కృషి ఎంతో దాగి ఉంది.**

ఆర్థిక ఎదుగుదలకు సహకారం, సమాజంలో మార్పులను ప్రేరేపించడం, సృజనాత్మక – సరికొత్త ప్రయత్నాలకు ప్రోత్సాహం కలిగించటం, జ్ఞాన వృద్ధి కలుగజేయడం, నాగరిక పురోభివృద్ధికి ప్రోత్సాహం అందించడం, భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దడం, విద్యార్థుల అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వాన్ని పదిలపరచడం అనేవి – అధ్యాపకులు, పలు విధాలుగా సమాజంపై తమదైన ప్రభావం చూపిన కొన్ని ముఖ్యమైన అంశాలు.

**ఎఫ్ఎంపిబి** సైతం గిరిజన – ఆటవిక ప్రజా సమూహాల వారి అభివృద్ధికై, మరిముఖ్యంగా వారి విద్య – ఆర్థిక – సామాజిక అభివృద్ధికై ఎంతో కృషి చేసింది.

**వారందించిన చేయుతాంశాలపై ఒక పరిశీలన:**

**అ) విద్యా విభాగం:** గిరిజన సమూహాల సంపూర్ణ అభివృద్ధిలో భాగంగా, వారి కోసం– బాలవాడీలు, వయోజన విద్య వంటి వివిధ అక్షరాస్యత కార్యక్రమాలతో పాటు, పలు పాఠశాలను కూడా స్థాపించడం జరిగింది.

**ఆ) ఆర్థిక విభాగం:** గిరిజన ప్రజా సమూహాల ఆర్థిక స్వశక్తీకరణలో భాగంగా వారి కోసం – చిరు ఆర్థిక సహాయాలను, విత్తన బ్యాంకులను, వ్యవసాయ సంబంధిత నవీకరణ – నవ విధానాల బోధనలను ఎఫ్ఎంపిబి చేపట్టింది.

**ఇ) వృత్తి శిక్షణ:** గిరిజన తెగల సామాజిక – ఆర్థిక అభ్యున్నతిలో భాగంగా ఎఫ్ఎంపిబి వారు గిరిజన ప్రజా సమూహాల వారికి వివిధ రకాల వృత్తి నైపుణ్య, వ్యాపార ఉత్తర ప్రత్యుత్తర శిక్షణా శిబిరాలను నిర్వహిస్తూ ఉంది.



**ఈ) సామాజిక మార్పు:** విభిన్న ప్రజా సమూహాల వారికి ఆయా ప్రజా సమూహాల పరిధిలోనే సువార్తీకరణ సామాజిక అభివృద్ధి సంబంధిత కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ సమూహాల వారి భౌతిక – సాంఘిక – ఆధ్యాత్మిక అవసరాలను తీరుస్తూ ఎఫ్ఎంపిబి వారి సంపూర్ణ జీవన మార్పుకై కృషి చేస్తూ ఉంది.

విద్యాబోధన, ఆర్థికాభివృద్ధి, వృత్తి నైపుణ్యాల శిక్షణ వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎఫ్ఎంపిబి వారు గిరిజన జీవితాలలో సామాజిక, సంఘ, వ్యక్తిగత

అభివృద్ధిపై గణనీయమైన ముద్ర వేసి వారి జీవితాలలో సానుకూల మార్పును తీసుకురావడానికి విశేష కృషి చేస్తున్నారు.

నేడు, భారతదేశ పాఠశాలలు- ఉపాధ్యాయులపై విద్యా ప్రమాణాల పరంగా అసంఖ్యాక సవాళ్లు, ఒత్తిళ్లు  ఎదురవుతున్నాయి.

**వాటి పరంగా కొన్ని ముఖ్యమైన ప్రార్థనాంశాలు**

అ) పాఠశాలలకు సంబంధించినవి

**మౌళికాభివృద్ధి:** గ్రామీణ, మారుమూల ప్రాంతాల పాఠశాలలో మౌళిక వసతులు, తీరైన - తరగతి గదులు, గ్రంథాలయాలు, లేబరేటరీలు, మరుగుదొడ్లు మరియు పరిశుభ్ర ప్రాంగణాలు ఉండడం లేదు.

**శాస్త్ర సాంకేతిక అడ్డుగోడలు:** దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు తగిన శాస్త్ర సాంకేతిక వనరులు, వస్తువులు, ఇంటర్నెట్ వంటివి అందుబాటులో లేని కారణంగా వారందరూ అనేక విషయాల్లో వెనుకబడిపోతున్నారు. తద్వారా శాస్త్ర సాంకేతికతా లేమిలు అడ్డుగోడలై  వారి జీవితాలకు పెనుసవాళ్లను విసురుతున్నాయి.

**సమానత్వం మరియు చేర్పు:** అణగారిన వర్గాల పిల్లలకు, మారుమూల ప్రాంతాల్లో జీవిస్తున్న పిల్లలకు  విద్యాపరమైన అవరోధాలు ఎదురవ్వడం వలన  వారి వ్యక్తిగత, సంఘ, సమాజ జీవితాలలో అసమానతలు, నష్టదాయక పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి.

**ఉన్నత శ్రేణి విద్య:** మారుమూల ప్రాంతాల్లోని పిల్లల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించి వారికి అట్టడుగు స్థాయి నుండి ఉన్నత ప్రమాణాలు గల మరియు సుసంపూర్ణమైన విద్య వైపుకు నడిపించుటకు మరియు నైపుణ్య భరిత శిక్షణను అందించడం ఎంతో కష్టదాయకమైన సవాలుగా నిలిచిపోతూ ఉంది.

ఆ) ఉపాధ్యాయుల వెతలు:

**ఉపాధ్యాయుల మరియు ఉన్నత శ్రేణి ఉపాధ్యాయుల కొరత:**  అనేక ప్రాంతాల్లో సుశిక్షితులైన, యోగ్యతలు కలిగిన ఉపాధ్యాయుల కొరత ఎంతగానో ఉంది. అటువంటి వారిని ఉద్యోగంలో చేర్చుకోవడం, వారికి మెరుగుదిద్దటం మరియు వారిని కొనసాగించడం,  నిలిపి ఉంచుకోవడం ఎంతో కష్టమైన ప్రసనంగా మారిపోయింది.

**పరిమిత - ఉపాధ్యాయుల మరియు వృత్తి శిక్షకుల అభివృద్ధి:** తరచుగా ఉపాధ్యాయులకు తమ వృత్తి నైపుణ్యాల అభివృద్ధి విషయంలో మెరుగైన అవకాశాలు ఉండవు మరియు తమ వృత్తిలో సైతం అభివృద్ధి కనిపించదు. వారికి పరిమిత శిక్షణా కార్యక్రమాలు  మరియు ఆధునిక బోధనా నైపుణ్యాలు, మెళకువలకు సంబంధించిన శిక్షణా శిబిరాల కొరత అధికంగా ఉంది.

అత్యధిక విద్యార్థులు గల తరగతులు: విద్యార్థుల - ఉపాధ్యాయుల నిష్పత్తి అతి ఎక్కువగా ఉండటం వలన, ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం మరియు ఆయా విద్యార్థుల ప్రత్యేక అవసరాలను తీర్చటం అతిపెద్ద సవాలుగా మిగిలిపోతోంది.

**కార్యనిర్వాహక పనులు:** తరచుగా ఉపాధ్యాయులకు కార్యనిర్వహక పనులు అప్పగించడంతో, వారు ఆ విధులలో నిమగ్నమై పాఠ్యాంశ బోధనా ప్రణాళికలకు, విద్యార్థులతో తగిన సమయాన్ని వెచ్చించడానికి తీరిక లేనివారై పోతున్నారు.

**తల్లిదండ్రుల అంచనాలు:** విద్యార్థుల పాఠ్యాంశ సంబంధిత జ్ఞానాభివృద్ధి, విభిన్న అంశాలపై ప్రజ్ఞా పాటవాలు గురించి తల్లిదండ్రుల వైపు నుంచి ఉపాధ్యాయులకు ఎంతో ఒత్తిడి ఎదురవుతూ ఉంటుంది.

ఇ) సాధారణ సవాళ్లు:

**పరీక్షల ఒత్తిడి:** పరీక్షల ఒత్తిడి పెరగడం వలన, సంపూర్ణ మరియు సృజనాత్మక అవగాహన, నేర్పు వంటి అవకాశాలను విద్యార్థులు కోల్పోతారు.

**వనరుల లేమి:** తరగతి గదులు, గ్రంథాలయాలు, సాంకేతిక సదుపాయలు అందించే వస్తువుల లేమి, శిక్షణ- అభ్యాసాలపై ప్రభావశీల వెనుకబాటుతనానికి దారి తీస్తుంది.

**విద్యార్థుల క్రమశిక్షణ:** విద్యార్థుల క్రమశిక్షణారాహిత్యం, అల్లరి చేష్టలు, వేధింపులు లేక వినయ విధేయతలు, ఉపాధ్యాయుల పట్ల గౌరవాభిమానాలు మరియు ప్రేరణ లేమి వంటి అనేక విషయాలు, తరగతి గదులను సమన్వయపరిచే ప్రక్రియలో అనేక సవాళ్లుగా నిలుస్తాయి.

చివరిగా, మంచి క్రైస్తవ పాఠశాలలు మరియు ఉపాధ్యాయులు సమాజంపై గణనీయమైన ప్రభావాన్ని చూపగలుగుతారు.

వారిపై ఉండే కొన్ని ఆశలు- అంచనాలు.

**1. భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దడం:** విద్యార్థుల్లో జ్ఞానాన్ని, నైతిక విలువలను, సామాజిక నియమావళులను ప్రోది చేస్తూ, వారిని బాధ్యత గల భవిష్యత్ పౌరులుగా తీర్చిదిద్దుతూ, వారిలో క్రమశిక్షణ, దయ, వ్యక్తిత్వాభివృద్ధిని పెంపొందించేందుకు కృషి చేయాలి.

**2. సంపూర్ణాభివృద్ధి:** విద్యార్థులలో పాఠ్యాంశ జ్ఞానాభివృద్ధిని, భావావేశ అదుపుదల - విడుదలను, సామాజిక నైపుణ్యాలను, పాఠ్యాంసేతర కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తూ వారి సంపూర్ణాభివృద్ధి మరియు ఎదుగుదలకు కృషి చేయాలి.

**3. సమాజ నిర్మాణం:** సృజనాత్మకతతో కూడిన వాతావరణాన్ని కల్పిస్తూ, అందరినీ కలుపుకుని వెళ్లే సహృద్భావ, ఐక్య, సంఘటిత క్రియాశీల కార్యక్రమాలను ప్రోత్సహించటం.

**4. శాంతి సమాధానాలు - గ్రహింపు:** విద్యార్థుల్లో నెలకొని ఉన్న వివిధ రకాల ప్రవర్తనాంశాలను గ్రహిస్తూ, వారిని నడిపిస్తూ, వారిలో కోపతాపాలు- నిరాశ నిస్పృహలను గమనిస్తూ, వారిలో - ఒకరితో ఒకరు సోదరభావం, ఆత్మీయత, గౌరవ-సహన భావాలు, ఉత్తర - ప్రత్యుత్తర మెళకువలకు నేర్పించాలి.

**5. భక్తి విశ్వాసాలను ఏర్పరచడం:** విద్యార్థులందరూ దేవునితో లోతైన క్రైస్తవ విలువలు కలిగిన సంబంధాన్ని కలిగి ఉంటూ భవిష్యత్ సేవక నాయకులుగాను, ప్రేమతో సమాజానికి సేవ చేసే పౌరులుగాను వారిని ప్రోత్సహించడం.

**6. సానుకూల మాదిరి:** ఉపాధ్యాయులు, క్రైస్తవ, నైతిక విలువలను ప్రదర్శిస్తూ విద్యార్థులకు మాదిరికర జీవితాన్ని జీవించినప్పుడు, అది విద్యార్థులు మరియు వారి సమాజాలపై సానుకూల దృక్పథాన్ని ఏర్పరుస్తాయి.

లేఖనాల ఆధారంగా యేసుక్రీస్తు వారు మన నుండి ఆశిస్తున్న అంశాలు.

ఉపాధ్యాయుల సమాజం నుండి:

**1. దేవుణ్ణి మరియు ప్రజలను ప్రేమించడం:** ఉపాధ్యాయులు దేవుణ్ణి తమ ప్రాణ - ఆత్మ - శక్తి మరియు సంపూర్ణ జ్ఞానంతో ప్రేమించాలి మరియు తమ పొరుగు వారిని తమవలె ప్రేమిస్తూ, వారిపట్ల దయ జాలి కరుణలను ప్రదర్శించాలి.

**2. దైవ వాక్యానికి విధేయత చూపాలి:** యేసుక్రీస్తు మత్తయి 28:18-20 లలో చెప్పినట్లు, ఉపాధ్యాయులు దైవాజ్ఞలకు విధేయత చూపుతూ ఆయన చిత్తాన్ని ప్రాధాన్యంగా చేసుకుని ఇతరులకు బోధించే వారిగా ఉండాలి.

**3. అణకువతో మెసగాలి:** ఉపాధ్యాయులు దేవుని సార్వభౌమాధికారాన్ని గుర్తిస్తూ తమ వ్యక్తిగత బోధనా జీవితాలలో ఆయన నడిపింపును కోరుకుంటూ, దైవ విధేయతా జీవితాన్ని జీవించడానికై పిలవబడ్డారు.

**4. న్యాయాన్ని జరిగించాలి, దయ చూపాలి:** ఉపాధ్యాయులు న్యాయవంతులై ఉండాలని ఆశించబడతారు. వారు- ప్రేమ, దయ, కరుణను ప్రదర్శిస్తూ తమ హావభావ జీవనాలలో దేవుని వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తూ ఉండాలి.

**5. ఆధ్యాత్మిక ఎదుగుదలకు ప్రాధాన్యమివ్వాలి:** ఉపాధ్యాయులు, విద్యార్థులందరి ఆధ్యాత్మిక - ఆత్మీయ ఎదుగుదలపై దృష్టి పెడుతూ, వారు దేవునితో లోతైన సంబంధం ఏర్పరచుకునేందుకు, నిఖార్సైన విశ్వాస జీవితం కలిగి ఉండేందుకు కృషి చేయాలి.


**6. తమని తాము తృణీకరించుకోవాలి:** ఉపాధ్యాయులు కూడా క్రీస్తు శిష్యులే కాబట్టి, వారూ తమను తాము ఉపేక్షించుకుంటూ, తమ సిలువనెత్తుకొని క్రీస్తును వెంబడించాలి మరియు తదేక దీక్షతో, స్వలాభేక్ష లేని మాదిరికర జీవితం జీవించాలి.

**7. సత్యాన్ని బోధించాలి మరియు ఇతరులను ప్రోత్సహించాలి:** ఉపాధ్యాయులు, సత్యాన్ని సూటిగా ప్రభావవంతంగా తెలియపరుస్తూ ఆ విషయంలో విద్యార్థుల్ని కూడా ప్రోత్సహిస్తూ విశ్వాసంలో ఎదిగింప చేయాలి.

**8. క్రీస్తు బోధనల్ని ప్రతిబింబించాలి:** ఉపాధ్యాయులు, విద్యార్థుల జీవితంలోని అన్ని విభాగాలను స్పృశిస్తూ, వారికి క్రీస్తు బోధనలు- విలువలను నేర్పుతూ తమ జీవితం ద్వారా వాటిని ప్రతిబింబిస్తూ, వారిలో విశ్వాసాన్ని ప్రోది చేయాలి.

**సారాంశం:** మన భారతదేశ విద్యా వ్యవస్థ, ఎంతో సంక్లిష్టంగా మారిపోతున్న నేటి తరుణంలో, క్రైస్తవ ఉపాధ్యాయులు తమ పిలుపు - నిబద్ధతలకు అంటిపెట్టుకుని ఉండాలి. అనేక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ ఇప్పటికీ వారు ఎంతో నాణ్యతతో కూడిన విద్యను అందిస్తూ, అసంఖ్యాక విద్యార్థులు తమ సంపూర్ణ సామర్థ్యాలను అందిపుచ్చుకునేందుకు ప్రోత్సహిస్తూనే ఉన్నారు.

**శ్రీమతి బెరిల్ యోగరాజ్,** విశ్రాంత కే.వి. ఉపాధ్యాయురాలు, అవధి




# నల్లమడ ఫీల్డ్

## క్లుప్తంగా



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, దక్షిణ భారతదేశ తూర్పు సముద్ర తీరంలో స్థిరపడి ఉంది. ఈ రాష్ట్రం దేశమంతటిలో 7వ అతిపెద్ద రాష్ట్రం మరియు జనాభా పరంగా 10వ పెద్ద రాష్ట్రం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారిక భాషయైన తెలుగు ఎంతో ప్రాచీనమైన భాష మరియు అత్యధిక శాతం మంది మాట్లాడే భాష కూడా. అమరావతి రాజధానిగా కలిగిన ఈ రాష్ట్రంలో, అతి పెద్ద పట్టణం విశాఖపట్నం.

**ప్రజా సమూహాలు:** ఆంధ్రప్రదేశ్ సామాజిక చట్రంలో అనేక కులాలు కీలకపాత్రను పోషిస్తూ ఉంటాయి. తెలుగు మాట్లాడే ఈ ప్రజల ప్రభావం దేశం పైన ఎంతగానో ఉంది. తెలుగువారితో పాటు, భారతదేశంలోనే అతిపెద్ద తెగైన గోండ్‌లు కూడా ఇక్కడ నివసిస్తూ ఉంటారు. వీరితో పాటు సవరలు, కోర్జాలు వంటి ఉప తెగల వారు కూడా ఈ రాష్ట్రంలో జీవిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో గుర్తించదగిన స్థాయిలో ముస్లిం జనాభా కూడా ఉంది. అతి తక్కువ సంఖ్యలో క్రైస్తవ జనాభా కూడా నివసిస్తున్నారు.

కాపులు: తరచుగా "నాయుడు" అని పిలిపించుకునే వీరు, కోస్తాంధ్ర ప్రదేశ్ లో ప్రబలమైన ప్రజా సమూహం.

రెడ్డి: ఈ ప్రజా సమూహంలో అనేక ఉప ప్రజాసమూహాలు వారు కూడా ఉంటారు. వీరు సహజంగా వ్యవసాయం, పశు పోషణ, వ్యాపారం, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ ఉంటారు.

మాదిగ: సాంప్రదాయపరంగా వ్యవసాయ కూలీలు,చర్మకార వృత్తులు కలిగి జీవిస్తూ ఉంటారు. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలూ చేస్తున్నారు.

వడ్డెర: వీరు, కొండలు కొట్టడం, రాతి వస్తువులకు సంబంధించి పనులు చేస్తూ ఉంటారు.

పద్మశాలీలు: సాంప్రదాయకంగా చేనేత పనులు, వ్యవసాయం, రజక వృత్తి పనులు, వ్యాపారాలు చేస్తూ ఉంటారు.

స్థానిక వంటలు, సుగంధ ద్రవ్య భరితంగానూ, ఘాటును కలిగి ఉంటాయి. సాధారణంగా పప్పు, వేరుశనగ చట్నీ, గోంగూర, రాగి ముద్ద వంటి ఆహార పదార్థాలను తీసుకుంటూ ఉంటారు. ఇది బయట ప్రాంతం వారికి అంతగా తెలియదు.

వివాహ వ్యవస్థ విషయానికి వస్తే, వీరు బంధువుల్నే ఎక్కువగా పెళ్లి చేసుకుంటారు. పెద్దలు కుదిర్చిన మరియు ప్రేమ వివాహాలు కూడా అంగీకరించబడుతూ ఉంటాయి.

**నల్లమడ ఫీల్డ్‌లో పరిచర్య:** నల్లమడ పట్టణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సత్యసాయి జిల్లా అనంతపూర్ మండలం నల్లమడ మండల్ లో స్థిరపడి ఉంటుంది. ఇది రాయలసీమ ప్రాంతానికి చెందిన భూభాగం. ఈ ప్రాంతం అనంతపూర్ జిల్లా కేంద్రానికి 85 కిలోమీటర్ల దూరంలో స్థిరపడి, మండల కేంద్రంగాను విలసిల్లుతోంది. ఇక్కడి స్థానిక భాష తెలుగు. ఈ పట్టణంలో 10,944 మంది నివసిస్తున్నారు. ఈ ప్రాంత అక్షరాస్యతా శాతం 55.92% గా ఉంటూ ఉండగా, పురుషుల అక్షరాస్యతా శాతం 66.41% గాను, స్త్రీల అక్షరాస్యత శాతం 44.64% గానూ ఉంది. నల్లమడలో 10 గ్రామాలు ఉన్నాయి. ఈ ప్రాంతం వివిధ దేవాలయాలు, జలపాతాలకు ప్రఖ్యాతిగాంచి పర్యాటకులకు ఆకర్షణీయ ప్రదేశంగా ఉంది.

ఎఫ్ఎంపిబి (స్నేహితుల సువార్తిక ప్రార్థన బృందం) వారు 2021 ఆగస్టు 23వ తారీఖున నల్లమడలో దైవ పరిచర్య ప్రారంభించారు. ఈ ప్రాంత పరిచర్యకై శ్రీ దినేష్ మరయ్య గారి కుటుంబాన్ని ఇక్కడ నియమించడం జరిగింది. శ్రీ దినేష్ గారి కుటుంబానికి మొదట్లో భాషా సంబంధిత, వ్యక్తిగత వాహన సంబంధిత, ఇతర అనేక సవాళ్లు ఎదురయ్యాయి. వీరు ప్రాథమికంగా- మాదిగ, బోయ, ఎరుకల, పద్మశాలి ప్రజా సమూహాల మధ్య పరిచర్య చేస్తూ ఉంటారు. ఇప్పటికే మాదిగ ప్రజా సమూహంలో విశేష స్థాయిలో విశ్వాసులు తయారయ్యారు.

**ఎదురయ్యే సవాళ్లు:** సువార్త విస్తరణకు కుల వ్యవస్థ అతిపెద్ద అడ్డుబండగా ఉంటోంది. ఉన్నత కుల, వర్గాలకు చెందిన వారు తక్కువ కుల, వర్గాల వ్యక్తుల్ని తమ ఇళ్లలోకి రానివ్వరు, వారితో కలిసి భోజనం చేయరు, వారితో ఇచ్చిపుచ్చుకోవటాలు నిషిద్ధం. ప్రతి ప్రజా సమూహం వారికీ తమదైన కులదేవత (కుటుంబ దేవత) ఉంటుంది. దానినే వారు ఆరాధిస్తారు.

ఈ ప్రాంతంలో అనేక మూఢనమ్మకాలు పాతుకుని ఉన్నాయి: వితంతువులు తరచుగా ఉపేక్షించబడతారు లేక పరిమితి చేయబడతారు. మాంసాహారాన్ని ఒకచోట నుండి మరొక చోటికి తీసుకెళ్ళేటప్పుడు దుష్టశక్తులను పార ద్రోలుటకై తమతో పాటు బొగ్గు ముక్కలని తీసుకువెళ్తారు. చంటి పిల్లలు విపరీతంగా ఏడుస్తూ ఉంటే, స్థానిక మాంత్రిక, తాంత్రికుల వద్దకు తీసుకెళ్లి అంత్రాలు వేయిస్తే, ఆ బిడ్డలు ఏడుపు ఆపుతారని నమ్ముతారు.

దేవుని కృప వలన ఇప్పటివరకూ దైవ పరిచర్యకు సువార్తకు సూటియైన అవరోధాలేమీ ఎదురవ్వలేదు.


**దేవుని అద్భుత క్రియలు:** మన మొట్టమొదటి విశ్వాసి శ్రీ జోసఫ్ గారు తీవ్రమైన కాలి నొప్పి ఉండేది, దాంతో ఆయన ఏమాత్రం నడవలేకపోతూ ఉండేవారు. దైవ ప్రార్థనలతో ఆయనకు స్వస్థత చేకూరింది. ఇప్పుడాయన సంఘ పెద్దగా చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

మన మిషనరీ శ్రీ దినేష్ గారు తన కుటుంబంతో కలిసి బైక్ పై వెళుతూ ఉండగా, ఒక పెద్ద చెట్టు కొమ్మ విరిగి సరిగ్గా వారి ముందు పడింది, దేవుడు వారిని సంరక్షించి కాపాడారు. ఒకసారి శ్రీ దినేష్ గారు ఇంట్లో లేని సమయంలో ఒక విషసర్పం వారి ఇంట్లో ప్రవేశించినప్పుడు దేవుడు అత్యద్భుతంగా వారి భార్యను, చిన్న బిడ్డను ప్రమాదం నుండి కాపాడారు.

**ప్రార్థించండి:**

1. మూఢనమ్మకాలు నుండి ప్రజల విడుదలకై
2. ఉన్నత కుల, వర్గాల వారి అణచివేత నుండి నిమ్న కుల, వర్గాల వారు విడుదల పొంది, సమాజంలో పై స్థాయికి ఎదుగుటకు.
3. విశ్వాసులందరూ, అన్ని ప్రార్థనా కూడికలకు క్రమం తప్పకుండా హాజరవుటకు, ఆత్మీయంగా ఎదుటకు.
5. నల్లమడ ప్రాంతంలోని ఎక్కువ శాతం మంది ప్రజలు గురువులను ఆరాధిస్తూ ఉంటారు. వారందరూ యేసుక్రీస్తే నిజమైన దేవుడని తెలుసుకొనుటకు, ఆయనపై విశ్వాసం ఉంచి రక్షించబడుటకు.
6. చర్చిని నిర్మించడానికి తగిన స్థలం లభించుటకు.
7. మన మిషనరీ శ్రీ దినేష్ మరయ్య, వారి భార్య శ్రీమతి మేరీ ముర్ము, కుమారుడు ఆల్విన్, కుమార్తె జాయ్ సెలిన్ కొరకు. దేవుడు, తన రాజ్య విస్తరణలో ఈ కుటుంబాన్ని తన నామ మహిమార్థం వినియోగించుకొనుటకు

# ఘన రెవ డా. పాల్ స్వరూప్ గారితో సమావేశం




ఘన రెవ డా. పాల్ స్వరూప్ గారు మిషన్‌ల నిర్మాణంలో ఎంతో గొప్ప దార్శనికులు. 2025 ఆగస్టు 18 వ తారీఖున నేను వారిని ఢిల్లీలోని వారి కార్యాలయం నందు కలిసి భారతదేశంలోని ప్రతీ భూభాగాన్నీ, మరి ముఖ్యంగా ఉత్తర భారతదేశాన్ని సువార్తతో స్పృశించాలనే విస్తృత దర్శనాన్ని వారితో పంచుకున్నాను. వారు- హర్యాణ, ఢిల్లీ ప్రాంతాల్లో పరిచర్య చేస్తున్న ఎఫ్ఎంపిబి, యుఇఎస్ఐ, గిడియోన్ పరిచర్యా సంస్థలతో సన్నిహితంగా పనిచేయాలనే తన కోరికను వెలిబుచ్చారు. గొప్ప దార్శనికత, మనోభివేశం కలిగిన ఈ గొప్ప నాయకులు ఢిల్లీ బిషప్‌గా నియోగించబడటం ద్వారా దేవునికే మహిమ కలుగును గాక!

న్యూ ఇంటర్నేషనల్ వర్షన్ అంతర్జాతీయ అనువాదకుల బృందంలోని 15 మంది సభ్యుల బృందంలో వీరు కూడా ఒకరు. వీరు నిర్గమకాండం, సామెతలు, యిర్మీయా విలాపవాక్యం గ్రంథాలకు వ్యాఖ్యానాలు కూడా రచించారు. వీటితోపాటు దక్షిణ ఆసియా బైబిల్ సొసైటీ వారి పాత నిబంధనకు ఎడిటర్ గా కూడా వ్యవహరిస్తున్నారు. అంతర్జాతీయ వాక్యోపదేశకులుగా, పండితులుగా పేరుపొందిన వీరు 2022వ సంవత్సరంలో లాంబెత్ కాన్ఫరెన్స్ లో దైవ వర్తమానాన్ని అందించారు. గతంలో వీరు ఎఫ్ఎంపిబి ఉపాధ్యక్షులుగా కూడా వ్యవహరించారు. సిఎన్ఐ మరియు ఘన రెవ డా. పాల్ స్వరూప్ గారి పరిచర్య భారతదేశ ప్రజలందరిని దైవిక విలువలతో ప్రభావపరిచేందుకై మనం ఎంతగానో ప్రార్థించవలసి ఉంది.

– **జాన్ శామ్యూల్**, ఎఫ్ఎంపిబి అధ్యక్షులు




సోమవారం

**పుట్టిన రోజు**

విన్సెంట్ ప్రేమ్‌రాజ్

# జమ్మూ

## ఉధంపూర్

### అరుణ్ ఘంటా & రేణు ఘంటా

సంఘానికి క్రమంగా హాజరౌతున్న నీతూ దేవి, పూషన్ కుమార్ మరియు సోకన్‌లాల్ యొక్క మారుమనస్సును బట్టి. కొంతమంది యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. సిర్లా మరియు సక్కక్త గ్రామాలలో పిల్లల బైబిల్ క్లాసులు ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్వహించబడ్డాయి. వ్యతిరేకత మరియు హింసల మధ్య, మన మిషనరీలు మరియు విశ్వాసులకు ఆయన అద్భుతమైన రక్షణను బట్టి.

దురాత్మ బానిసత్వం నుండి రీటా దేవి విముక్తి కోసం. గత కొన్ని నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతున్న 7 ఏళ్ల పవన్ కుమార్ స్వస్థత కోసం. జరగనున్న పరిచర్యలను ప్రభువు ఆశీర్వదించాలని. దురాత్మల బానిసత్వంలో ఉన్న ప్రజల విముక్తి కోసం. బాఘట్ ప్రజా సమూహానికి చెందిన నీతు దేవి స్వస్థత కోసం. ఆమె కుటుంబం యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించునట్లు.

## అఖ్నూర్

### బిద్యుత్ కుమార్ సింగ్ & సుచిత్ర లిమ్మా

లతా గ్రామానికి చెందిన ఒక వ్యక్తి క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాడు. కోట్ చర్చిలో నిర్వహించిన సత్సంగ్‌లో 200 మంది పాల్గొని సువార్త విన్నారు. కోట్ చర్చికి చెందిన నిషా గుండెపోటు నుండి అద్భుతంగా కోలుకుంది. చాలా రోజుల ప్రార్థన తర్వాత, ప్రభువు డానియల్‌ను తన జీవనోపాధి కోసం ఒక ఆటో కొనునట్లు సహాయం చేశాడు. చాలామంది ఔట్రీచ్ పరిచర్య ద్వారా సువార్తను విన్నారు.

ప్రభువును రక్షకుడిగా అంగీకరించిన వారు తమ విశ్వాసంలో దృఢంగా ఉండటానికి. సువార్తను పంచుకోవడానికి కఠినమైన పరిస్థితులు గల జమ్మూ ప్రాంతంలో దేవుడు తలుపులు తెరవడానికి. స్థానిక ప్రజల మారుమనస్సు కొరకు. గురువులు మరియు పూర్వీకుల విశ్వాస పద్ధతులను విశ్వసించే ప్రజలు నిజమైన జీవన వెలుగును కనుగొనడానికి. కోట్ చర్చిలో తన తండ్రి సాదిక్‌ను కోల్పోయిన తాన్య మరియు ఆమె ఇద్దరు కుమార్తెల ఓదార్పు కోసం. మా మిషనరీ సుచిత్ర లిమ్మా తుంటి గాయం నుండి కోలుకునేటట్లు. ఈ ఫీల్డ్‌లో మిషనరీలకు ఇచ్చిన కొత్త బాధ్యతలో సంస్కృతి మరియు భాషకు అనుగుణంగా మారడానికి దేవుడు జ్ఞానాన్ని ఇచ్చునట్లు.

సెప్టెంబర్ 2025

2

మంగళవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి అంజన మసీహ్ సత్యప్రకాష్

## నౌషేరా

### షేక్ సుభానీ & ఎమి బాక్యా

డాంగ్రి గ్రామం నుండి యేసుక్రీస్తును తమ ప్రభువు మరియు రక్షకుడిగా అంగీకరించిన కొద్దిమంది వ్యక్తులు. ఘూయ్ చర్చిలో జరిగిన యువజన సమావేశంలో పాల్గొన్న 7 మంది యువకులలో ముగ్గురు ప్రభువును రక్షకునిగా అంగీకరించారు. నిర్వహించిన 3 విబిఎస్‌లలో 23 మంది కొత్త పిల్లలు పాల్గొని ఆశీర్వదించబడ్డారు. ఘున్య గ్రామం నుండి వచ్చిన చాలా పేదవాడైన కొత్త వ్యక్తి సరైన గృహవసతి లేనివాడు, ప్రార్థనలలో ప్రభువును వేడుకొగా, ప్రభువు వారికి ఇల్లు నిర్మించడానికి ప్రభుత్వ సహాయం అందించాడు. వెనుకబడిన పింకీ దేవి విశ్వాసంతో ప్రభువు వద్దకు తిరిగి వచ్చింది. పల్లి గ్రామం నుండి రెండు కొత్త కుటుంబాలు ఆరాధనకు క్రమంగా హాజరవుతున్నారు.

నరాల సమస్యతో బాధపడుతూ , రోజురోజుకూ బలహీనమవుతన్న సోనియల్ గ్రామానికి చెందిన మింద్రో దేవి కోలుకోవడానికి. విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల కొరకు. గుండె సమస్యతో బాధపడుతున్న గల్లి గ్రామానికి చెందిన సుందరి కోలుకోవడానికి. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన అంజలి మరియు ఆమె శిశువు ఆసుపత్రి నిర్లక్ష్యం కారణంగా అనేక సమస్యలతో బాధపడుతున్నందున త్వరగా కోలుకోవడానికి. తమ కొడుకు యొక్క తిరుగుబాటు ధోరణి కారణంగా విడిపోయిన మనోహర్ కుటుంబం తిరిగి కలుసుకోవడానికి. కవిత, హిమాంగ్, ఆకాష్, సాహిల్ మరియు చాందిని బహిరంగంగా తమ విశ్వాసాన్ని ఒప్పుకోడానికి ప్రభువు సహాయం చేయునట్లు.

## ప్రార్థన అవసరత

కేశవ్ మధ్యప్రదేశ్‌లోని మోరెనా ఫీల్డ్‌లోని ఒక చిన్న గ్రామంలో నివసిస్తున్నాడు. అక్కడ అతని కుటుంబం క్రీస్తుపై విశ్వాసం ఉంచినందుకు తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటుంది. దుష్టశక్తుల ప్రభావంతో గ్రామస్తులు వారిని అనేక హానికరమైన మార్గాల్లో ఇబ్బంది పెడుతున్నారు. వింత సంఘటనలు జరుగుతున్నాయి - వారి ఇంట్లోని వస్తువులు మంటల్లో చిక్కుకుంటాయి, ఆవు పాలు విషపూరితంగా మారుతాయి, గృహోపకరణాలు రహస్యంగా అదృశ్యమవుతాయి, విషపూరిత కీటకాలు వారి ఇంటిలోకి చొచ్చుకుపోతాయి మరియు వారి నివాసంపై రాళ్ళు కూడా విసిరి వేయబడతాయి. ఒకసారి, కుటుంబం ప్రార్థన కోసం సమావేశమైనప్పుడు, వారు ధరించిన బట్టలు కూడా అకస్మాత్తుగా మంటల్లో చిక్కుకున్నాయి. ఈ దాడులన్నిటి మధ్య కేశవ్ కుటుంబం ప్రార్థనలో మరియు విశ్వాసంలో స్థిరంగా ఉంది. తోటి విశ్వాసులుగా, దేవుడు తన ఈ కుటుంబానికి తన రక్షణను అనుగ్రహించాలని హృదయపూర్వక ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకుందాం.

సెప్టెంబర్ 2025

3

ఉపవాస ప్రార్థన దినం

బుధవారం

*పుట్టిన రోజు*

కె. ఎగలైవన్ జేమ్స్, శ్రీమతి చింగ్ హోయ్ కిం గిన్ సాన్

# హిమాచల్

## కర్సోగ్

### పవన్ కుమార్ & ప్రభాషిణి దేవి

చంపాకు డాక్టర్లు నిర్ధారించని కడుపు సంబంధిత వ్యాధితో బాధపడుతు మరియు ఆమె స్కాన్ రిపోర్ట్లు కూడా ఎంతో సంక్లిష్టంగా వచ్చిన పరిస్థితుల్లో ప్రభువు ప్రార్థనల ద్వారా ఆమెకు సంపూర్ణ స్వస్థత అనుగ్రహించాడు. దురాత్మ ప్రభావంతో నిద్రలేని రాత్రులు గడుపుతూ ఆకస్మాత్తుగా అరుస్తూ మేల్కొంటున్న దక్ష్ కు ప్రభువు విడుదలను అనుగ్రహించాడు. రూబెన్ తీవ్రమైన చర్మ అలెర్జీ సమస్య నుండి స్వస్థత పొందాడు. తన విశ్వాసం నుండి వెనక్కి తగ్గిన సప్న పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి వచ్చింది. అనేక సమస్యలు మరియు ఒడిదుడుకుల మధ్య సునీత తన విశ్వాసంలో స్థిరంగా ఉంది. విబిఎస్ పరిచర్య ద్వారా అనేకమంది ప్రభువు సువార్తను వింటున్నారు మరియు అది వారి మారుమనస్సు వైపుకు నడిపిస్తున్నది.

సప్న కుమారుడు ఆశిష్ నోటిలోని వ్యాధి నుండి స్వస్థత కోసం. విబిస్ కు హాజరైన పిల్లలు ప్రభువు పట్ల విశ్వాసం మరియు ప్రేమలో ఎదగాలని. సంజయ్ గృహంలో అందరు క్రీస్తును రక్షకునగా అంగీకరించునట్లు. దక్ష్ భావోద్వేగపరంగా మరియు ఆధ్యాత్మికంగా బలంగా ఉండటానికి. సునీత తన విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి.

## రాంపూర్

### దౌజాపావో గైట్ & ఫ్లోరెన్స్ లాంవుంగ్

టక్లెక్ చర్చికి చెందిన రాంలాల్ వంట చేస్తుండగా వంటగదిలో కుక్కర్ పేలిన ఘటనలో అద్భుతంగా రక్షించబడ్డాడు. టక్లెక్ చర్చి భవనం యజమాని మోహన్‌లాల్ కుమారుడు వినోద్ అపెండిక్స్ పగిలి కడుపులో తీవ్రమైన నొప్పి వచ్చినప్పుడు ఎటువంటి ప్రమాదం తలెత్తకుండా సకాలంలో అతనికి శస్త్రచికిత్స జరిగింది. 8 కొత్త గ్రామాలలో సువార్త పంచుకోబడింది. ఇద్దరు ప్రభువును రక్షకునిగా అంగీకరించారు. సువార్తికుడు వీరేందర్ భార్య 12 సంవత్సరాల వివాహ జీవితం తర్వాత గర్భం దాల్చింది. చర్చి నిర్మాణం కోసం భూమిని ఇవ్వడానికి అంగీకరించిన భావ్‌దీప్. 5 సంవత్సరాల అరోహి కి విజయవంతమైన అపెండిక్స్ శస్త్రచికిత్స జరిగింది.

కాలా దేవి పిత్తాశయం తొలగింపు శస్త్రచికిత్స విజయవంతం కావాలని. గత నెలల పరిచర్యలో పొందిన కొత్త పరిచయాలు వారి విశ్వాసంలో ఎదగాలని. దశాబ్దానికి పైగా విశ్వాసులగా ఉన్న కొందరు ఇప్పటికీ తమ విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలును పొందడానికి భయపడుతున్నారు. వారు తమ సామాజిక భయాలను అధిగమించాలని. అవేరిలో చర్చి నిర్మాణానికి సంబంధిత వ్యక్తులు అనుమతి కొరకు. మన మిషనరీ కుమారుడు జోయెల్ విజయవంతమైన కంటి శస్త్రచికిత్స మరియు కోలుకోవడం కోసం.




గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి మలంగ్మయి సనలుంగ్ డిటున్‌బౌ

## రెకాంగ్పీయో

### ఎ శంకర్ & దుర్గా దేవి

బహిరంగ విశ్వాస ఒప్పుకోలు కార్యక్రమానికి సిద్ధమవుతున్న వారిని బట్టి మరియు వారి కొరకు నిర్వహించబడే సిద్ధపాటు క్లాస్‌ల కొరకు. మూరాంగ్‌లోని ఒక వ్యక్తి క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. విశ్వాసుల కుటుంబాలు నిర్మల, ప్రకాష్ మరియు భగత్ చంద్ కొండచరియలు విరిగి పడిన సంఘటనలో రక్షించబడ్డారు. అమిత్ పట్సారి మరియు రాజ్ కుటుంబాలు సంఘం ఆరాధనకు క్రమంగా హాజరవుతున్నారు.

రాబోయే విబిఎస్ పరిచర్య, విశ్వాసులు మరియు యువజన శిబిరాలు ఫలవంతంగా జరగాలని. తన సొంత తల్లిని హత్య చేయడానికి కూడా ప్రయత్నించే దురాత్మచే బాధించబడుతున్న 26 ఏళ్ల దిలీప్ కుమార్ విడుదల కోసం. మన విశ్వాసులైన వీనా మరియు స్వార్తిల సురక్షిత ప్రసవం కోసం.చీలమండల గాయంతో నడవలేకపోతున్నా రాంప్యారి స్వస్థత కొరకు. శిక్షణ పొందిన మిషనరీలు ప్రకాష్ మరియు లుంఖోహావో నిబద్ధతతో పరిచర్యలో ముందుకు సాగునట్లు.

## పంజాబ్

## అహ్మద్‌ఘర్ మండి

### కృపా రక్షణ బర్రే & షకేనా ఎస్

కొంగన్వోర్ మరియు దర్యాపూర్ అనే 2 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. అక్కడ చాలామంది దేవుని వాక్యాన్ని విన్నారు, వారిలో కొందరు ప్రభువును రక్షకునిగా అంగీకరించారు. 6 కొత్త కుటుంబాలు సంఘ ఆరాధనకు హాజరు కావడం ప్రారంభించాయి. అతిసార వ్యాధితో బాధపడుతూ విషమ స్థితిలో ఉన్న 3 ఏళ్ల మీనా ప్రార్థనలు మరియు చికిత్స ద్వారా కోలుకుంది. మంత్ర విద్య ద్వారా తన వ్యాపారంలో విఫలమైనందున ఒక కొత్త వ్యక్తి ప్రార్థన కోరగా ప్రభువు మా ప్రార్థనలకు సమాధానంగా అతనికి విడుదలనిచ్చాడు.

4 కొత్త గ్రామాలలో జరగబోయే ఔట్రీచ్ పరిచర్య కోసం. మన విశ్వాసి ధర్మిందర్ కుమారుడు 12 ఏళ్ల అర్జున్ కంటి వ్యాధితో బాధపడుతుండగా స్వస్థత కొరకు. రాజ్‌కోట్ చర్చి విశ్వాసులు తమ విశ్వాసంలో మరియు వాక్యంలో బలంగా ఎదగాలని. భర్త తనను విడిచిపెట్టడం వల్ల తన ఇద్దరు పిల్లలతో ఒంటరిగా జీవిస్తున్న బీనా కోసం మరియు ఆమె భర్త తిరిగి వచ్చునట్లు. మన మిషనరీ చిన్న కుమార్తె బర్రె రాణి ఎడమ కంటి దగ్గర బొల్లికి చికిత్స పొంది స్వస్థత పొందాలని.




శుక్రవారం

*పుట్టిన రోజు*

ఆర్. ఎజకియ, ధర్మేంద్ర పరిచ్ఛా

## బుధ్లాడ

### ప్రతాప్ రహంగ్ & రష్మి ప్రావా

4 గ్రామాలలో బహిరంగ సువార్త ప్రకటన ద్వారా అనేకులు సువార్త విన్నందుకు. ఒక గ్రామంలో ప్రదర్శించబడిన జీసస్ ఫిల్మ్‌ను సుమారు 50 మంది చూశారు. మా వాలంటీర్ థామస్ పూర్తి సమయం పరిచర్యకు సిద్ధమవుతున్నాడు. తీవ్రమైన గుండెపోటు వచ్చినప్పుడు కుల్దీప్ అద్భుతంగా ప్రాణాలతో రక్షించబడ్డాడు. తన కొడుకు వివాహం కోసం సోమా రాణి చేసిన ప్రార్థనలు నెరవేరాయి. బల్బిందర్ సింగ్ కుటుంబ వివాదాలు దేవుని దయతో పరిష్కరించబడ్డాయి.

గోనియానా, సబోకే, తల్వాండి మరియు భాయ్ బాగ్గాలో పరిచర్య విస్తరణకు కొత్త సువార్తికుడు ముందుకు రావాలని ప్రార్థించండి. రాజా సింగ్, హర్మాన్ మరియు బాగి కుటుంబాలు పశ్చాత్తాపంతో ప్రభువు వద్దకు తిరిగి రావాలని. హ్యాపీ సింగ్ మరియు పూజా రాణి దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందాలని. ఒక వ్యక్తి మోసం ద్వారా రూ. 20,000 కోల్పోయిన గురుప్రీత్ సింగ్ నిరాశ నుండి బయటకు వచ్చునట్లు. ఆజాద్ మాదకద్రవ్యాల వ్యసనం నుండి విముక్తి పొందాలని మరియు అతని కుటుంబం క్రీస్తు వద్దకు రావాలని. ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ మరియు మహేంద్ర సింగ్ కుటుంబం బహిరంగంగా విశ్వాసం యొక్క ఒప్పుకోలుకు సిద్ధపడునట్లు.

## మాల్వా రీజియన్

### రాజేంద్రన్ జె & హన్నా మేరీ

ఈ రీజియన్‌లోని ఇంద్‌గఢ్ మరియు కిషన్‌పురా గ్రామాలను సువార్తతో చేరుకున్నందుకు. ఖాసాలో చిన్న ప్రార్థనా సమూహాలు ప్రారంభించబడ్డాయి. అమృత్‌సర్ ఫీల్డ్‌లోని నాథుపుర మరియు గాంధీనగర్‌లలో చిన్న ప్రార్థనా సమూహాలు ప్రారంభించబడ్డాయి. ఖాసా సమాజానికి ఆరాధనకు కూడుకోడానికి ప్రభువు తగిన స్థలాన్ని అందించాడు . సికేందర్ సింగ్ భార్య మరియు సుఖ్‌వీర్ కౌర్ దురాత్మ ప్రభావం నుండి స్వస్థత మరియు విడుదల పొందారు. బిందు శరీర వాపు నుండి మరియు చిందర్ మైగ్రేన్ సమస్య నుండి స్వస్థత పొందారు.

మోగా ఫీల్డ్‌లోని ధరంకోట్ సంఘం కోసం సిడిసి ప్రారంభించడానికి తీసుకున్న ప్రయత్నాలు విజయవంతం కావాలని. చర్మ సమస్యతో బాధపడుతున్న నిక్, పక్షవాతంతో బాధపడుతున్న ములాన్ గ్రామానికి చెందిన రాణి కౌర్, గత 20 సంవత్సరాలుగా నడవలేని నాగల్ గ్రామానికి చెందిన కిరణ్ స్వస్థత కోసం. పరంజీత్ మరియు బటాలా ఫీల్డ్‌లోని విశ్వాసులలో మాదకద్రవ్యాల అమ్మకాలను ఆపడం కోసం. విశ్వాసులను గందరగోళపరిచే స్వతంత్ర పాస్టర్ల యొక్క మతవిశ్వాశాల బోధన ద్వారా విశ్వాసులు ప్రభావితమవకుండునట్లు.

సెప్టెంబర్ 2025
6
శనివారం

**పుట్టిన రోజు**
షేక్ సుభాని

# ఉత్తరాఖండ్

## నానక్‌మట్ట

### రామసామి & ఆంథోని రాజం

అంకిత, వినయ్ మరియు అమిత్ ప్రార్థనలకు ప్రతిస్పందనగా వారికి మంచి ఉద్యోగం లభించినందుకు. ప్రార్థనలకు ప్రతిస్పందనగా అమృత్ సింగ్ తీవ్రమైన తుంటి నొప్పి నుండి స్వస్థత పొందుకున్నాడు. ఏంజెల్ ప్రార్థనల ద్వారా న్యుమోనియా యొక్క తీవ్రమైన పరిస్థితి నుండి స్వస్థపరచబడింది. శస్త్రచికిత్స తర్వాత గర్భాశయంలో వాపు నుండి సంగీత స్వస్థత పొందింది.

స్థానిక గురుద్వారా కమిటీ బెదిరింపుల కారణంగా హరయా గ్రామంలోని విశ్వాసులు ఆరాధన రావడం మానేశారు మరియు బైబిళ్లను కూడా తిరిగి ఇచ్చారు. సువార్తను వ్యతిరేకించే వారు పశ్చాత్తాపపడి మన ప్రభువు ప్రేమను రుచి చూడాలని. దురాత్మ ప్రభావంతో ఉన్న సింగ్ విముక్తి పొందాలని. వివిధ వ్యాధులతో బాధపడుతున్న మా మిషనరీ భార్య స్వస్థత పొందాలని. డియోరి గ్రామానికి చెందిన చర్చి పెద్ద సత్వీర్ సింగ్ మరణం కారణంగా, అతని కుటుంబ సభ్యులు ఆరాధన సేవ జరగకుండా ఆపారు. ప్రభువు కుటుంబ సభ్యుల హృదయాలలో పని చేయడానికి మరియు ఆరాధన తిరిగి ప్రారంభించబడడానికి.

## దినేష్‌పూర్

### శివ కుమార్ & సుశీల మారక్

వారిపై వచ్చిన తప్పుడు ఆరోపణల నుండి ధేజాబైజియాకు చెందిన కుల్వంత్ మరియు మకాన్ సింగ్ లకు వారి కుటుంబ సభ్యుల హృదయపూర్వక ప్రార్థనల ద్వారా దేవుడు విముక్తిని ఇచ్చినందుకు. మా విశ్వాసి కొడుకు వాహనం పూర్తిగా దెబ్బతిన్న ప్రమాదంలో అతని ప్రాణాలను కాపాడినందుకు. ధర్మ భాయ్ తన జీవనోపాధి కోసం ఒక దుకాణాన్ని తెరవగలిగాడు.

ధేజాబైజియా గ్రామంలో సంఘ ఆరాధనకు తగిన స్థలం కొరకు. పక్షవాతం వచ్చినప్పటికీ ప్రార్థన సమావేశాలకు హాజరవుతున్న ముక్తార్ సింగ్ కోసం, గొంతులో తిత్తి కారణంగా తినలేని 10 ఏళ్ల బాలుడు అగాగస్ కోసం మరియు ప్రమాదంలో గాయపడిన అమర్‌పీత్ సింగ్ కోసం స్వస్థత కోసం.

సెప్టెంబర్ 2025

7

ఆదివారం

# రాజస్థాన్

## తప్పుకరా

### జాన్సన్ తమిళసెల్వన్ (రిటైర్డ్) & రాజమ్మాళ్ జాన్సన్;

### డేనియల్ మార్వెల్ రాజ్ & జెబసిలి

దేవుని వాక్యాన్ని ప్రకటించడంలో మరియు బైబిల్ అధ్యయనం నిర్వహించడంలో చర్చి పెద్దలకు శిక్షణ ఇవ్వగలిగాము. రవీందర్ విద్యుత్ షాక్‌కు గురైనప్పుడు అద్భుతంగా రక్షించబడ్డాడు. మిషనరీ జెబసిలి నిర్వహించిన బైబిల్ అధ్యయనం అనేక అడ్డంకుల మధ్య ముందుకు సాగుతోంది. దురాత్మ ప్రభావం నుండి ఈశ్వర్‌సింగ్ విముక్తి కోసం. సీమా భర్త తన కార్యాలయంలో క్రింద పడి తీవ్రంగా గాయపడినప్పుడు, మా మిషనరీ విశ్వాసులతో కలిసి ప్రార్థించగా అతడు స్వస్థతను పొందాడు. సీమా మరియు ఆమె కుటుంబం యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు.

మేఘువాల్ సమాజ ప్రజా సమూహం క్రీస్తుపై విశ్వాసంలో బలంగా ఉండటానికి. మన ప్రభువు ప్రేమను రుచి చూడటానికి. పరిచర్యను అడ్డుకోవడానికి ప్రణాళికలు రూపొందించే వారి కొరకు. ప్రమాదం కారణంగా తలలో రక్తం గడ్డకట్టిన సోను సింగ్ స్వస్థత కొరకు. బ్రిజ్‌మోహన్ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలి. రాయ్ సిక్కు సమాజానికి చెందిన కిషన్ సింగ్ తగిన జీవిత భాగస్వామిని ప్రభువు దయచేయునట్లు. నీమ్‌చంద్ క్రీస్తు యేసులో శాంతిని పొందాలని. మూడు తాలూకాలలో విశ్వాసులు లేని ఖైర్తాల్ జిల్లాలో మా పరిచర్య విస్తరణ కోసం.

## ఉదయపూర్

### ఆశిష్ కుమార్ & సవితా దేవి;

### బిజులాల్ & స్టెఫీ

3 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. 15 మందిని క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. వాసాల మరియు లోడిమాద్రి గ్రామాలలో విశ్వాసుల శిబిరం నిర్వహించబడింది మరియు మరో 4 గ్రామాలలో మహిళల సమావేశం నిర్వహించబడింది. రమిల, హక్రీ మరియు శారద సాతాను దాడుల నుండి పొందిన విముక్తి పొందారు. తార మరియు అరుణ మూత్రపిండాల్లో రాళ్ల నుండి స్వస్థత పొందారు. లక్ష్మణ్ మరియు పింజు కుటుంబాలు ఇటీవల ఆరాధనకు క్రమంగా వస్తున్నారు. పర్ణికి ఒక బిడ్డ పుట్టింది.

రాజస్థాన్‌లోని భిల్ ప్రజా సమూహంలోని విశ్వాసులు తమ విశ్వాసంలో బలంగా ఉండటానికి. హింసించబడుతున్న బోర్మల్ మరియు కలివాస్ గ్రామాల విశ్వాసులు వారి విశ్వాసంలో స్థిరపడటానికి. సుశీల్ స్వస్థత కోసం. గోద్రాకు రక్తహీనత మరియు టిబి వ్యాధి నుండి స్వస్థత కొరకు. గర్భస్రావాలు జరిగిన లీల , నీనా మరియు సోనియాలకు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు. సుందర్, భాగు, జలం, శివ, భీమ్‌రాజ్ మరియు ప్రేమ్ చంద్ర రక్షణ కొరకు, అప్పుల నుండి మద్యపాన బానిసత్వం మరియు చెడు అలవాట్ల నుండి విముక్తి పొందాలని. ఫలాసియా మరియు గోగుండ తాలూకాలలో సువార్తకు ద్వారాలు తెరువబడునట్లు.

ఆనందంగా ఆరాధించాలని. అన్మోల్, షాలు మరియు అరుణ్ దురాత్మబారి నుండి విముక్తి పొందాలని. సాయుధ దళాలలో ప్రవేశం పొందిన మనీష్ మరియు అతని కుటుంబసభ్యుల రక్షణ కొరకు.

సెప్టెంబర్ 2025

**8**

సోమవారం

# ఢిల్లీ

## పట్పార్‌గంజ్

### జాన్ డేవిడ్సన్ & ఎస్తేర్

ఆరాధనకు కొత్తగా ముగ్గురు పరిచయస్తులు వస్తున్నారు. చంద్రవతి మరియు సావిత్రి కుటుంబాలు వారి బంధువుల నుండి వ్యతిరేకత ఉన్నప్పటికీ వారి విశ్వాసంలో దృఢంగా ఉన్నారు. చిన్న గాయాలతో పెద్ద ప్రమాదం నుండి తప్పించుకున్న సుధపై అద్భుత రక్షణను బట్టి. వారి ప్రార్థనా మందిర సమూహాలలో ఆసక్తిగా పాల్గొని హృదయపూర్వకంగా ప్రార్థించే యువకులు మరి యు పెద్దవారిని బట్టి.

తిరిలోక్‌పురి చర్చి వీధిలో అడ్డంకులు కలిగి ంచే యువత పశ్చాత్తాపపడి రక్షింపబడాలని. బహిరంగ విశ్వాస ఒప్పుకోలుకు సిద్ధంగా ఉన్నవారు ఆత్మీయంగా బలపడుతూ వారి బంధువుల నుండి వచ్చే వ్యతిరేకతను అధిగమించడానికి. పురుషులు కూడా ఆరాధన సేవలలో పాల్గొని

# ఉత్తర ప్రదేశ్

## రానియా

### అనిల్ కుమార్ & కవిత

తమ సెలవులను ముగించుకుని సురక్షితంగా తమ మిషన్ ఫీల్డ్‌లకు తిరిగి వచ్చిన మిషనరీలను బట్టి. క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన కొద్దిమంది వ్యక్తులను బట్టి. నైట్ షిఫ్ట్ చేస్తున్నప్పుడు ప్రమాదంలో చేయి తెగిపోయిన అమిత్ ప్రార్థనల ద్వారా సరైన చికిత్స మరియు శస్త్రచికిత్సతో, అతని చేయి పునరుద్ధరించబడింది మరియు దేవుని కృపతో పూర్తి స్వస్థతను పొందాడు.

నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న మన నూతన విశ్వాసి నరేందర్ దైవిక స్వస్థత పొందాలని. దురాత్మచే హింసించబడి మానసిక నిరాశతో బాధపడుతున్న సంగీత మరియు ధాయలకు విముక్తి కోసం. కడుపు మరియు పక్కటెముకలలో నొప్పితో బాధపడుతున్న మన మిషనరీ కవిత ప్రభువు నుండి స్వస్థత పొందాలని.

**సెప్టెంబర్ 2025**

**9**

మంగళవారం

### పుట్టిన రోజు

శ్రీమతి యేసురితినం త్యాగరాజన్,
అనిల్ కుమార్ బిసోయ్, రూబెన్ టుడు, శ్రీమతి రాణి
సుకాంతో సింగ్, ఎం. జీవనందం,
శ్రీమతి రంథే నయనాబెన్ దేల్జిభాయ్

## భర్తన

### రాజన్ ఎస్ & జెబమలర్ ఎస్

బచ్చెడ గ్రామానికి చెందిన అమన్ దురాత్మబారి నుండి విముక్తి పొందినందుకు. ముర్కా గ్రామానికి చెందిన పియూష్ చికెన్ పాక్స్ నుండి స్వస్థత పొందింది. వంటగదిలో ప్రెషర్ కుక్కర్ పేలినప్పుడు మంజుపై దేవుని రక్షణను బట్టి . బైసోలాలి గ్రామానికి చెందిన సాథ్వతి పొందిన రక్షణను బట్టి. ముర్చా చర్చిలో సిడిసి ప్రారంభించడానికి సానుకూల వాతావరణం కోసం మరియు వారి పిల్లల అభ్యున్నతికి సంబంధించిన గ్రామస్తుల చురుకైన మద్దతు కోసం.

సపేరా తెగ పిల్లల అభ్యున్నతికి సిడిసి తీసుకున్న ప్రయత్నాలు ఫలించాలని. మా స్థానిక సువార్తికుడు శ్యాంసుందర్‌పై మోపబడిన కేసు మరియు మేఘనా చర్చిపై కేసు యొక్క అనుకూల మైన ముగింపు కోసం. సుమన్, సవిత, రూబీ మరియు కంపుట్ లకు సురక్షితమైన డెలివరీ కోసం. మనీషా, మధు, మమత మరియు ప్రియాంక బిడ్డలతో ఆశీర్వదించబడాలి. కామిని, సంధియా మరియు కోలులకు మంచి క్రైస్తవ జీవిత భాగస్వాముల కొరకు. ప్రస్తుతం వ్యతిరేకత కారణంగా ఆగిపోయిన మడోక్ చర్చి ఆరాధన సేవ త్వరలో తిరిగి ప్రారంభించబడాలని మరియు వ్యతిరేకించే వారి పశ్చాత్తాపం కొరకు.

## ఖిలోర్

### లాల్ కిషోర్ ముర్ము & మార్తా సోరెన్

మిర్గావ్‌లో కొత్తగా ప్రారంభమైన ఆరాధన సేవలో 20 మంది వ్యక్తులు ఆనందంగా పాల్గొంటున్నారు . ఖిలోర్ మిషన్ ఫీల్డ్‌లో సువార్త ప్రకటనకై చర్చి పెద్దలు మరియు విశ్వాసులు ఆసక్తిని కనబరుస్తున్నారు. శారీరకంగా బలహీనంగా ఉన్న విశ్వాసులను బలపరిచిన ప్రభువును బట్టి.

ఆరాధన సేవలో కొత్తగా చేరిన వారు క్రీస్తు యేసుపై రక్షణాత్మక విశ్వాసానికి రావాలని. మిర్గవ్‌లో కొత్తగా ప్రారంభించబడిన ఆరాధన సమూహం యొక్క ఆటంకం లేని పెరుగుదల కోసం. గత 20 సంవత్సరాలుగా పిల్లల కోసం తీవ్రంగా ప్రార్థిస్తున్న రాజ్‌రాణి మరియు రమాకాంత్ దంపతులపై ప్రభువు దయ కోసం వారి ప్రార్థనకు సమాధానం కొరకు.




ఉపవాస ప్రార్థన దినం

బుధవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి సప్నా ఓం ప్రకాష్

## గోండా బాలుర హాస్టల్

### ఓం ప్రకాష్ గుప్తా & తుంపా

నగ్మా సురక్షితమైన ప్రసవం ద్వారా మగబిడ్డకు జన్మనిచ్చింది. విద్యారాం భార్య అర్చన ప్రార్థనల ద్వారా దురాత్మబారి నుండి విముక్తి పొందింది. మా చర్చి విశ్వాసులు వారి గ్రామంలోని బంధువులు మరియు పొరుగువారికి సువార్తను పంచుకోవడంలో మరియు ఆసక్తి ఉన్నవారిని చర్చి ఆరాధనకు తీసుకురావడంలో చురుకుగా వ్యవహరిస్తున్నారు. మా పూర్వ విద్యార్థులలో ఒకరు ప్రస్తుం హాస్టల్‌లోని ఒక బిడ్డకు మద్దతు ఇస్తున్నారు.

ఆరాధన సేవలకు గుంపులుగా వచ్చే గింజల సమాజం ప్రజలు క్రీస్తు యేసుపై రక్షణ విశ్వాసం వైపు నడిపించబడాలని. లక్నో హైకోర్టులో విచారణలో ఉన్న గోండా చర్చి భూమి కేసు మాకు అనుకూలంగా రావాలని. హాస్టల్ పిల్లలు విద్యాపరంగా మరియు మంచి విశ్వాసంతో ఎదగాలని. మా పిల్లల కుటుంబ సభ్యుల రక్షణ కోసం. హాస్టల్ పిల్లలలో ఒకరిని స్పాన్సర్ చేస్తున్న అబ్బాయి మారుతి కంపెనీలో ఉద్యోగం పొందాలని ప్రార్థిస్తున్నాడు, తద్వారా అతను ఇంకొకరికి కూడా స్పాన్సర్ చేయడానికి సిద్ధపడుతున్నాడు. మా హాస్టల్ పిల్లలు, మా మిషనరీలు మరియు సిబ్బంది భద్రత మరియు రక్షణ కోసం.

## ఝుంఝుక్

### పుమ్మోంచిన్ & లంచింగ్

ఒక కొత్త గ్రామంలో ఎటువంటి అడ్డంకులు లేకుండా సువార్త ప్రకటించబడింది. వ్యతిరేకతల మధ్య, ఒకరోజు సమావేశాలు, అన్వేషకుల సమావేశం, ఔట్రీచ్ మరియు ఫాలోఅప్ పరిచర్య నిర్వహించబడ్డాయి. ఝుంఝుక్‌లోని భోలానగర్ చర్చిలో సోల్ విన్నర్స్ క్యాంప్ మరియు ఎల్డర్స్ శిక్షణ విజయవంతంగా నిర్వహించబడ్డాయి. 6 మంది వ్యక్తులు క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు మరియు విశ్వాసుల సమూహంలోకి చేర్చబడ్డారు.

భోలానగర్ చర్చి పునరుద్ధరణ పనులు, కంచె వేయడం, పెయింటింగ్ మొదలైనవి పూర్తి కావడానికి మరియు అవసరమైన ఆర్థిక సహాయం కోసం. రూరా చర్చికి త్వరలో విద్యుత్ కనెక్షన్ లభించాలి. రిజిస్ట్రేషన్ కోసం హామీ ఇవ్వడానికి పెద్దలలో ఒకరు ముందుకు రావాలని. మిషనరీలు, స్థానిక సువార్తికులు మరియు తరచుగా వ్యతిరేకతను ఎదుర్కొనే విశ్వాసుల భద్రత కోసం మరియు ప్రభువులో బలంగా ఉండటానికి. వచ్చే క్లిష్ట పరిస్థితులను వారు పరిశుద్ధాత్మ సహాయంతో ధైర్యంగా ఎదుర్కొనటానికి.

**సెప్టెంబర్ 2025**

# 11

గురువారం

***పుట్టిన రోజు***

శ్రీమతి కషేలి సీమ యాక్టో చోపి, మెర్సీ ఎం.ఎచ్. చౌసి

## కాన్పూర్ రీజియన్

### మోంగ్వాయి ఫోం & నిషా

క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించి, తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్న వారిని బట్టి. కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. మా మిషనరీ సమరేంద్ర సింగ్ తుండ్ల మిషన్ ఫీల్డ్‌కు చేరుకుని పరిచర్యను ప్రారంభించారు. పక్షవాతంతో బాధపడుతున్న భాగ్యనగర్ ఫీల్డ్‌కు చెందిన మునులాల్ ప్రార్థనల ద్వారా స్వస్థత పొందాడు. రూతల్ గ్రామానికి చెందిన శ్యాంకుమార్ దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందాడు.

హింస కారణంగా ప్రస్తుతం జైలులో ఉన్న మన సువార్తికుడు ధరంవీర్, విజయ్ సింగ్, సర్వన్ సింగ్ మరియు మహార్వీర్ సింగ్ విడుదల కావాలని. బైసోలి చర్చిలో ఆరాధన నిర్వహించవద్దని పోలీసులు హెచ్చరించారు. భోలానగర్ చర్చి పునరుద్ధరణ విజయవంతంగా పూర్తి కావాలని. 20 సంవత్సరాల వివాహ జీవితం తర్వాత రమాకాంత్ కుటుంబం ఒక బిడ్డతో ఆశీర్వదించబడాలని. అలీగంజ్ విశ్వాసులు హింసల మధ్య తమ విశ్వాసంలో దృఢంగా నిలబడాలని.

## సికంద్రా

### వసావ పచియాభాయ్ & సవితాబెన్

విశ్వాసులుగా మారి సంఘ ఆరాధనకు వస్తున్న వారిని బట్టి. రెండు గ్రామాలలో సువార్త ప్రకటన జరిగింది. మన విశ్వాసుల ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం 2 విశ్వాసులు మరియు 3 మహిళా శిబిరాలు నిర్వహించబడ్డాయి. సర్ధా పొందిన రక్షణను బట్టి మరియు అనారోగ్యం నుండి కుసుం పొందిన స్వస్థతను బట్టి. విశ్వాసులు సాగు కోసం వరి నాటూరు మరియు ఇతర పంట విత్తనాల ను కూడా నాటగా ప్రభువు మంచి వర్షాన్ని అనుగ్రహించునట్లు. దోరాపూర్ గ్రామానికి చెందిన రజని పొలంలో పని చేస్తున్నప్పుడు పాము కాటుకు గురి కాకుండా రక్షించబడింది.

నీతా, కిషన్‌లాల్ కుటుంబం మరియు రంజిత్ రక్షణ కోసం. సత్సంగ్‌కు హాజరైన వారి కోసం. సాలెంపూర్ , ఖోజాఫూల్ మరియు గౌరయపూర్ గ్రామాలలోని వారి సువార్త మంచి స్పందిస్తూ రక్షణ వైపుకు నడిపించబడునట్లు. కుటుంబ వివాదాలకు సంబంధించి కేసులు ఉన్న మన విశ్వాసులలో కొంతమంది క్రీస్తులో జ్ఞానంతో వాటిని పరిష్కరించుకోడానికి. రాబోయే విశ్వాసుల శిక్షణ, చర్చి పెద్దల శిక్షణ మరియు యువత శిక్షణ ఆశీర్వాదకరంగా జరుగునట్లు.

**సెప్టెంబర్ 2025**

# 12

శుక్రవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి మాబెల్ క్రిస్టోఫర్,
శ్రీమతి ఇర్గర్ రేష్మా మారుతి

# మధ్యప్రదేశ్

## భిండ్

### జెబ కుమార్ & జయంతి గ్రేస్

రాంవీర్ మరియు కన్వర్ కుటుంబాలు రోడ్డు ప్రమాదం నుండి ఆయన అద్భుతంగా రక్షించబడ్డారు. కొత్త విశ్వాసుల శిక్షణ విజయవంతంగా నిర్వహించబడింది. చర్చిలో క్రమం తప్పకుండా నిర్వహించబడుతున్న బైబిలు అధ్యయనంలో చాలామంది పాల్గొంటున్నారు. అన్వేషకుల శిబిరం మరియు రాత్రి సమావేశాలు సజావుగా మరియు క్రమంగా నిర్వహించడబడుతున్నాయి. ప్రార్థనలకు ప్రతిస్పందనగా రాంవీర్ కడుపు వ్యాధి నుండి స్వస్థత పొందాడు.

వరదల వల్ల ప్రభావితమైన వారికి ప్రభుత్వ సహాయం మరియు పథకాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా అందేటట్లు. సురేష్‌దితార్కపుర గ్రామంలో ప్రార్థనా బృందం వెంటనే ప్రారంభించబడటం కోసం. సుమీర్ – రాణి మరియు ఆంద్రియాస్ – రేణు కుటుంబాలలో దైవిక శాంతి నెలకొనడం కోసం. లాహెూర్ మరియు పూప్ గ్రామాలలో నిబద్ధతతో పరిచర్య చేసే యువ మిషనరీలను ప్రభువు లేవనెత్తడం కోసం. తండ్రిని కోల్పోయిన కమలేష్ కుటుంబానికి దైవిక ఓదార్పు కోసం.

## ఖర్గోన్

### బినిత్ ప్రసాద్ & అమోజిత నాయక్

తీవ్రమైన హింసల మధ్య 15 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన వ్యక్తులను బట్టి. విశ్వాసులు మరియు చర్చి పెద్దల సహాయంతో, అనేక గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య జరుగుతోంది. తీవ్రమైన వాపు మరియు కాళ్ళ నొప్పితో బాధపడుతున్న మోతీరాం ఉపవాసం మరియు ప్రార్థనల ద్వారా స్వస్థత పొందాడు. గొంతు నొప్పి నుండి నర్సింగ్ బాయి మరియు ప్రార్థనలకు ప్రతిస్పందనగా కంటి వ్యాధితో బాధపడుతున్న షారు స్వస్థత పొందారు. షిలోడియా గ్రామానికి చెందిన నిషా కు సురక్షితమైన ప్రసవం జరిగినందుకు.

కాలు మీద యాసిడ్ చిందటం వల్ల పెద్ద గాయమైన మనీష్ స్వస్థత పొందాలని. క్రైస్తవ యువత దైవభక్తి గల జీవిత భాగస్వాములను కనుగొనగలగాలి. రొమ్ములో కణితి నుండి మంగ్లీ మరియు ఛాతి నొప్పి నుండి హరిమంజి స్వస్థత పొందాలని. దురాత్మ ప్రభావం నుండి నేహా విముక్తి పొందాలని. తరచుగా స్పృహ కోల్పోయే పిస్కీ భాయ్ యొక్క ఒక సంవత్సరం వయసున్న శిశువుకు అద్భుతమైన స్వస్థత పొందాలని.

సెప్టెంబర్ 2025
**13**
శనివారం

## ధుల్కోట్ / నేపానగర్
### గోపీకృష్ణన్ ఎం & మేనగ

11 కొత్త గ్రామాలలో 390 మంది వ్యక్తులు సువార్త విన్నారు. కొద్దిమంది క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. 4 గ్రామాలలోని 10 వీధుల్లో సువార్త ప్రకటించబడింది మరియు గృహ సందర్శనలు కూడా జరిగాయి. వ్యతిరేకత కారణంగా నిలిపివేయబడిన జాబ్టి గ్రామంలో ఆరాధన తిరిగి ప్రారంభించబడింది. జలంధ్ర గ్రామంలో కొత్తగా ప్రారంభించబడిన బైబిల్ అధ్యయనం క్రమంగా కొనసాగుతుంది మరియు కొత్త వ్యక్తులు కూడా వస్తున్నారు. నేపా నగర్‌లోని 3 ప్రదేశాలలో విబిఎస్ నిర్వహించబడింది. 4 గ్రామాలలో ప్రదర్శించబడిన జీసస్ ఫిల్మ్ ను 98 మంది వీక్షించారు. బమ్లాపట్ గ్రామంలో సత్సంగ్ నిర్వహించబడగా 168 మంది పాల్గొన్నారు.

చిరోండైమల్ గ్రామానికి చెందిన ప్రమీల మరియు సెర్బాద్ గ్రామానికి చెందిన దట్టి, రైకు దురాత్మ ప్రభావం నుండి విముక్తి కోసం. కాలు వాపు మరియు నిద్రపోలేక బాధపడుతున్న కాళి స్వస్థత పొందడానికి. పట్టిధానా, బమ్లాపట్, గూన్‌బెడ, బజ్యఫత, జిర్పంగిరియా మరియు రోగ్డి క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి. 4 గ్రామాలలో జరగబోయే పిల్లల శిబిరం ఆశీర్వాదంగా ఉండటానికి.

## అస్సాం
## గోహ్పూర్
### నాథన్ కుమార్ బెబర్టా & నిరుపోమా

మోథియా సొరైబరి గ్రామంలో సువార్త ప్రకటించబడింది. 45 మంది యువకులు, యువజన సమావేశంలో పాల్గొని ఆశీర్వదించబడ్డారు. రెండు గ్రామాలలో రాత్రి సమావేశాలు మరియు 9 ప్రదేశాలలో పిల్లల బైబిల్ తరగతులు దేవుని కృపతో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

కొత్త గ్రామాలలో సువార్తను పంచుకోవడానికి తీసుకున్న ప్రయత్నాలను ప్రభువు ఆశీర్వదించునట్లు. చర్చి పెద్దలు మరియు స్వచ్ఛంద సేవకులు పరిచర్యలో ఉత్సాహంగా పాల్గొనడానికి. ప్రతిరోజూ విశ్వాసుల ఆధ్యాత్మిక వృద్ధి కోసం. జమ్మూగురి గ్రామంలో చర్చి నిర్మాణ పనులను ఆపడానికి మరియు ఉన్న చర్చి భవనాన్ని కూల్చివేసేందుకు ప్రయత్నిస్తున్న వారి పశ్చాత్తాపం కోసం మరియు వారి కఠినమైన హృదయాలు ప్రభువుచే తాకబడటానికి.

సెప్టెంబర్ 2025

# 14

ఆదివారం

*పుట్టిన రోజు*

ఎం. జాన్ డేవిడ్

# బీహార్

## రాణిగంజ్

### అనంతన్ ఎం & నిషా

సాంబు రాజక్ - సుప్రా కుటుంబం యొక్క ప్రార్థనలకు సమాధానంగా ప్రభువు వారిని ఒక ఆడపిల్లతో ఆశీర్వదించడాడు. చోటి రిషి కుటుంబం ఒక మగబిడ్డతో ఆశీర్వదించబడ్డారు. బలువా, సిమ్మా, రైగా మరియు సిక్కి గ్రామాలలో నిర్వహించిన ఫాలోఅప్ పరిచర్యను బట్టి టైఫాయిడ్ నుండి రతిక పొందిన స్వస్థతను బట్టి.

కామెర్లతో బాధపడుతున్న రాంవిలాస్ రిషి కుమార్తె అన్నిక స్వస్థత కోసం. కబయా గ్రామంలో కొత్త ఆరాధన సమూహం ప్రారంభం కోసం. పంజాబ్‌కు పని కోసం వలస వచ్చిన మన విశ్వాసుల ఆధ్యాత్మిక మరియు శారీరక రక్షణ కోసం. మన చర్చి ఆరాధన సేవకు క్రమం తప్పకుండా హాజరయ్యే మాండోష్ కుటుంబం రక్షణ కొరకు.

# జార్ఖండ్

## అమలాగాచి

### గజెన్ చంప్రామరీ & రోషిల

పరిచర్యలో మంచి పురోగతి కోసం మరియు సాగు కొరకు సమృద్ధిగా వర్షపాతం కోసం. విషపూరిత పాము కాటు వలన 12 రోజుల ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్న లూఖా మాల్టో ను బట్టి. మా చర్చి పెద్ద గాబ్రియేల్ మాల్టో కుమారుడు సంజయ్ మాల్టో తీవ్రమైన అనారోగ్యం నుండి పొందిన స్వస్థతను బట్టి.

ప్రార్థన: స్థానిక గురువుల వలన పరిచర్యకు ఎదురవుతున్న ఆటంకాలు తొలగిపోవునట్లు. అపరిశుభ్రమైన జీవన పరిస్థితుల కారణంగా తరచుగా మలేరియా, కామెర్లు, టైఫాయిడ్ మరియు టిబితో బాధపడుతున్న మన విశ్వాసుల ఆరోగ్యం కోసం. వంతెన లేని నది ద్వారా మార్గం విభజించబడినందున ప్రధాన రహదారితో సురక్షితమైన అనుసంధానం లేని చాంగ్‌డంగా గ్రామ ప్రజల రక్షణ కోసం. వివాహమైన 12 సంవత్సరాల తర్వాత గర్భం దాల్చిన శామ్యూల్ భార్య యొక్క సురక్షిత ప్రసవం కోసం. ధరణి చర్చి సమాజం యొక్క ఐక్యత కోసం మరియు చర్చి పెద్ద మరణం తర్వాత నోడి చర్చి సమాజాన్ని నడిపించడానికి తగిన వ్యక్తి కొరకు.




సోమవారం

### పుట్టిన రోజు

వసావ భాంగ్‌సింగ్ మౌర్య, ఎ.వై. పాల్ దయాసింగ్, శ్రీమతి సావిత్ర కుమార్, శ్రీమతి ఇమ్మానుయేల్ తిలక్, సలోమి మాల్టో

## గంగుపడ మిరాకిల్ గర్ల్స్ హాస్టల్

### ఎవెలిన్ పకియా & ఎస్తేర్ సావిత్రి

పిల్లల కోసం కొత్తగా నిర్మించిన వసతి గృహం దేవుని మహిమ కోసం ప్రతిష్ట చేయబడింది. వర్షాకాలంలో మలేరియా, టైఫాయిడ్, కలరా వ్యాప్తి మధ్య పిల్లలు మరియు సిబ్బందిపై ప్రభువు రక్షణను బట్టి. 6 నుండి 10వ తరగతి వరకు పిల్లలకు నిర్వహించిన రిట్రీట్ ద్వారా ఆశీర్వదించబడ్డారు.

అనిత తల్లి, లలిత తండ్రి మరియు మనీలా మామ ప్రమాదంలో ఫ్రాక్చర్‌యైనందున ప్రభువు వారిని స్వస్థపరచునట్లు. ఇక్కడ చదువుతున్న 350 మంది పిల్లలను చూసుకోవడానికి తగినంత సిబ్బందిని నియమించబడునట్లు. చాలామంది పిల్లల తల్లిదండ్రులు విడిగా జీవిస్తున్నందున దాని ప్రభావం పిల్లలపై ఉన్నది. బబిత, మార్సెలా మరియు సరిత తల్లిదండ్రులు తిరిగి కలవాలని. చాందిని తండ్రి మానసిక నిరాశ నుండి స్వస్థత పొందాలని. మాథ్స్, ఇంగ్లీష్ మరియు సైన్స్‌లో విద్యాపరంగా ఇబ్బంది పడుతున్న బలహీన విద్యార్థులు దైవిక జ్ఞానాన్ని పొందాలని మరియు మెరుగుపరచడానికి మరిన్ని ప్రయత్నాలు చేయగలుగునట్లు.

## పశ్చిమ బెంగాల్

## ఇటాహార్

### అస్తాబన్ ఆదిత్య & మణిని బెబర్తా

బిర్కై , మాంగ్డా మరియు కడువా గ్రామాలకు చెందిన 7 మంది వ్యక్తులు యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. అబ్జిత్ మార్డి కుటుంబానికి ప్రభువు ఒక బిడ్డను ఇచ్చి ఆశీర్వదించాడు. మన స్థానిక సువార్తికుడు బెంజమిన్ హెంబ్రోమ్ తండ్రి అంత్యక్రియలు సజావుగా నిర్వహించబడ్డాయి. బిశ్వజిత్ ముర్ము మరియు రాజన్ ముర్ము తమ పరిచర్య శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. మేఘా సోరెన్, నివై మార్డి మరియు జోవన్నాలకు లభించిన తమ అనారోగ్యం నుండి లభించిన స్వస్థతను బట్టి.

కొత్త విశ్వాసులు తమ విశ్వాసంలో మరియు సాక్ష్య జీవితంలో స్థిరంగా ఉండటానికి. కెన్యా బెస్రా, జల్పే సోరెన్, జోబా ముర్ము, మెనాషి సోరెన్, పయోల్ మార్డి మరియు కోజోలి సోరెన్ కుటుంబాలు యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా స్వీకరించడానికి. కబీరాజ్ ముర్ముకు టిబి నుండి స్వస్థత కోసం. లుకి బెస్రా మరియు సోనోడి కిస్కు ల సురక్షితమైన ప్రసవం కోసం శ్వాస సమస్యలతో బాధపడుతున్న కంజు ముర్ము మరియు చర్మ వ్యాధితో బాధపడుతున్న మట్టి హన్స్‌డా స్వస్థత కొరకు.

సెప్టెంబర్ 2025

**16** మంగళవారం

## పుట్టిన రోజు

శ్రీమతి హీనా కుమారి గంసాల్వేస్

## జంబాని

### ఎఫ్రాయిం మల్లి & ప్రసోంసిత మల్లి

కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. కేత్కొండ నాయక్ ప్రజా బృందం సువార్త వినడానికి ఆసక్తి చూపుతున్నారు. సలువాడి గ్రామ ప్రజలు సువార్తను ఆసక్తిగా వింటున్నారు. ఈ వర్షాకాలంలో ప్రయాణాల సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మన మిషనరీలకు ఇంతవరకు ప్రభువు రక్షణను బట్టి. సాబోర్ మరియు నాయక్ ప్రజా సమూహాలలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం కోసం. లక్ష్మీకాంత్, మహేతో, హెరాన్ హెంబ్రోమ్, జగన్ హన్స్డా, బిస్వనాథ్ సోరెన్, సుబోల్ హన్స్డా మరియు సుక్కి హన్స్డా కుటుంబాలు యేసు ప్రేమను తెలుసుకోవడానికి . పుట్టుకతోనే అంథడైన విలిమా సింఘా ప్రభువు చూపు అనుగ్రహించునట్లు. తులిబాత్ మరియు కనివేలిలలో ఆరాధన సమూహాలను ఏర్పాటు చేయగలుగునట్లు.

## మాల్డా

### ఉదీప్త కుమార్ బాగ్ & సుర్జ్యకాంతి

జతకుండి గ్రామానికి చెందిన నిరోర్ సాబ్రియా ఒక కిరాణా దుకాణాన్ని ప్రారంభించడానికి ప్రభువు సహాయం చేశారు. పక్షవాతం వచ్చిన జాన్ పహారియా అద్భుత స్వస్థతను పొంది ఇప్పుడు ఆరాధనకు హాజరవుతున్నాడు. దేవుని దయ ద్వారా మంచి వర్షాలు కురిసినందుకు. మన మిషనరీలు, సువార్తికులు మరియు స్థానిక విశ్వాసులందరికి దేవుని కాపుదల మరియు భద్రతను బట్టి.

బిజిలి సవారియా మరియు బసంతి హన్స్డా పూర్తికాల పరిచర్యకు వచ్చే విషయంలో ప్రభువు చిత్తాన్ని కనుగొనడానికి. షబితి పహారిగా యూరి నరీ ఇన్ఫెక్షన్ నుండి స్వస్థత కోసం. వర్షాకాలంలో సీతాల్పూర్ విశ్వాసుల ఇళ్ళు ఆకస్మిక వరదలకు గురయ్యే అవకాశం ఉన్నందున ప్రభువు వారిని రక్షించునట్లు.

## అసాధ్యమైన దేవుడు

మధ్యప్రదేశ్‌లోని ఖర్సోగ్ మిషన్ ఫీల్డ్‌లోని భాటియా గ్రామానికి చెందిన రవేష్-యశోద అనే కుటుంబం గత 12 సంవత్సరాలుగా సంతానం కోసం ఎదురుచూస్తున్నారు. చాలామంది వైద్యులను సంప్రదించినప్పటికీ వారి ఆశలు నెరవేరలేదు. ఈ పరిస్థితుల్లో వారు యేసుక్రీస్తు గురించి విని ఆయనపై నమ్మకం ఉంచారు. క్రీస్తును విశ్వసించాలనే వారి నిర్ణయం బంధువులు మరియు గ్రామస్తుల నుండి వ్యతిరేకతను తీసుకువచ్చింది. అయినప్పటికీ, ఆ జంట ధైర్యం కోల్పోలేదు. వారు దృఢ విశ్వాసంతో ప్రార్థన కొనసాగించారు. దేవుడు ఒక అద్భుతం చేశాడు! ఆయన రాహేలును జ్ఞాపకం చేసుకున్నట్లే యశోదను జ్ఞాపకం చేసుకొనగా ప్రస్తుం ఆమె గర్భిణిగా ఉంది. ఆమె జీవితం మన దేవుడు అసాధ్యమైన దానిని చేయగలడని సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది. హల్లెలూయా!

**సెప్టెంబర్ 2025**

**17**

ఉపవాస ప్రార్థన దినం

బుధవారం

## పకువాహత్

### రామకృష్ణ అగ్గిబడ & అంజలీ దేవి

ఔట్రీచ్ పరిచర్య ద్వారా 18 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. మిథున్ ముర్ము కుటుంబం యేసుక్రీస్తుపై విశ్వాసం కారణంగా గ్రామం నుండి బహిష్కరించబడినప్పటికీ, విశ్వాసంలో బలంగా ఉంది మరియు ఇతర విశ్వాసులకు సజీవ సాక్ష్యంగా ఉంది. చితా సోరెన్ మరియు మేనోకా ముర్ము పాము కాటు నుండి రక్షించబడ్డారు. సబోని చర్చి ఎల్డర్ కుమార్తె అనామిక బ్యాంకులోకి ప్రవేశిస్తుండగా రెండవ అంతస్తు నుండి పడిన ఇటుక నుండి రక్షించబడింది. సంజిత్ హన్స్‌డా అనే విశ్వాసి చెడు స్నేహాల కారణంగా మాదకద్రవ్యాలకు బానిసయ్యాడు, ప్రార్థన బృందం అతని కోసం ప్రార్థన చేస్తూనే ఉన్నందున ప్రభువు వారి ప్రార్థనలకు జవాబుగా సంజిత్ హన్స్‌డా చెడ వ్యసనాల నుండి విడిపించాడు.

వలస పని ప్రదేశంలో జాడ తెలియకుండా పోయిన నిర్మల్ మార్డి సురక్షితంగా ఇంటికి తిరిగి రావాలని. చర్చి పెద్దల కుటుంబాలు తమ విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి మరియు వారి సంఘాలను నమ్మకంగా నడిపించడానికి. మంగల్ హన్స్‌డా, ఉనిమా, బుడ్రాల్ కిస్కు, షిప్లా ముర్ము , మున్ని టుడు, లైట్ ముర్ము, అనిల్ మార్డి మరియు సుందర్ ముర్ము క్రీస్తును రక్షకునిగా అంగీకరించునట్లు. వలస పనిలో భర్తను కోల్పోయిన సుమిత్రా బెస్రా, అర్హమైన ప్రయోజనాలను పొందడానికి అతని మరణ ధృవీకరణ పత్రాన్ని పొందడానికి దేవుని సహాయం కొరకు.

## బాలూర్ఘాట్

### కింగ్స్లే లివింగ్‌స్టన్ & పి. డెల్ఫిన్

క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన వ్యక్తులను బట్టి. 12 గ్రామాలలో ఔట్రీచ్ పరిచర్య ద్వారా చాలా మంది సువార్తను విన్నారు. మంగల్పూర్ గ్రామంలోని మన సువార్తికుడి కుమారుడు మిలిటా సోరెన్ దురాత్మబారి నుండి విడుదల పొందాడు. పౌలస్ హన్స్‌డా నుదిటి పై కణితి పూర్తిగా తొలగిపోయింది.

రాజేష్ మర్డి, రాబిన్ ముర్ము, దిలిప్ సోరెన్, బుజు హన్స్‌డా, టుయిలా టుడు యొక్క రక్షణ కొరకు. బెలైన్ గ్రామానికి చెందిన మన విశ్వాసి బబ్లూ హన్స్‌డా కిడ్నీలో రాళ్లు మరియు అతని భయం నుండి విముక్తి కొరకు. సంఘ పెద్ద యొక్క భార్య కమలా టుడు నరాల వ్యాధితో మంచం పై ఉన్నందున, ఆమె స్వస్థత కొరకు. దురుల్దంగా, రాధానగర్, పరాన్పూర్, తారాపాడ మరియు ధదల్పాడ గ్రామాలలో సువార్తతో ప్రకటన కొరకు. మా కొత్త వృద్ధ విశ్వాసి స్వపన్ కిస్కు ప్రాపంచిక సుఖాలకు బానిసైనందున కౌన్సెలింగ్ ద్వారా ప్రభువు మార్గంలోకి స్థిరంగా కొనసాగునట్లు. దేవుని మహిమ కోసం మా మిషన్ ఫీల్డ్‌లో పరిచర్య విస్తరించడానికి.

సెప్టెంబర్ 2025

18

గురువారం

*పుట్టిన రోజు*

వై. జాన్ స్టీఫెన్

## సంసి

### దీప్రత్న & మిథ్లేష్

అనేక మంది బహిరంగ పరిచర్య ద్వారా సువార్తను విన్నారు మరియు వారిలో 4 గురు ప్రభువైన యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పాన్‌పారా గ్రామానికి చెందిన మంజు మరాండి ప్రార్థనల ద్వారా అద్భుతమైన స్వస్థత కలిగింది. మానసికరుగ్మతతో బాధపడుతున్న బురుల్ గ్రామానికి చెందిన దీపక్ టుడు ప్రార్థనలకు ప్రతిస్పందనగా విముక్తి పొందాడు. జైరాజ్ మంత్రవిద్య నుండి విముక్తి పొందాడు. 10 గ్రామాల్లో ఫీల్డ్ పరిచర్య మరియు రాత్రి సమావేశాల ద్వారా సువార్త ప్రకటించబడింది.

చాను ముర్ము , మార్జు మరాండి, దీపక్ టుడు, నైకా ముర్ము మరియు శ్యాం మిసెర్ అనే విశ్వాసులు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించడానికి. తెలాలియా, బురుల్ గ్రామాలలో ఆరాధన కేంద్రం ఏర్పాటు కోసం. ఈ ప్రాంతంలోని ఇతర క్రైస్తవ పాస్టర్లు ఐక్యతతో పనిచేయడానికి మరియు సువార్తను ప్రకటించడానికి. జామ్రా, సిరి స్టోలా, దిలార్పూర్, కుషాహా, కాళి గంజ్ మరియు సికర్‌గంజ్ గ్రామాలలో సువార్త ప్రకటనకు ద్వారాలు తెరువబడునట్లు. ఈ ఫీల్డ్ మరింత ఉధృతంగా సువార్త ప్రకటన చేస్తూ అనేకులను ప్రభువు వైపు నడిపించునట్లు.

# ఛత్తీస్‌ఘర్

## పాలి

### డిటుంగ్బొ కె & మలంగ్మెయి సనలుంగ్

భారీ వర్షాలు ఉన్నప్పటికీ మిషనరీలు అన్ని పరిచర్య కార్యక్రమాలను పూర్తి చేయడానికి ప్రభువు సహాయం చేశారు. కాంచన్‌పూర్ గ్రామంలో జరిగిన సోల్ విన్నర్స్ శిక్షణ కార్యక్రమం అనేకులకు ఆశీర్వాదకరంగా జరిగింది. విషపూరిత పాము కాటు నుండి బెలిస్యాబాయి అద్భుతంగా రక్షించబడింది. 3 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. టక్టోయా గ్రామంలో రాత్రంతా ప్రార్థన జరిగింది. కిడ్నీ సంబంధిత సమస్య కారణంగా వాచిన కాలు నుండి నేత్రం పొందిన స్వస్థతను బట్టి.

మాన్సింగ్ యాదవ్ మరియు అతని కుటుంబం సువార్తకు సానుకూలంగా స్పందిస్తున్నందుకు వారి రక్షణ కొరకు. సమర్ మానసిక అనారోగ్యం నుండి స్వస్థత పొందటానికి. కాటెలిపెరా గ్రామ ప్రజలు సువార్తకు తమ హృదయాలను తెరవడానికి. మాణిక్‌పూర్, పోడి, సారా, కొంచారా, జర్గా, సుఖేనా, మత్పూర్ మరియు దుకుపాత్ర గ్రామాలను సువార్త చేరుకోవడానికి. కొన్ని వర్గాల ప్రజల వ్యతిరేకత కారణంగా నిలిపివేయబడిన ఘోరమోర్ గ్రామంలో ఆరాధన తిరిగి ప్రారంభించునట్లు.




శుక్రవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి గ్లోరి రాబర్ట్ విలియం, ప్రత్యూష్ నాయక్

## సీతాపూర్

### ముత్తుకుమార్ & నేత్రావతి

4 గ్రామాలలో ఔట్రీచ్ పరిచర్య నిర్వహించబడింది మరియు 160 మంది వ్యక్తులు సువార్త విన్నారు. ఆత్మహత్య ఆలోచనలతో బాధపడుతున్న అంజలి ప్రభువులో బలాన్ని పొందింది. ప్రభువు అందించిన సమృద్ధిగా వర్షపాతం ఈ ప్రాంతంలో సాగుకు చాలా ఉపయోగకరంగా ఉంది. మన స్థానిక సువార్తికులు తమ భార్యలను తమ పరిచర్యలో వెంట తీసుకెళ్లడానికి ప్రభువు సహాయం చేశాడు. బార్బహాలాలో ఆరాధన సేవలో కొత్తగా 8 కుటుంబాలు వస్తున్నాయి. సీతాపూర్ ఫీల్డ్‌లోని కోర్వా ప్రజా సమూహంను సువార్తతో చేరుకోడానికి.

గర్భంలో కణితి కారణంగా పిల్లలు లేని అంజలి మరియు బాస్మతి కొరకు. యువతి నప్నా ప్రభువు మార్గంలో స్థిరంగా నడుస్తూ తన తల్లిదండ్రులకు విధేయత చూపునట్లు. వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన విశ్వాసులు చర్చిలో కూడా ప్రభువును ఆరాధించడంలో సమాన ప్రాముఖ్యతను ఇవ్వ గలుగునట్లు. ముంబైకి పని కోసం తల్లిదండ్రులను వదిలి వెళ్ళిన రేణు తిరిగి వచ్చి చదువు కొనసాగించాలి. అడవి ఏనుగుల వల్ల కలిగే విధ్వంసం మరియు ప్రమాదం నుండి ప్రజలను మరియు మన విశ్వాసులను ప్రభువు రక్షించునట్లు.

# ఒడిస్సా

## రిములి

### అరవింత్ కుమార్ & హెలెన్ మరియం

దారిలో ఏనుగుల గుంపు ఎదురైనప్పటికీ, మా మిషనరీలు ప్రణాళికా సమావేశం తర్వాత సురక్షితంగా ఇంటికి చేరుకునేలా ప్రభువు సహాయం చేశాడు. గత నెలలో భారీ వర్షాలు కురిసినప్పటికీ, మా మిషనరీలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభువు వారిని రక్షించాడు. హృదయపూర్వక ప్రార్థనల ద్వారా, ప్రభువు సబితా ముండాకు టిబి నుండి స్వస్థత అందించాడు మరియు ఆమె పని చేయడానికి బలపరిచాడు.

గర్భాశయంలో నీరు నిలిచిపోవడంతో బాధపడుతున్న సుబిత్ర స్వస్థత కోసం. తక్కువ రక్తపోటు మరియు షుగర్ వ్యాధి నుండి మాకి ముండా పూర్తిగా స్వస్థత కోసం. ఇటీవల మరణించిన మా విశ్వాసి గంగా ముండా కుటుంబానికి దైవిక ఓదార్పు కోసం. సోరియాసిస్ నుండి జనంసింగ్ ముండా స్వస్థత కోసం. మా విశ్వాసుల పొలాలలో మంచి పంటను అందించడానికి మరియు అడవి ఏనుగుల దాడుల నుండి వారిని రక్షించడానికి ప్రభువు సహాయం కోసం.

**సెప్టెంబర్ 2025**

**20**

శనివారం

***పుట్టిన రోజు***

జాన్ మాల్టో

## అంగుల్

### శంకర్ పి & జెలిన్ టి

మోహన్‌బోసి గ్రామంలో విశ్వాసుల సమావేశం మరియు స్థానిక సువార్తికుల శిక్షణ విజయవంతంగా నిర్వహించబడింది. కనాషియామిన్ మరియు పచన్సాయన్ కుమార్తె సుక్రుమణి దురాత్మబారి నుండి విడుదల పొందింది. జయతమోధర్‌పూర్ చర్చి ప్రభువు నామమహిమార్థం ప్రతిష్ట చేయబడింది. బోలాండా చర్చికి చెందిన మూడు కుటుంబాలు పరిచర్యలో పాల్గొనుటకు చొరవ తీసుకుంటున్నారు.

హో ప్రజా సమూహంలో బాల్య వివాహాలు మరియు మద్యపాన బానిసత్వాలను నిర్మూలించడానికి. మోహన్‌బోషి మరియు ప్రమాణి గ్రామంలో త్వరలో చర్చిల నిర్మాణం ప్రారంభించబడటానికి మరియు ధల్సోర్, పల్లహర గ్రామాలలో సువార్తకు ద్వారాలు తెరవబడుటకు. విశ్వాసుల పిల్లలు మంచి విద్యను పొందే అవకాశాలను పొందడానికి మరియు ఈ పిల్లలు చర్చి యొక్క భవిష్యత్తు స్తంభాలుగా ఎదుగునట్లు వారిని ప్రోత్సహించునట్లు.

## తెల్కోయ్

### సుకిన్‌లాల్ & జయరాణి

4 కొత్త కుటుంబాలు కొత్తగా ఆరాధనకు వస్తున్నాయి. సుక్కర సత్తార్ దురాత్మ ప్రభావం నుండి విడుదల కొరకు. పొలాలలో మంచి విత్తనాలు విత్తడానికి ప్రభువు తగినంత వర్షపాతం ప్రసాదించాడు. దేవుని కృపతో మొమ్లాబోషి మరియు పంగేర్సుని గ్రామాలలో నిరంతరాయంగా కొనసాగుతున్న చర్చి నిర్మాణ పనులను బట్టి. వేసవిలోని కఠినమైన వేడి వాతావరణ పరిస్థితుల నుండి ప్రభువు మన మిషనరీలు, విశ్వాసులు మరియు స్థానిక స్వచ్ఛంద సేవకులను రక్షించాడు.

రాబోయే విశ్వాసుల సమావేశం కోసం, ఎటువంటి ఇబ్బందులు లేకుండా బహిరంగ విశ్వాస ఒప్పుకోలు కార్యక్రమం నిర్వహించబడాలని. ఛాతి నొప్పి నుండి మెకో ముండా, మానసికరుగ్మత నుండి సుక్కుల ముండా మరియు మూత్రపిండాల వ్యాధి నుండి కనయ ముండా, జంబి ముండా, మానికా ముండా మరియు గణేష్ ముండా స్వస్థత కోసం. సువార్తను వ్యతిరేకించే వారిలో మార్పు కొరకు. హో మరియు జువాంగ్ ప్రజా సమూహంలో ప్రభువు ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని తీసుకురావాలని.

సెప్టెంబర్ 2025

**21**

ఆదివారం

***పుట్టిన రోజు***

కె. ప్రసన్న కుమార్, ఎబినేజర్ శామ్యూల్

## జాషిపూర్

### ప్రత్యూష్ నాయక్ & మరితై లియోనా

కొత్తగా క్రీస్తును రక్షకుగా అంగీకరించిన వారిని బట్టి. పనిచేయని కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న సరిమాసింగ్ స్వస్థతను బట్టి. దురాత్మ ప్రభావం నుండి సరిమాసింగ్ పొందిన విడుదలను బట్టి. చాలా నెలలుగా కాళ్ళలో వాపుతో బాధపడుతున్న మణి అగాబాయి నడవలేని స్థితిలో ఉన్నప్పుడు యేసుక్రీస్తును నమ్మి ప్రార్థించినప్పుడు ప్రభువు అతనికి స్వస్థతను అనుగ్రహించాడు.

గత సంవత్సరం నుండి కాలులో వాపు మరియు కణితితో బాధపడుతున్న ముని ముండా స్వస్థత కోసం. జంబి తిరియా, మింజ్‌సారి, కాకరై, సగేబ్ హెంబ్రోమ్ మరియు బెలమతి హెంబ్రోమ్ స్వస్థత కోసం. జాషిపూర్ చిల్డ్రన్ హోం చదువుకునే పాఠశాలలో మంచి విద్యను అందించడం కోసం. మన స్వచ్ఛంద సేవకుడు షద్రక్ బింగువా నాడీ రుగ్మత నుండి స్వస్థత పొందడం కోసం. పరిచర్యలో ఉన్న వ్యతిరేకత మరియు అడ్డంకులను అధిగమించడం కోసం.

## డెంకనల్

### అశోక్ నాయక్ & సురభి బీరో

జోగన్‌బేర్వా, మణి బేర్వా, ప్రీతి బెర్వా, లింగి సాంబియా మరియు లిలిముని సాంబియా దురాత్మ ప్రభావం నుండి పొందిన విడుదలను బట్టి. రాత్రిపూట విషపూరిత పాము కాటు కారణంగా క్రిటికల్ కేర్ యూనిట్‌లో చేరిన మిథున్ కోసం విశ్వాసులు చేరి ప్రార్థించినప్పుడు 3 రోజుల చికిత్స తర్వాత, అతను స్వస్థత పొంది క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చాడు. ప్రభువును హృదయపూర్వకంగా విశ్వసించే వాల్మని మరియు రాజేష్ కుటుంబాలను బట్టి.

సువార్త ప్రకటించబడిన 8 గ్రామాలలో అనేకుల మారుమనస్సు కొరకు. క్రీస్తు యేసుపై రక్షణాత్మక విశ్వాసం వైపు నడిపించబడటానికి సువార్తలో ఆసక్తి చూపే వారి కోసం. పరిచర్యను వ్యతిరేకించే వారి నుండి మరియు క్రైస్తవ విశ్వాసాన్ని అనుసరించే వారిని హింసించే వారి నుండి మన విశ్వాసులు మరియు మిషనరీల రక్షణ కోసం.

సెప్టెంబర్ 2025

# 22

సోమవారం

***పుట్టిన రోజు***

సంగ్రై హుంగి

## రాయ్‌రంగ్‌పూర్

### కూన చంద్ర పైక్ & కృతాంజలి

అనేకులు ప్రభువును రక్షకునిగా అంగీకరించారు. జోంగా పచేహరి కపురా నాయక్ దురాత్మ ప్రభావం నుండి విడుదల పొందినందుకు. సింగ్భూమ్ జిల్లాలో తూర్పున ఒక మిషన్ ఫీల్డ్‌ను స్థాపించడానికి సర్వే చేపట్టబడింది. విషపూరిత పాము కాటు నుండి సురునాయక్ యొక్క అద్భుతమైన రక్షణను బట్టి. గణేష్ తిహారి గ్రామంలో చర్చి నిర్మాణం కోసం తమ భూమిని విరాళంగా ఇచ్చిన సాము నాయక్ కుటుంబాన్ని బట్టి.

ఒరిస్సా రాష్ట్రంలో పెరుగుతున్న హింస నుండి మన మిషనరీలు, స్థానిక సువార్తికులు మరియు విశ్వాసుల రక్షణ కోసం. పతాంగ్‌లోని అమిరేందిర మరియు భగత్‌సింగ్ పక్షవాతం నుండి స్వస్థత కోసం. సర్ద, నంధియా నాయక్, నాగి హెంబ్రోమ్ కిడ్నీలో సమస్య నుండి, పక్షవాతం నుండి లక్ష్మీ నాయక్, సుదం టుడు మరియు జాదుమాజి విరిగిన కాలు నుండి స్వస్థత కొరకు. పులో హెంబ్రోమ్ మానసికరుగ్మత నుండి. సంగరి పచారి సాతాను బానిసత్వం నుండి విముక్తి పొందడానికి. మల్హో సోరెన్, సగుంతల అంగారియ, సీత టుడు, పుల్సంత నాయక్, సుసాన్ సర్దా పిల్లలతో ఆశీర్వదించబడడాని. 3 ప్రదేశాలలో చర్చల నిర్మాణానికి మరియు 5 ప్రదేశాలలో కొత్త ఆరాధన సమూహాల స్థాపనకు అనువైన భూమిని కనుగొనడానికి విశ్వాసులు తీసుకున్న ప్రయత్నాలను ప్రభువు ఆశీర్వదించాలని.

## జింక్‌పాణి

### అబ్రహం ఎస్ & ఆలిస్ షీబా ఎస్

పిడుగుపాటుకు గురైన పుక్రిబికి చర్చి పెద్ద కేసిపిరువి పూర్తిగా కోలుకున్నందుకు. థండ్రే పాండియా ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసించి అంగీకరించినందుకు. దేవుని కృప ద్వారా ఆత్మ విజేతల శిక్షణా శిబిరం 2 ప్రదేశాలలో నిర్వహించబడింది. బబ్లూ జోంగా వివిధ వ్యాధుల నుండి పొందిన స్వస్థతను బట్టి మరియు అతని కుటుంబమంతా యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు.

దుయబ్బాసా చర్చిపై వ్యతిరేకత కారణంగా భయపడుతున్న విశ్వాసులపై ప్రభువు రక్షణ మరియు ధైర్యం కోసం. మన విశ్వాసులను తన తప్పుడు బోధలతో గందరగోళపరిచే సంజయ్ పాండ్రా కోసం. ఇచాకుటి గ్రామంలో ప్రార్థనా బృందం ప్రారంభించబడటం కోసం. ప్రభువు తన రాజ్య విస్తరణ కోసం అనేక మంది స్వచ్ఛంద మరియు స్థానిక సువార్తికుల కోసం. తన మెడను తిప్పలేని ఒక సం॥ము శిశువు శివముండకు స్వస్థత కోసం. మా మిషనరీ భార్య ఆలిస్ సురక్షితమైన ప్రసవం కోసం. భుజంలో ఫ్రాక్చర్‌తో బాధపడుతున్న మా మిషనరీ దేవుని కృప ద్వారా స్వస్థత పొందడం కోసం.

సెప్టెంబర్ 2025

# 23

మంగళవారం

**పుట్టిన రోజు**

డానియేల్ విజయరాజ్, శ్రీమతి లూర్థు మేరి గిరిబాబు, శ్రీమతి జాస్మిన్ కవిత దెన్‌సింగ్

# గుజరాత్

## మోటపొండా

### మార్కస్ మాల్టో & సారా మాల్టో

మన విశ్వాసి మంగుబెన్ అంత్యక్రియల సమయంలో వ్యతిరేకత తలెత్తినప్పుడు, పోలీసులు జోక్యం చేసుకుని అంత్యక్రియలు ఎటువంటి ప్రమాదం లేకుండా పూర్తి చేయడానికి రక్షణ కల్పించారు. మన విశ్వాసుల పొలాలలో విత్తనాల నాటడం మంచిగా జరిగింది. చర్చికి హాజరయ్యే దినేష్ మరియు జైవంతి కుటుంబాలలో దైవిక శాంతి కోసం. చాలా సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రార్థిస్తున్న సంగీత బెన్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేయడానికి నియామకం పొందింది.

నిర్మల మానసికరుగ్మత నుండి స్వస్థత కోసం. సీజనల్ అంటువ్యాధుల నుండి మన విశ్వాసుల రక్షణ కోసం. తన భర్తను కోల్పోయిన మనీషా బెన్ కుటుంబానికి దైవిక ఓదార్పు కోసం. కొత్త విశ్వాసి దినేష్ తన చెవి లోపల నిరంతరం వినిపించే శబ్దం నుండి విముక్తి పొందాలని.

## ఆహ్వా / పిపల్వాడ

### విఘ్నేశ్వరన్ &ఏంజెల్ ఎం

తన పితృదేవతల ఆరాధకుడైన నాదక్‌చంద్‌కు చెందిన విటల్ భాయ్, తన ఇంట్లో తన బిడ్డ ఊయల పంక్షన్‌లో ప్రార్థించమని మమ్మల్ని ఆహ్వానించాడు. ఫాలోఅప్ పరిచర్య ద్వారా అనేకులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. సాహిత్, జోన్స్ మరియు గంగ్యాంలకు ప్రమాదాల నుండి అద్భుతమైన రక్షణను బట్టి. లహండబాస్ గ్రామానికి చెందిన ఊర్మిళ బెన్ మరియు వర్నునియ గ్రామానికి చెందిన ఈశ్వంత్ పాము కాటు నుండి పొందిన దైవిక స్వస్థతను బట్టి. చాలా మందికి సువార్త ప్రకటించబడినందుకు.

భార్కాంతియా గ్రామానికి చెందిన అశోక్ తన రెండు కాళ్లలో నరాల గాయం కారణంగా నడవలేని స్థితిలో ఉన్నాడు, కానీ అతని భార్య అతని విశ్వాసం కారణంగా అతన్ని విడిచిపెట్టింది. ప్రభువు స్వస్థత చేకూర్చి అతని భార్య హృదయాన్ని మార్చాలని ప్రార్థించండి. పండర్‌పాడ గ్రామానికి చెందిన సీతల్ బెన్ సురక్షితమైన ప్రసవం కోసం. గుర్దియా గ్రామానికి చెందిన రమేష్ కుటుంబంలో ఉన్న భూ వివాదాలు పరిష్కారం కావడానికి. అహ్వా ఫీల్డ్‌లో అనేక కుటుంబాలు మరియు మహిళలు బిడ్డల కొరకు ఎదురుచూస్తున్నందున ప్రభువు కనికరము కొరకు.




ఉపవాస ప్రార్థన దినం

బుధవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి నిర్మల మిత్రన్,

శ్రీమతి శాంతిలాల్ కృష్ణన్ కుమార్

## కీలిపాని / ధరంపూర్ / ఖేర్గాం బాయ్స్ హాస్టల్

### కుమారన్ జి & జెలిన్ జెయా

గుర్దియా మరియు సదనారా చర్చిలో కొత్తగా వచ్చిన ఆనంద్, మహదు, చంద్ర కుటుంబాల ను బట్టి. 30 సంవత్సరాల కృషి తర్వాత శ్మశానవాటికను పొందగలిగిన మధురి చర్చి విశ్వాసులు. గుండియా మరియు పాండవ్‌కడక్ ప్రాంతాలలో పునాది స్థాయి వరకు కొత్త చర్చిల నిర్మాణం జరిగినందుకు. చాలా సంవత్స రాలుగా ఉన్న కాళ్ళ నొప్పి మరియు తల నొప్పి నుండి రంజిత్ పొందిన పూర్తి స్వస్థతను బట్టి.

4 సం॥రాలుగా బిడ్డల కోసం ఎదురుచూస్తున్న గుండియా చర్చిలోని జగదీష్ - రూపాలి కుటుంబం ప్రభువుచే ఆశీర్వదించబడాలని. నడవలేని మన కొత్త విశ్వాసి వికిన్ స్వస్థత కోసం. ఊర్మిళ బెన్ భర్త రవిదాస్ మరొక స్త్రీతో వ్యభిచార సంబంధం కలిగి ఉన్నందున అతను పశ్చాత్తాపపడటం కోసం. నిర్ధారణ కాని వ్యాధితో బాధపడుతున్న మాధురి చర్చికి చెందిన అను బెన్ కోసం. మద్యపాన వ్యసనంతో విశ్వాసంలో వెనక్కు తగ్గిన భరత్ పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి రావడానికి. శరీరంలో తక్కువ రక్త స్థాయిలతో బాధపడుతున్న అస్మితి బెన్ యొక్క సురక్షితమైన ప్రసవం కోసం.

## ఝులోద్

### కుమార్ పాల్ & అమృత ఎం

2 కొత్త గ్రామాలలో సువార్త విన్న వ్యక్తులను బట్టి మరియు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన వారిని బట్టి. 46 రోజులు జైలులో గడిపిన తర్వాత విడుదలైన కాకారియా గ్రామానికి చెందిన కల్సింగ్‌ను బట్టి. దుంగారి గ్రామానికి చెందిన చంద్రిక బెన్ విషపూరిత పాము కాటు నుండి రక్షించబడినందుకు. దేవుని దయతో ప్రభుత్వ ఉద్యోగం పొందిన స్వీటీ మరి యు స్నేహల్‌ను బట్టి. జీసస్ ఫిల్మ్ 3 ప్రదేశాలలో ప్రదర్శించగా చాలామంది వీక్షించారు. విశ్వాసులకు మరియు ప్రజలందరికీ ఆశీర్వాదంగా సమృద్ధిగా వర్షం పడినందుకు.

బోర్పాని గ్రామానికి చెందిన సరళ - అరవింద్ కుటుంబానికి సంతానం కొరకు. గుండి గ్రామానికి చెందిన ఆసాబెన్ మరియు వనితాబెన్ దురాత్మ ప్రభావం నుండి విడుదల కొరకు. మంగనీర్ గ్రామానికి చెందిన సోనాల్ బెన్ సురక్షితమైన ప్రసవం కొరకు. నాలుకలో ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న లక్ష్మీ బెన్ మరియు మంజుల బెన్ స్వస్థత కోసం. అమల్యా, పట్వేల్, ఫఖాలియా మరియు భూత్కేడ గ్రామాల నుండి కొత్త వ్యక్తులు సువార్తను అంగీకరించునట్లు.

సెప్టెంబర్ 2025

25

గురువారం

*పుట్టిన రోజు*

ఎస్. ప్రభాకరన్

# దాద్రా నగర్ హవేలి

## ఖాన్వేల్

### అరుల్ అసీర్ & సుగుణ ఎల్

గడ్సిన్సిలా గ్రామానికి చెందిన సరికా బెన్ ఒక ఆడ శిశువును సురక్షితంగా ప్రసవించింది. ట్రక్కు ప్రమాదంలో గాయపడిన పర్జాయ్ గ్రామానికి చెందిన భరత్ దేవుని కృపతో నెమ్మదిగా కోలుకుంటున్నాడు. పర్జాయ్ గ్రామం నుండి 5 కొత్త కుటుంబాలు మరియు కిన్నోలి గ్రామం నుండి 4 కొత్త కుటుంబాలు చర్చికి వస్తున్నాయి. మన విశ్వాసుల పిల్లలలో చాలామంది డిగ్రీ కోర్సులకు ప్రవేశం పొందారు.

వర్సోనా గ్రామానికి చెందిన 19 ఏళ్ల అర్చన అనే ప్రత్యేక బాలిక తప్పిపోయినందున పోలీసులకు ఫిర్యాదు చేయబడింది. ఆమెకు ఎటువంటి హాని జరగకుండా కనుగొనబడాలని. తన తల్లిని కోల్పోయిన మన చర్చి పెద్ద ప్రకాష్ ఓదార్పు కోసం. నోటి క్యాన్సర్ నుండి కోలుకుంటున్న వాసోనా గ్రామానికి చెందిన రమేష్ తినలేకపోతున్నందున ప్రభువు అతనిని స్వస్థపరచునట్లు. 5 ఏళ్ల ప్రిన్స్ తలపై ఉన్న కణితికి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించగా. ప్రభువు అతని జీవితంలో ఒక అద్భుతం చేయాలని ప్రార్థించండి. ధబ్లోనా గ్రామానికి చెందిన నూతన విశ్వాసి నీలేష్ 4 సంవత్సరాలకు పైగా కడుపు నొప్పితో బాధపడుతున్నందు సరైన వైద్యం పొందుకొనేటట్లు.

# మహారాష్ట్ర

## ధడ్గావ్

### ఎబినేజర్ సామ్యూల్ & జోస్న జయరాణి

4 కొత్త గ్రామాలలో సువార్త పంచుకున్నందుకు. విశ్వాసుల శిబిరం నల్వాని మరియు వెర్కేడి గ్రామాలలో నిర్వహించబడింది. మహిళల శిబిరం 4 ప్రదేశాలలో విజయవంతంగా నిర్వహించబడింది. నిమాబాయి, గంగిబాయి మరియు యువరాజ్ యొక్క హృదయపూర్వక ప్రార్థనలకు ప్రభువు సమాధానం ఇచ్చి, వారికి ఒక బిడ్డను అనుగ్రహించాడు. కెల్లె గ్రామంలో కొత్త ఆరాధన సమూహం ప్రారంభించబడింది. కువర్కెట్ గ్రామంలో వ్యతిరేకత కారణంగా నిలిపివేయబడిన ఆరాధన సేవ తిరిగి ప్రారంభించబడింది.

క్రీస్తును విశ్వసించే ధీరిస్మల్, సెల్వారా, పన్నారి మరియు కాత్రా వారి బంధువుల నుండి వచ్చే అడ్డంకులను అధిగమించి ఆరాధనకు క్రమం తప్పకుండా హాజరు కావడానికి. దురాత్మ యొక్క నిరంతర హింస కారణంగా తన నర్సింగ్ చదువులో దృష్టి పెట్టలేని వాండా విముక్తి కోసం. సప్రియా గ్రామంలోని ఏకైక విశ్వాసి కువంతిబాయి తన బంధువులు మరియు గ్రామ ప్రజల నుండి హింసను అధిగమించి తన విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి. ఒకే ఒక్క విశ్వాసి ఉన్న కుండియా అనే గ్రామంలో ప్రతి ఒక్కరికీ నిజమైన జీవ దేవుని వెలుగును చూడగలుగునట్లు. దుష్టాత్మ యొక్క నిరంతర హింసకు గురవుతూ మరియు ఆమె శరీరంలో బాగా బలహీనంగా ఉన్న లలితా భాయికి ప్రభువు అద్భుతమైన విముక్తిని అందించడానికి. మిషనరీలు స్థానిక భాష మాథ్వత్ బీల్ నేర్చుకోగలగడానికి తద్వారా పరిచర్య ఫలవంతంగా ఉండునట్లు.

సెప్టెంబర్ 2025

26

శుక్రవారం

***పుట్టిన రోజు***

శ్రీమతి రెబక్కమ్మ పాల్, సీఖోతంగ్ జౌ

## తలసరి

### గెడ్డం శ్రీనివాసరావు & రాజ్యలక్ష్మి

13 ఏళ్ల బాలుడు అభిషేక్ బార్గ్ 20 అడుగుల ఎత్తులో ఉన్న చెట్టు పై నుండి క్రిందకు పడి ఎడమ కాలు విరుగగా శస్త్రచికిత్స ద్వారా ప్రభువు అతన్ని స్వస్థపరిచాడు. షెన్సారి చర్చిలో నిర్వహించిన పిల్లల బైబిల్ అధ్యయనంలో 22 మంది పిల్లలు పాల్గొని ప్రయోజనం పొందారు. వెూత్కాన్ ప్రాంతంలో జరిగిన మహిళల సమావేశంలో 125 మంది మహిళలు పాల్గొని ఆశీర్వదించబడ్డారు. దేవుని కృపతో వేలుకాన్, నక్సారి మరియు కోస్పేట్ గ్రామాలలో మొదటిసారిగా సువార్త ప్రకటించబడింది.

దేవుని మహిమ కోసం ప్రణాళిక చేయబడిన ప్రాంతీయ స్థాయి ఆధ్యాత్మిక మేళా ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్వహించబడాలని. లోని పిల్లలు లేని కుటుంబాలైన కుండ దిలీప్ గోర్కానా, సుక్డు దిలీప్, సునీత హౌదల్ మరియు సంజన జగదేష్ కొరకు. భారత్ మరియు డెక్కన గ్రామాలలో ఎటువంటి అడ్డంకులు లేకుండా ఔట్రీచ్ పరిచర్య జరగాలని మరియు దేవుని కృప వలన సకాలంలో అనేక సంఘాలు ఏర్పడాలని.

## తలోడా హాస్టల్

### భాంగ్‌సింగ్ మౌల్యా & యెమన్బెన్

29 మంది పిల్లలు కొత్తగా హాస్టల్లో చేరారు. జ్వరం, వాంతులు మరియు ఇతర వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు ప్రభువు పూర్తి స్వస్థతను ప్రసాదించాడు. పిల్లలు ఆసక్తిగా బైబిలు అధ్యయన సమూహాలు మరియు ప్రార్థనలలో పాల్గొంటున్నారు మరియు ప్రతి ఆదివారం లేఖనాలను కూడా కంఠస్థం చేస్తున్నారు. పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి కొత్త ఉపాధ్యాయుడిని నియమించడానికి ప్రభువు మాకు సహాయం చేశాడు.

హాస్టల్లో పడిపోయి నుదుటిపై గాయమైన కుట్లు వేయబడిన సకిల్ త్వరగా కోలుకునేటట్లు. విద్యాపరంగా చాలా బలహీనంగా ఉన్న కిరణ్, సంజయ్, రోహిత్ మరియు పడాల్ లకు ప్రభువు జ్ఞానం కొరకు. హాస్టల్‌కు నిబద్ధత కలిగిన వార్డెన్ ను నియమించాలని. ప్రతిరోజూ పాఠశాలకు నడిచి వెళ్లాల్సిన మా పిల్లల భద్రత కొరకు. సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న పడాల్ , నాన్సింగ్ , అంకుష్ మరియు సిద్ధార్థ్ స్వస్థత కొరకు.

సెప్టెంబర్ 2025
27
శనివారం

**పుట్టిన రోజు**
కొల్లన్ గ్రేస్

## పింపల్నేర్

### బాలాజీ నేతాలం & జగదీశ్వరి ఎం

8 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. 37 కుటుంబాలు ఎల్డర్స్ ఫ్యామిలీ ట్రైనింగ్ మీట్‌లో పాల్గొన్నాయి మరియు ప్రతి కుటుంబం తమ చర్చికి 1 కొత్త కుటుంబాన్ని తీసుకువస్తామని వాగ్దానం చేసింది. 48 మంది విశ్వాసులు ఎఫ్ఎంపిఐ దర్శనాన్ని తెలియపరచే మీటింగ్‌లో పాల్గొన్నారు, దీని ఫలితంగా 3 ప్రార్థన బృందాలు ప్రారంభించబడ్డాయి. క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన కొద్దిమంది వ్యక్తుల ను బట్టి. నిర్వహించిన 15 పిల్లల కార్యక్రమాలలో 320 మంది పిల్లలు పాల్గొన్నారు. షెవాలి గ్రామానికి చెందిన మారి బెన్ మరియు ఆమె కుటుంబం మొత్తం దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందారు. 11 నెలల వయసున్న వరుణ్ అనే శిశువు ప్రాణాంతక వ్యాధి నుండి రక్షించబడింది.

14 మంది కొత్త విశ్వాసులు స్థిరంగా ఉండి, వారి విశ్వాసంలో అభివృద్ధి చెందడానికి. 2 గ్రామాలలో జరిగిన బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమాలలో తమ విశ్వాసాన్ని ఒప్పుకున్న వారు క్రీస్తులో స్థిరంగా నిలిచియుండి ప్రభువుకు సాక్ష్యంగా ఉండటానికి. ఐచల గ్రామంలోని గ్రామ సర్పంచ్ మరియు పెద్దలు తమ ఆరాధన సేవను నిలిపివేయమని విశ్వాసులను నిరంతరం వేధిస్తున్నారు. కొత్త చర్చి నిర్మాణాన్ని సులభతరం చేయడానికి గ్రామ సభలో ఎన్‌ఓసి పొందుకొనేటట్లు. కొంతమంది విశ్వాసులను క్రైస్తవేతర మత కార్యకలాపాలకు విరాళాలు ఇవ్వమని నిరంతరం వేధిస్తున్నారు మరియు విరాళాలు ఇవ్వనందుకు పరిణామాలు ఉంటాయని బెదిరిస్తున్నారు. క్యాన్సర్ నుండి వన్య, పక్షవాతం నుండి మాయ మరియు కాలేయ సమస్య నుండి పింటు స్వస్థత కోసం.

## ఖాందేష్ రీజియన్

### జుబరాజ్ బర్ధన్ & షీబా జాస్మిన్

ప్రాంతీయ సమావేశానికి చాలామంది హాజరయ్యారు. దాదాపు 129 మంది తమ పాత పాపపు జీవితాన్ని త్యజించి పరిశుద్ధంగా జీవించాలని నిర్ణయించుకున్నారు. మన మిషనరీలు ప్రార్థించినప్పుడు దురాత్మ ప్రభావం నుండి శివాలి గ్రామానికి చెందిన మారిపెనుక్కను దేవుడు విడిపించాడు. రతన్‌బారా గ్రామానికి చెందిన సుగుణ పెనిన్ కుమారుడు అన్మోల్ హృదయపూర్వక ప్రార్థనల ద్వారా తిరిగి చూపు పొందాడు.

మన విశ్వాసులను బెదిరిస్తున్న రామోజీ , పాయా మరియు ఉవేష్ మారుమనస్సు కొరకు. సెల్బారా, పాన్‌బారి, కుత్రా, త్రిష్మాల్ మరియు ఉమ్డిలోని విశ్వాసులు తమ సమాజం పట్ల ఎటువంటి భయం లేకుండా ప్రభువును ఆరాధించాలని మరియు తమ వారిని క్రీస్తు చెంతకు నడిపించునట్లు. తన కంటి చూపును కోల్పోయిన కుదవాత్ గ్రామానికి చెందిన మంగాభాయ్ క్రమంగా ఆరాధనకు హాజరవుతూ ప్రార్థనల ద్వారా తన కంటి చూపును తిరిగి పొందడానికి.

సెప్టెంబర్ 2025

**28** ఆదివారం

# కర్ణాటక

## ముందరగి

### సామ్యూల్ బెబర్తా

రేణుక క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించింది. బహిరంగ పరిచర్యలో సువార్త విన్నవారిని బట్టి. భావన మరియు కల్పన సాధారణ ప్రసవంతో ఆశీర్వదించబడ్డారు. పంచమ ఇంటి నిర్మాణం విజయవంతంగా పూర్తయింది. సంతోష్ కోర్టు కేసు విజయవంతంగా పరిష్కరించబడింది. కెలూర్ గ్రామానికి చెందిన హనుమంతప్పకు క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయి, వైద్యులు అది చివరి స్టేజ్‌లో ఉన్నదని నివేదిక ఇవ్వడంతో అతను నిరుత్సాహపడ్డాడు, కానీ అతను సువార్తతో ప్రోత్సహించబడ్డాడు మరియు ప్రభువులో బలాన్ని పొందగలిగాడు.

ఆధ్యాత్మిక చీకటిలో నివసిస్తున్న షిరోల్, బెల్లాటి, బాగేవాడి, మెవుండి, గంగాపూర్, బర్దాపూర్, బనికుప మరియు హైతాపూర్ గ్రామాల ప్రజలకు సువార్త ప్రకటన కొరకు. కెల్లూరు గ్రామానికి చెందిన వాల్మీకి ప్రజా బృందం సువార్తను విన్నారు, కానీ క్రైస్తవ విశ్వాసాన్ని అనుసరించవద్దని గ్రామ నాయకులు బెదిరించినప్పటికీ వారు సువార్తకు ప్రతిస్పందించునట్లు. రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న బసవరాజ్ తల్లి స్వస్థత కోసం. సంతోష్ కడుపు నొప్పి మరియు మూత్ర నాళంలో వాపుతో బాధపడుతున్నందున ప్రభువు నుండి స్వస్థత పొందునట్లు.

## షిరాహట్టి

### ఆశా ప్రాప్త & దీనా కుమారి

5 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. ఉపవాసం మరియు ప్రార్థనకు ప్రతిస్పందనగా శ్వాస సమస్యలతో బాధపడుతున్న తన బిడ్డను దేవుడు స్వస్థపరిచాడని చర్చిలో సాక్ష్యం పంచుకున్న సల్మా. కిడ్నీ ఇన్‌ఫెక్షన్ మరియు గర్భాశయ వాపుతో బాధపడుతున్న షాను ప్రార్థనల ద్వారా అద్భుతమైన స్వస్థతను పొందారు. ఛాతీ నొప్పి నుండి హేమంత్ మరియు నోటిలో పుండు నుండి విజయ్ లక్ష్మి స్వస్థతను బట్టి. డెంగ్యూతో బాధపడుతున్న లేఖప్ప పరిస్థితి విషమంగా మారింది మరియు కుటుంబ సభ్యులు అన్ని ఆశలను కోల్పోయినప్పుడు ప్రార్థనలకు ప్రతిస్పందనగా దేవుడు 3 రోజుల్లో అద్భుతమైన స్వస్థతను అందించాడు. ఒక వ్యక్తి క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాడు. ప్రవీణ్, ఎల్లమ్మ, గిర్జామా, సౌమ్య, పూజ వివిధ వ్యాధుల నుండి పొందిన స్వస్థతను బట్టి.

బజ్వరాజ్ తన మద్యపాన వ్యసనాన్ని విడిచిపెట్టాలని. వివాహమై 3 సం။రాలైన విజయ్ లక్ష్మి సంతానం కొరకు. 6 నెలలుగా నిరంతర కడుపు నొప్పి మరియు వాంతులతో బాధపడుతున్న లింగ్రాజ్ స్వస్థత పొందాలని. కాళ్ళలో తీవ్రమైన నొప్పితో బాధపడుతున్న సావిత్రి ప్రభువు నుండి స్వస్థత మరియు బలాన్ని పొందాలని. చందమ్మ గృహనిర్మాణానికి ప్రభుత్వ పథకం క్రింద నిధులు పొందాలని. రుమటైటిస్ ఆర్థరైటిస్ నొప్పితో బాధపడుతున్న మిషనరీ దీనా స్వస్థత పొందాలని. మన చర్చి యువత క్రీస్తులో తగిన జీవిత భాగస్వామిని పొందుకోవాలని. అనారోగ్యంతో తన బిడ్డను కోల్పోయిన మన విశ్వాసి లింగమ్మ యొక్క దైవిక ఓదార్పు కోసం.

## సెప్టెంబర్ 2025

# 29

సోమవారం

*పుట్టిన రోజు*

సుషజిత సేనాపతి

# ఆంధ్రప్రదేశ్

## పలమనేర్

### పాల్ కుప్పుస్వామి & శైలా కె

చర్చి నాయకుల శిక్షణా సమావేశాలలో 28 మంది పాల్గొన్నారు. అప్పినపల్లి చర్చిలో నిర్వహించిన కుటుంబ సమావేశంలో చాలామంది పాల్గొన్నారు. చాలామంది విశ్వాసులు ప్రతి ఉదయం ఆన్‌లైన్ ప్రార్థన సెషన్‌లో ఉత్సాహంగా పాల్గొంటారు. 4 ఏళ్ల దియాను మెదడు ఇన్ఫెక్షన్ నుండి ప్రభువు స్వస్థపరిచాడు. విశ్వాసియైన పవన్ తన జీవనోపాధి కోసం సొంత ఆటో కొనడానికి ప్రభువు సహాయం చేశాడు.

ఇటీవల నిర్వహించిన చర్చి పెద్దల సమావేశం, యూత్ క్యాంప్‌కు హాజరైనవారు తమ జీవితాలలో ప్రభువుకు మరింత సమీపంగా జీవించునట్లు. క్యాన్సర్‌తో బాధపడుతున్న రూత్ నారాయణమ్మ మరియు జేమా స్వస్థత పొందాలని. విశ్వాసం నుండి వెనక్కి తగ్గిన వెంకటరమణ మరియు ప్రమీల ప్రభువు వైపు తిరిగి రావాలని. ప్రభుత్వ పరీక్షలు రాసిన కాంచన, శ్రావణి, లత, సరస్వతి మరియు మాళవిక దేవుని సహాయంతో ఉద్యోగం పొందాలని. తన వ్యాపారంలో ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొన్న రమణబాకు దేవుని సహాయం కొరకు. తన ప్రియమైన వ్యక్తిని కోల్పోయిన సుబ్బయ్య మరియు అతని కుటుంబ సభ్యులకు దైవిక ఓదార్పు కోసం.

## రొద్దం

### దేబదత్త లిమ్మా & సోనియా రాణి

చెన్నై నుండి వచ్చిన బృందం మా రెండు సంఘాలను సందర్శించి వారిని ప్రోత్సహించింది. బందపల్లి చర్చి భూమి కొలత పనులు పూర్తయ్యాయి. చేతిలో మరియు కాలి వేళ్ళలో పగుళ్లు వచ్చిన డేవిడ్ స్వస్థతను బట్టి. సుబ్రాయిదు ప్రార్థనలకు సమాధానంగా ప్రభువు అతనికి కిరాణా దుకాణం ప్రారంభించేలా సహాయం చేశాడు. విజయమ్మ ప్రమాదం నుండి అద్భుతంగా రక్షించబడింది. దురాత్మ ప్రభావం నుండి ఎలిసబెత్ విడిపించబడింది. యోగేష్-ఆశ్రయ కుటుంబం బిడ్డతో ఆశీర్వదించబడ్డారు. రాజుకు విజయవంతంగా కాలుకు శస్త్రచికిత్స జరిగింది. చాలా సంవత్సరాలుగా కుటుంబ వివాదాలతో బాధపడుతున్న అల్వేనమ్మ మరియు శ్రీనివాస్ మధ్య సయోధ్య కోసం.

శరీరంలో షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉండడం మరియు మెదడు వ్యాధితో బాధపడుతున్న సర్వమంగళమ్మ స్వస్థత మరియు రక్షణ కొరకు. వివాహమై 15 సంవత్సరాలైన రామాంజినమ్మ దేవుడు బిడ్డను అనుగ్రహించునట్లు. నరసింహ మరియు ఈశ్వరప్ప మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని. తన భార్య మరియు బిడ్డ చర్చికు హాజరు కావడాన్ని వ్యతిరేకించే శ్రీనివాస్ మన ప్రభువు ప్రేమను రుచి చూడాలని. పుణ్య మరియు మంజు సురక్షితమైన ప్రసవం కొరకు మరియు శరీరంలో తక్కువగా ఉన్న రక్త స్థాయిలు పెరగాలని. ఈ ఫీల్డ్‌లో సేవ చేయడానికి ప్రభువు స్వచ్ఛంద సేవకులను మరియు సువార్తికులను లేవనెత్తాలని.

సెప్టెంబర్ 2025

**30** మంగళవారం

**పుట్టిన రోజు**

తుంపా చౌదరి ఓంప్రకాష్

## సదుం

### అనిల్ మహలి & ప్రశాంతి

రామాపుర గ్రామానికి చెందిన దుర్గ ప్రార్థనలకు సమాధానంగా ఆమె నివసించడానికి ప్రభుత్వ పథకం ద్వారా ఇల్లు పొందగల్గింది. 3 కొత్త గ్రామాల్లో సువార్త ప్రకటించబడింది మరియు కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి. అమావాస్య మరియు పౌర్ణమి రోజులలో ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు నిర్వహించబడగా చాలామంది అవిశ్వాసులు దీనికి హాజరయ్యారు మరియు వారి కోసం ప్రార్థించాము.

సురుబరాణి మరియు క్రిస్టల్లి జెబా పిల్లలతో ఆశీర్వదించబడునట్లు. విశ్వాసంలో వెనుకకు జారిన కిరుబామ కోసం. మద్యపాన వ్యసనం నుండి శ్రీకాంత్ విముక్తి కోసం. గిరిబాబుకు విశ్వాసియైన జీవిత భాగస్వామి కొరకు. విశ్వాసులు ఐక్యంగా ఉండునట్లు.

# తమిళనాడు

## మేచేరి

### ధర్మరాజ్ ఆర్ ఆర్ & మరియా సెల్వి

కౌసల్య మరియు విద్యా బిడ్డలతో ఆశీర్వదించబడ్డారు. దురైస్వామి, వనిత మరియు పొన్నమ ఉపవాసం మరియు ప్రార్థన తర్వాత విత్తనాలు వేసినప్పుడు వారి పొలాల్లో దేవుడు మంచి పంటను ఇచ్చాడు. దేవుడు విశ్వాసి పశువులను రక్షించి వాటికి అవసరమైన సదుపాయాలు కల్పించాడు.

క్రొత్త నిబంధనలు పొందిన వారు దానిని చదివి ప్రభువులో ఆత్మీయంగా ఎదుగునట్లు. కన్నపన్, వెంకటేష్ మరియు చిన్రాస్ ప్రభువును అంగీకరించడానికి. తీవ్రమైన కాళ్ళ నొప్పితో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న రంజిత్ మరియు పాల్‌దురైను దేవుడు స్వస్థపరచునట్లు.

## జీవాన్ని ఇచ్చే దేవుడు

మధ్యప్రదేశ్‌లోని ధుల్కోట్ ఫీల్డ్‌లోని రోహిత గ్రామంలో టియాన్సింగ్ అనే వృద్ధుడు 10 సంవత్సరాల క్రితం విశ్వాసులను వ్యతిరేకిస్తూ, యేసును ఆరాధించడం మానేయమని బెదిరించాడు. గ్రామంలోని విశ్వాసులందరూ నశిస్తే తన దేవతకు 12 గొర్రెలను బలి ఇస్తానని కూడా ప్రతిజ్ఞ చేశాడు. ఇప్పుడు 76 సంవత్సరాల వయసున్న టియాన్సింగ్ ఒక గొప్ప అద్భుతాన్ని చూశాడు. ఒకరోజు, ఒక విశ్వాసి భార్య మరణించింది. గ్రామస్తులు ఇంటిని చుట్టుముట్టి, విశ్వాసుల దేవుడు ఆమెను తిరిగి బ్రతికించకపోతే, చనిపోయిన స్త్రీని మరియు ఆమె భర్తను సజీవంగా దహనం చేస్తామని బెదిరించారు. నిరాశతో విశ్వాసులు విశ్వాసంతో ఏకగ్రీవంగా ప్రార్థించారు, మరియు దేవుడు ఆ స్త్రీని తిరిగి బ్రతికించాడు! ఇది చూసిన టియాన్సింగ్ తన పక్షవాతం నుండి స్వస్థత కోసం ప్రభువును ప్రార్థించాడు. దేవుడు అతన్ని తాకాడు, మరియు అతను పూర్తిగా స్వస్థత పొందాడు. ఈ రోజు అతను యేసుక్రీస్తును ప్రభువుగా అంగీకరించాడు మరియు క్రీస్తు కుటుంబంలో చేర్చబడినందుకు తన గ్రామంలోని విశ్వాసులకు ఆనందంగా విందు ఏర్పాటు చేశాడు.

**410 మిషనరీ ఆల్బం**



# రెవ సునీల్ దాత కార & మీనాక్షి బీరో కుటుంబం

రెవ. సునీల్ దాత కార గారు, ఒడిస్సా రాష్ట్ర గజపతి జిల్లా అప్ప్యగడ లో నివసించే శ్రీ సర్దా చంద్ర కార - శ్రీమతి సుసెంగిణి కార (లేటు) దంపతులకు 1977 మే 22వ తారీఖున జన్మించారు. ఈయన క్రైస్తవ కుటుంబంలో జన్మించినప్పటికీ, రక్షణ లేని వారిగా పెరుగుతూ వచ్చారు. 1996లో ఆయన తన పాపాలను ఒప్పుకుని, రక్షణ పొంది, బాప్తిస్మం తీసుకున్నారు. ఆ తర్వాత కొంతకాలానికి ఆయన ప్రభువు స్వరాన్ని స్వయంగా విని, తన జీవితాన్ని సంపూర్ణ కాల పరిచర్యకు సమర్పించుకున్నారు.

పరిచర్యా పిలుపును అందుకున్న తరువాత థియొలాజికల్ (వేదాంత) కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ థియాలజీ నందు చేరి, ఆ పట్టా అందుకున్నారు. వీరు, 2007 సంవత్సరంలో స్నేహితుల సవార్థిక ప్రార్థన బృందం (ఎఫ్ఎంపిబి )నంది చేరి, 2008వ సంవత్సరం వరకూ మిషనరీ శిక్షణ తీసుకున్నారు. అనంతరం కర్ణాటక రాష్ట్ర షిగ్గోన్ ఫీల్డు పరిచర్యకై నియమించబడ్డారు. అక్కడ ఆయన ఏడున్నర సంవత్సరాల పాటు ఎంతో నమ్మకంతో పరిచర్య చేశారు. ఆ సమయంలో వీరు 2 చర్చిలను, 15 సంఘాలను స్థాపించి అనేక ఆత్మలను క్రీస్తు చెంతకు నడిపించారు.

2015 వ సంవత్సరంలో వీరిని కర్ణాటక రాష్ట్ర ఖానాపూర్ మిషన్ ఫీల్డ్ కు బదిలీ చేయడం జరిగింది. ఆ తర్వాత 2017 సంవత్సరంలో హుబ్లీ ప్రాంతీయ కార్యదర్శిగా నియమించడం జరిగింది. 2024 నుండి వీరు కోలార్ ప్రాంతీయ కార్యదర్శిగా ప్రభువు పరిచర్య చేస్తున్నారు.

2010 మే 7వ తారీఖున, రెవ సునీల్ గారి వివాహం సహోదరి మీనాక్షి బీరో గారితో జరిగింది. మీనాక్షి గారు ఒడిశా రాష్ట్ర గజపతి జిల్లా చెల్లిగడ వాస్తవ్యులైన శ్రీ ఆశ పూర్ణ బీరో - శ్రీమతి మార్తమా బీరో దంపతులకు 1987 జూన్ 1వ తారీఖున జన్మించారు. క్రైస్తవ కుటుంబంలో జన్మించిన ఈమె 6వ తరగతి చదువుతున్నప్పుడే క్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించారు. బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ నందు పట్టా తీసుకున్న ఈమె, తన గ్రామంలో జరుగుతున్న ఒక ఎఫ్ఎంపిబి ప్రార్థనా కూడికలో సంపూర్ణ కాల పరిచర్యా పిలుపు పొందుకున్నారు.

ఆ పిలుపుకు ప్రతిస్పందిస్తూ ఆమె 2007 సంవత్సరంలో ఎఫ్ఎంపిబి లో చేరి, ఒక సంవత్సర మిషనరీ శిక్షణ తీసుకున్నారు. ఆ తరువాత ఛత్తీస్ఘర్ లో ఉన్న పతల్గావ్ బాలికల హాస్టల్ లో దైవ పరిచర్య ప్రారంభించారు. సునీల్ గారితో వివాహమైన తర్వాత కుటుంబంగా షిగ్గోన్ మిషన్ ఫీల్డ్లో తన పరిచర్యను కొనసాగించారు.

దేవుడు ఈ దంపతులను ఇద్దరు బిడ్డలతో ఆశీర్వదించారు. 2011 ఫిబ్రవరి 22వ తారీఖున జన్మించిన గ్లాడిస్ కారా ఇప్పుడు 10వ తరగతి చదువుతోంది. 2013 మే 2వ తారీఖున జన్మించిన జేమ్స్ కారా ఇప్పుడు 7వ తరగతి చదువుతున్నాడు. వీరిద్దరూ బెంగళూరులోని లౌరీ మెమోరియల్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఎంతో నమ్మకంగా దైవ పరిచర్య చేస్తున్న ఈ మిషనరీ కుటుంబాన్ని మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోగలరు.

**411 మిషనరీ ఆల్బం**



# రెవ గోపికృష్ణన్ & మేనగ కుటుంబం

మిషనరీ జి గోపాలకృష్ణన్ గారు తమిళనాడు రాష్ట్ర ధర్మపురి జిల్లా దిండల్ గ్రామ హైందవ పూజారి దంపతులైన శ్రీ మురుగన్ - శ్రీమతి పలనియమ్మాళ్ దంపతులకు పెద్ద కుమారునిగా జన్మించారు. 8వ తరగతి చదువుతున్నప్పుడు గోపికృష్ణన్ కాలికి పెద్ద దెబ్బ తగిలింది మరియు అతను ముక్కు సంబంధిత సమస్యతో కూడా బాధపడుతూ ఉండేవాడు. ఆ సమయంలో ఆయన ఎఫ్ఎంపిబి పరిచర్య ద్వారా క్రీస్తు గురించి తెలుసుకున్నారు. 1998వ సంవత్సరంలో ఇండోర్ యస్.ఆర్. ప్రాంతంలో బాప్తిస్మం తీసుకున్నారు. ఆ తర్వాత కొంతకాలానికి దైవ పరిచర్యా పిలుపును అందుకున్నారు.

ప్రాథమికోన్నత విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తర్వాత ఆయన ట్రక్కు కూలీగా జీవనోపాధిని కలిగి ఉండేవారు. అలా వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తున్న సమయంలో సైతం ఆయన తన వెంట ఒక కొత్త నిబంధనలను ఉంచుకుని దాన్ని చదువుతూ ఉండేవారు. ఒకసారి ఆయనకు తనను క్రీస్తు వద్దకు నడిపించిన వ్యక్తి కలలో కనిపించి, "రా, నీ కోసం ఎంతోమంది ప్రజలు ఎదురుచూస్తున్నారు" అని పిలిచాడు. ఆ విధంగా ఆయన తన దైవిక పిలుపుని నిశ్చయం చేసుకుని తన జీవితాన్ని ప్రభువు పరిచర్యకు సమర్పించుకున్నారు.

2003 వ సంవత్సరంలో ఎఫ్ఎంపిబిలో చేరిన ఆయన- కొంతకాలం పాటు తమిళనాడులో స్థానిక సువార్తికునిగా, మరి కొంతకాలం కార్యాలయ పరిచర్యలో, ఫిల్మ్ పరిచర్యలోనూ పాల్గొన్నారు. వీరిని సంపూర్ణ కాల పరిచర్యకై ఎంపిక చేసి, ఒక సంవత్సర మిషనరీ శిక్షణకు పంపడం జరిగింది. మిషనరీ శిక్షణానంతరం చిరియా ఫీల్డులో దైవ పరిచర్యను ప్రారంభించారు. 2009 మే 20వ తారీఖున వీరు సహోదరి మేనగ తో వివాహం జరిగింది. దంపతులఁగా వీరు- బొకారో, నివాలి, మందన ఫీల్డ్‌లలో పరిచర్య చేశారు. 2023 నుండి మధ్యప్రదేశ్ రాష్ట్ర - ధూల్కోట్, నేపా నగర్ మిషన్ ఫీల్డ్‌లలో పరిచర్య చేస్తున్నారు.

సహోదరి మేనగ తమిళనాడు రాష్ట్ర క్రిష్ణగిరి జిల్లా ఒడ్డూర్ గ్రామ హైందవ దంపతులైన శ్రీ లక్ష్మణన్ - శ్రీమతి రణిల్ దంపతులకు 1986 మే 7 వ తారీఖున జన్మించారు. ఈమెకు ఇద్దరు చెల్లెళ్ళు, ఒక తమ్ముడు ఉన్నారు. ఈమె 8వ తరగతి చదువుతున్నప్పుడు ఒకసారి ఐఎంఎస్ వారి ప్రార్థనా కూడికకు హాజరవడం జరిగింది. అక్కడ ఆమె జార్ఖండ్ ప్రాంత ప్రజల జీవనశైలిని తెలియజేస్తూ ప్రదర్శించబడిన డ్రామాను చూడడం జరిగింది. దాన్ని చూస్తున్నప్పుడు ఆమె దేవుడు తనను దైవ పరిచర్యకు పిలుస్తున్నారనే నిశ్చయాన్ని పొందారు. వ్యక్తిగతంగా ఆమెకు డాక్టరు లేక నర్సు కావాలని కల ఉన్నప్పటికీ, దేవుని చిత్తం కోసం ఆమె ఎంతగానో ప్రార్థించారు. దైవ పిలుపుకు విధేయత చూపుతూ ఆమె మిశ్రమ సంస్కృతుల పరిచర్యకై తన జీవితాన్ని సమర్పించుకున్నారు.

2008వ సంవత్సరంలో ఎఫ్ఎంపిబిలో చేరిన ఆమె, 2009 వరకు మిషనరీ శిక్షణ తీసుకున్నారు. దేవుడు ఈ దంపతులను ఇద్దరు బిడ్డలతో ఆశీర్వదించారు. 2010 మార్చి 29వ తారీఖున జన్మించిన సామ్ గ్లాడిసన్ ఇప్పుడు 11వ తరగతి చదువుతూ ఉండగా, 2014 మే 20న జన్మించిన జెనెట్ట ఇప్పుడు 6వ తరగతి చదువుతోంది. వీరిద్దరూ దోహ్నవూరులోని సంతోష విద్యాలయంలో విద్యాభ్యాసం చేస్తున్నారు.

ఈ దంపతులు ఎంతో నమ్మకంతో, పూర్ణ మనస్సుతో దైవ పరిచర్య చేస్తూ ఉండగా, ఈ మిషనరీ కుటుంబాన్ని మీ ప్రార్థనలలో ఎత్తి పట్టుకోగలరు.




***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***